
TELANGANA
అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
శనివారం 8-4-2023 | సమగ్ర తెలుగు దినపత్రిక | www.navatelangana.com
సంపుటి : 9 | సంచిక : 97 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 10 పేజీలు | వెల : 6.50





కేంద్రానిది మోసమే

మోడీ పర్యటనను నిరసిద్దాం : తమ్మినేని


- నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు : సీపీఐ(ఎం)

వివరాలు 5లో..

నేడే హైదరాబాద్‌కు ప్రధాని

తిరుపతికి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించనున్న మోడీ

- రూ. 720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం హైదరాబాద్ పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్-తిరుపతి మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ రైలు రెండు నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని దాదాపు మూడున్నర గంటలు తగ్గించనుంది. ఇది తెలుగు రాష్ట్రాల యాత్రికులు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ ప్రాజెక్టు డబ్లింగ్, విద్యుద్దీకరణను జాతికి అంకితం చేయనున్నారు. హైదరాబాద్- సికింద్రాబాద్ జంట నగరాల సబర్బన్ విభాగంలో 13 కొత్త ఎంఎంటీఎస్ ...5లో

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలు

తెలుగులో నిర్వహించాలి

ఆ మేరకు సీఆర్‌పీఎఫ్ నోటిఫికేషన్ సవరించాలి

- కేంద్ర హోంమంత్రికి కేటీఆర్ లేఖ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం హిందీ, ఇంగ్లీష్ మాధ్యమంలో మాత్రమే పోటీ పరీక్షలు నిర్వహించాలనే నిర్ణయాన్ని కేంద్రం సమీక్షించాలని రాష్ట్ర మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ...5లో

భావస్వేచ్ఛపై నిఘా

ఆన్‌లైన్ కంటెంట్ కట్టడికి కేంద్రం చర్యలు

- నకిలీ వార్తలు గుర్తించే పేరుతో ఫ్యాక్ట్ చెకింగ్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం
- ఐటీ నిబంధనల్లో ఇప్పటికే సవరణలు నోటిఫై
- ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆందోళన



కేంద్రంలోని మోడీ పాలనలో పత్రికా స్వేచ్ఛ దిగజారిపోయింది. ప్రభుత్వానికి సంబంధిచిన విషయాలు, ఇతర వాస్తవాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకొచ్చే మీడియాను మోడీ ప్రభుత్వం నయానో, భయానో బెదిరించి కట్టడి చేస్తున్నది. భారత్‌లోని జర్నలిస్టులకు భద్రత లేదనీ, పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో పడిపోయిందని పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలు సైతం స్పష్టం చేసిన విధానమే ఇందుకు నిదర్శనం. ఇప్పుడు మోడీ సర్కారు కన్ను ఆన్‌లైన్‌లో వచ్చే వార్తలు, సోషల్ మీడియా పైనా పడింది. విమర్శలను సహించని కేంద్రం.. ప్రభుత్వంపై వచ్చే 'ఫేక్ న్యూస్' గుర్తింపు పేరుతో ఆన్‌లైన్ కంటెంట్‌ను నియంత్రించదానికి చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగా 'ఫ్యాక్ట్ చెకింగ్ యూనిట్'ను ఏర్పాటు చేయదానికి సిద్ధమైంది.

న్యూఢిల్లీ : దేశంలోని సామాన్యుడు సైతం తన భావాలను పంచుకోగలిగే సోషల్ మీడియానూ, ఆన్‌లైన్ కంటెంట్‌ను నియంత్రించడానికి మోడీ సర్కారు సిద్ధమైంది. ఇందులో భాగంగా.. ప్రభుత్వం గురించి వచ్చే ఫేక్ వార్తల కట్టడి పేరుతో ఆంక్షలకు దిగుతున్నది. ఆన్‌లైన్‌లో పోస్ట్ అయిన తప్పుడు సమాచారాన్ని గుర్తించేందుకు " ఫ్యాక్ట్ చెకింగ్ టీమ్"ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ట్విట్టర్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికలు, ఇతర మధ్యవర్తులు.. అప్‌లోడ్ చేయబడిన కంటెంట్ "ఫేక్ లేదా తప్పుదారి పట్టించేదిగా ఉన్నది" అని ఫ్యాక్ట్ చెకింగ్ టీమ్ గుర్తిస్తే సదరు సమాచారాన్ని తొలగించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ.. సమాచార సాంకేతిక (ఐటీ) నిబంధనలు, 2021లో జరిగిన సవరణలను గురువారమే నోటిఫై చేసింది.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) లేదా నిజ నిర్ధారణ కోసం ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన ఇతర ఏ ఏజెన్సీ ద్వారానైనా "ఫేక్ న్యూస్" అని గుర్తించబడితే సదరు పోస్టును తొలగించాల్సి ఉంటుందని జనవరిలో సదరు మంత్రిత్వ శాఖ డ్రాఫ్ట్ రూల్స్‌లో ప్రచురించిన విషయం తెలిసిందే.

అయితే, దీనిపై పౌర హక్కుల కార్యకర్తలు, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా, ఇతర న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్, డిజిటల్ అసోసియేషన్ నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో కేంద్రం వెనక్కి తగ్గింది. ఇందులో భాగంగా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకు సంబంధించిన రిఫరెన్సును సవరణతో తొలగించింది.

గతంలో కేంద్ర సమాచార విభాగంపై విమర్శల వెల్లువ

అనేక వార్తల విషయంలో "ఫేక్ ముద్ర" వేయడం ద్వారా నకిలీ వార్తలను గుర్తించే విషయంలో కేంద్ర సమాచార విభాగం అనేక సందర్భాల్లో విమర్శలను ఎదుర్కొన్నది. ఆ తర్వాత అధికారులే స్వయంగా ధృవీకరించారు. అలాగే, కేంద్రాన్ని విమర్శిస్తూ వచ్చే వార్తలను తిరస్కరిస్తూ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కూడా విమర్శలను ఎదుర్కొన్నది. అయితే, సదరు వార్తలు అవాస్తవాలు అన్నదానిపై ఎలాంటి నిజ నిర్ధారణ ...5లో

ముమ్మాటికి ప్రత్యక్షదాడే



ఐటీ చట్టంలో సవరణలపై బీజేపీ ప్రభుత్వ చర్యను సీపీఐ(ఎం) జనరల్ సెక్రెటరీ సీతారాం ఏచూరి తప్పుబట్టారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ఐటీ నిబంధనలలోని సవరణలు 'భావప్రకటనా స్వేచ్ఛపై ప్రత్యక్షదాడి'గా ఆయన ఆరోపించారు. పీఐబీ ద్వారా నకిలీ వార్తలుగా భావించే పోస్టులను తొలగించాలని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను కోరడం ప్రమాదకరమైన ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ సవరణలను వెనక్కి తీసుకోవాలని వివరించారు. ప్రజాస్వామ్యంలో సెన్సార్‌షిప్‌నకు చోటు లేదని పేర్కొన్నారు.

-సీతారాం ఏచూరి

సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం

- సవరణలు సెన్సార్‌షిప్‌తో సమానం
- తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా

కేంద్రం చర్యపై ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా స్పందించింది. ఇది తీవ్ర ఆందోళనకు గురి చేసిందని వివరించింది. నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని ఐటీ మంత్రిత్వ శాఖను ప్రకటనలో అభ్యర్థించింది. ఈ సవరణలు దేశంలో పత్రికా స్వేచ్ఛకు లోతైన ప్రతికూల ...5లో

EDITORS GUILD OF INDIA

మాట తప్పిన మోడీ

సింగరేణి గనులపై కుట్ర

- బొగ్గుగనులను ప్రయివేటీకరించబోమని ఇదే గడ్డపై ప్రకటన
- తాజాగా వేలంలో తెలంగాణలోని నాలుగు గనులు
- రూ.కోట్లు ఖర్చుచేసి ఆ గనులను గుర్తించిన సింగరేణి సంస్థ
- ఆ సంస్థను కాదని వేలం వేస్తున్న కేంద్ర సర్కార్
- భగ్గుమంటున్న కార్మిక లోకం
- సింగరేణి ఊపిరి తీస్తే సహించబోమంటూ హెచ్చరిక
- నేడు రాష్ట్రంలోని బొగ్గుగనుల్లో ఆందోళనలు, మహాధర్నాకు పిలుపు



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / సింగరేణి ప్రతినిధి

సింగరేణి సంస్థ.. 134ఏండ్ల చరిత్ర ఉన్న సంస్థను నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ సర్కారు పెద్ద కుట్రకే తెరలేపింది. గతేడాది నవంబర్‌లో రామగుండం వచ్చిన మోడీ.. సింగరేణి సంస్థలో రాష్ట్రానికే 51శాతం వాటా ఉందని, ఇక్కడి బొగ్గు గనులను కేంద్రం ఎలా ప్రయివేటీకరిస్తుందని ప్రశ్నించారు. ఇప్పుడవి పచ్చి అబద్ధాలని తేలింది. కేంద్ర గనుల శాఖ విడుదల చేసిన బొగ్గుగనుల వేలం నోటిఫికేషన్ తాజా ఉదాహరణ. తన అనుంగు మిత్రులైన బడా కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అప్పగించేందుకు రాష్ట్రంలోని నాలుగు బొగ్గుగనుల వేలం వేయబోతుంది. ఈ నేపథ్యంలో రామగుండం పర్యటన తరువాత శనివారం హైదరాబాద్‌కు ప్రధాని వస్తున్న సందర్భంగా పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు, మహాధర్నా నిర్వహించేందుకు కార్మిక సంఘాలు, వామపక్షాలు, బీఆర్ఎస్ పిలుపునిచ్చాయి.

చెప్పేదొకటి.. చేసేదొకటి..

గతేడాది నవంబర్‌లో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభించిన ప్రధాని మోడీ సింగరేణి ప్రయివేటీకరణ చేయబోమని చెప్పారు. సింగరేణిలో 51శాతం వాటా రాష్ట్ర సర్కారుకే ఉందని, వేలం వేసేందుకు తమకు హక్కు లేదని చెప్పుకొచ్చారు. కరోనా సమయంలో విదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలనే లక్ష్యంతోనే సంస్కరణలు చేపడుతున్నట్టు ప్రకటించిన మోడీ దేశీయంగా బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి భారీగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇప్పుడేమో సింగరేణి గనులను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు తెరదీశారు. అందులోనూ రూ.కోట్లు ఖర్చు చేసి సత్తుపల్లి, పెనుగడప, శ్రావణపల్లి, కళ్యాణ్ ఖని బొగ్గు బ్లాకులను గుర్తించిన సింగరేణి ...5లో

అటకెక్కిన విభజన హామీలు

- తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలోని 13వ షెడ్యూల్‌లో 10వ అంశం కింద స్పష్టంగా ఉంది. అయితే, ఆ కోచ్‌ఫ్యాక్టరీని మహారాష్ట్రకు ఇచ్చిన కేంద్రం తెలంగాణకు మొండి చెయ్యి చూపింది.
- బయ్యారంలో 'సెయిల్' ఆధ్వర్యంలో రూ.36వేల కోట్లతో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని విభజన చట్టంలో పేర్కొన్నా.. నిర్మాణానికి కనీస చర్యలు తీసుకోలేదు.
- తెలంగాణాలో దాదాపు 12శాతం జనాభా ఉన్న గిరిజనుల కోసం రాష్ట్రంలో ప్రత్యేక గిరిజన వర్సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పి చేతులు దులుపుకుంది. ఏపీకి మంజూరు చేసింది.
- ఏపీలోని పోలవరానికి జాతీయ హోదా ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణలోనూ ఒక సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని మాట ఇచ్చిన కేంద్రం కనీసం కాళేశ్వరం లేదా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల్లో దేనికీ ఇవ్వకుండా మొఖం చాటేసింది.
- విభజన సమయంలో షెడ్యూల్ 9, 10లో చేర్చిన ఉమ్మడి ఆస్తుల విభజన ఇప్పటికీ కొలిక్కి తీసుకురాలేదు. పైగా ఏపీ, తెలంగాణ మధ్య చిచ్చు పెట్టి చోద్యం చూస్తోంది.
- జిల్లాకో నవోదయ విద్యాలయం, నిజామాబాద్‌లో పసుపు బోర్డు కలగానే మారింది. కనీసం తెలంగాణకు ఒక్క కొత్త వైద్యశాలను ఇవ్వని కేంద్రం ఇటీవల ప్రకటించిన నర్సింగ్ కాలేజీల్లోనూ ఒక్కటి కూడా రాష్ట్రానికి కేటాయించలేదు. మరోవైపు హైదరాబాద్‌కు మంజూరైన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేసింది.

కేంద్రం చర్య దుర్మార్గం

సింగరేణి కార్మికుల్లో ఆందోళన

- నేటి ఆందోళనలను జయప్రదం చేయండి : బీఆర్ఎస్ శ్రేణులకు మంత్రి ఎర్రబెల్లి పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సింగరేణికి సంబంధించిన బొగ్గు బ్లాకులను ప్రయివేటీకరించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోన్న నేపథ్యంలో ఆ సంస్థకు చెందిన కార్మికుల్లో ఆందోళన నెలకొందని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర చర్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించతలపెట్టి ఆందోళనలను జయప్రదం చేయాలని ఆయన ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సింగరేణిని ప్రయివేటీకరించబోమంటూ చెబుతున్న ...5లో

ఇంత నిర్లక్ష్యమా..!

గవర్నర్ వ్యాఖ్యలపై స్టాలిన్ ఆగ్రహం




చెన్నై : గవర్నర్ ఆమోదం కోసం రాష్ట్ర అసెంబ్లీ పంపిన బిల్లులను నిలుపుదల చేస్తూ గవర్నర్ ఆర్ ఎన్.రవి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. పెండింగ్‌లో ఉన్నాయంటే వాటిని నిరాకరించినట్లేనని గవర్నర్ ఆర్.ఎన్.రవి వ్యాఖ్యానించడంపై స్టాలిన్ ...2లో

వ్యాక్సిన్లు ఇవ్వండి

కరోనా కేసులు పెరుగుతున్నదృష్ట్యా...

- కేంద్రానికి మంత్రి హరీశ్ విజ్ఞప్తి




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కరోనా కట్టడిలో అతి ముఖ్యమైన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్టు స్పష్టమైంది. ఒకవైపు కరోనా కేసులు పెరుగుతున్నాయంటూ రాష్ట్రాలను అప్రమత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, వ్యాక్సిన్ సరఫరాలో మాత్రం నిర్లక్ష్యం చూపిస్తున్నది. తమకు వ్యాక్సిన్లు సరఫరా చేయాలని కోరిన పలు రాష్ట్రాల మంత్రులకు వ్యాక్సిన్ సరఫరా చేసేది లేదనీ, సొంతంగా కొనుగోలు చేసుకోవాలని సూచించింది. దీంతో వ్యాక్సిన్ సరఫరాపై కేంద్రం చేతులెత్తేసినట్టయింది. శుక్రవారం వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కరోనా పరిస్థితులు, సంసిద్ధతపై కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుక్ మాండవీయ వీడియో కాన్ఫరెన్స్ ...5లో

ఇదేనా చట్టసభల పనితీరు ?

ఇప్పటివరకూ లోక్‌సభ పని చేసింది 230 రోజులే

- చర్చ లేకుండానే కీలక బిల్లులు ఆమోదం
- సభ్యుల చొరవ అంతంత మాత్రమే
- ఉప సభాపతి ఎన్నిక కూడా జరగలేదు






న్యూఢిల్లీ : ప్రస్తుత లోక్‌సభ సమావేశాలు చివరి దశకు చేరుకున్నాయి. అయితే 17వ లోక్‌సభ ఇప్పటి వరకూ కేవలం 230 రోజులు మాత్రమే సమావేశమైంది. ఇప్పటి వరకు పూర్తికాలం పనిచేసిన లోక్‌సభల్లో 16వ లోక్‌సభ అతి తక్కువగా 331 రోజులు సమావేశమైంది. ప్రస్తుత లోక్‌సభ కాలపరిమితి ముగియడానికి కేవలం సంవత్సరం మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో అంతకంటే ఎక్కువ రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశాలు కన్పించడం లేదు. ఎందుకంటే ప్రస్తుత లోక్‌సభ సగటున సంవత్సరంలో 58 రోజులు మాత్రమే కార్యకలాపాలు సాగించింది. ఇదే కొనసాగితే 1952 తర్వాత ఇంత తక్కువ రోజులు సమావేశమయ్యే లోక్‌సభ ఇదే అవుతుంది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభ నిర్ణీత కాలంలో కేవలం 33 శాతం (46 గంటలు), రాజ్యసభ 24 శాతం (32 గంటలు) మాత్రమే సమావేశమయ్యాయి. పక్షం రోజుల పాటు జరిగిన రెండో అర్ధభాగంలో నిర్ణీత కాలంలో లోక్‌సభ ఐదు శాతం, రాజ్యసభ ఆరు శాతం మాత్రమే సమావేశమయ్యాయి. ఇందులోనూ సభల ముందు పత్రాలు ఉంచడంలోనే ఎక్కువ సమయం గడచిపోయింది.

బడ్జెట్ సమావేశాలలో ద్రవ్య వినిమయ బిల్లులు కాకుండా ఒకే ఒక్క బిల్లు...కాంపిటీషన్ (సవరణ బిల్లు)-2022 మాత్రమే ఆమోదం పొందింది. ఇది కూడా ఆర్థిక బిల్లు మాదిరిగానే ఎలాంటి చర్చ లేకుండానే సభ ఆమోదం పొందింది. బడ్జెట్ సమావేశాలలో మూడు బిల్లులను ప్రవేశపెట్టారు. వీటిలో అటవీ (సంరక్షణ) సవరణ బిల్లు-2023ను సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. 17వ లోక్‌సభలో ఇప్పటివరకూ 150 బిల్లులను ప్రవేశపెట్టగా వాటిలో 131 బిల్లులు (ద్రవ్య వినిమయ బిల్లులు మినహా) ఆమోదం పొందాయి. మొదటి సమావేశాలలో 38 బిల్లులు ప్రవేశపెట్టగా 28 బిల్లులను ఆమోదించారు. అప్పటినుంచీ ప్రవేశపెట్టిన, ఆమోదం పొందిన బిల్లుల సంఖ్య తగ్గిపోయింది. గత నాలుగు సమావేశాలలోనూ ఒక్కో దానిలో పది కంటే తక్కువగా బిల్లులను ప్రవేశపెట్టడమో లేదా ఆమోదించడమో జరిగింది.

1952 తర్వాత బడ్జెట్ సమావేశాలు తక్కువ సమయంలో ముగియడం ఇది ఆరోసారి. ప్రస్తుత లోక్‌సభ ఆర్థిక వ్యవహారాలపై ...5లో

నవచిత్రం



అఖిల్ అక్కినేని, దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబోలో రూపొందుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'ఏజెంట్'. నేడు (శనివారం) హీరో అఖిల్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ అల్ట్రా స్టైలీష్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. అంతేకాదు ఈ చిత్రాన్ని ఈనెల 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు అధికారికంగా ప్రకటించారు. మొత్తమ్మీద 'ఏజెంట్'తో సమ్మర్ రేస్‌లోకి వచ్చారు అఖిల్. ఈ సినిమాకి లాంగ్ హాలిడేస్ చాలా అడ్వాంటేజ్ కానున్నాయి. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో భారీ పేలుడు జరుగుతున్నప్పుడు, మెషిన్ గన్ పట్టుకుని ఫెరోషియస్‌గా ఉన్న అఖిల్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. ఇదొక స్పై హై యాక్షన్ ఎంటర్‌టైనర్. సురేందర్‌రెడ్డి మునుపెన్నడూ చూడని అవతార్, క్యారెక్టర్‌లో అఖిల్‌ని ప్రెజెంట్ చేస్తున్నారు.



పుష్ప కోసం వేట మొదలైంది

అల్లు అర్జున్ హీరోగా డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కించిన చిత్రం 'పుష్ప'. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'పుష్ప: ది రూల్'ని మైత్రీ మూవీస్ అసోసియేషన్‌తో సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవి శంకర్ యల మంచిలి నిర్మిస్తున్నారు. నేడు(శనివారం) అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా ఈ చిత్రం నుంచి 'హంట్ ఫర్ పుష్ప' అనే కాన్సెప్ట్ వీడియోని మేకర్స్ రిలీజ్ చేశారు. 'పుష్ప ఏమి చేసి దుడ్డు సంపాదిస్తున్నాడో చెబుతున్నారు. కానీ, సంపాదించిన దుడ్డు ఏమి చేస్తున్నాడో చెబుతున్నారా? లాంటి డైలాగ్స్ పుష్పలోని మరో కోణాన్ని ఆవిష్కరిస్తే, అడవిలో జంతువులు రెండు అడుగులు వెనక్కు వేశాయంటే పులి వచ్చిందని అర్థం, అదే పులి రెండు అడుగులు వెనక్కు వేసిందంటే పుష్ప వచ్చుండాడు అని అర్థం' అనే డైలాగ్‌తో పుష్ప క్యారెక్టర్ రేంజ్‌ని మరింత పెంచాయి.

ఆద్యంతం వినోదాత్మకం


శ్రీకమల్, శివాని రాజశేఖర్

కె.విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'జిలేబి'. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్కే బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రాని సమర్పకురాలు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో శివాని రాజశేఖర్ నాయికగా నటిస్తోంది. ఈ చిత్ర ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌ని అగ్ర కథానాయకుడు వెంకటేష్ గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'విజయభాస్కర్ నా ఫేవరేట్ సినిమాలు 'నువ్వు నాకు నచ్చావ్, మల్లేశ్వరి' చిత్రాలను ఎంత చక్కగా తీశారో మనకి తెలుసు. ఈ సినిమా కూడా తప్పకుండా ఒక ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ అవుతుంది' అని తెలిపారు. 'మణిశర్మ చాలా మంచి ఆల్బమ్ ఇచ్చారు. సతీష్ చక్కని విజువల్స్ ఇచ్చారు. అంతా ఒక కుటుంబంలా కలిసి ఈ సినిమా చేశాం. సినిమా ఎలా ఉందో మీరు చూసి చెప్పాలి' అని దర్శకుడు కె.విజయభాస్కర్ అన్నారు. 'అందరి సహకారంతో షూటింగ్ దాదాపు పూర్తయింది. మిగిలిన రెండు పాటలను ఫారిన్‌లో షూట్ చేయబోతున్నాం. త్వరలోనే సినిమాని రిలీజ్ చేస్తాం' అని నిర్మాతలు చెప్పారు.

పరిశ్రమకు అండగా టీహబ్

తెలంగాణా గవర్నమెంట్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్టార్టప్ కంపెనీలకు అండగా నిలబడాలనే లక్ష్యంతో ప్రారంభించిన కేంద్రం టీహబ్. శుక్రవారం హైదరాబాద్‌లోని టీహబ్‌లో సినీప్రెన్యూర్ గ్రాడ్యుయేషన్ సెర్మనీ గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ సెక్రటరీ ఆఫ్ తెలంగాణా జయేష్ రంజన్, టీహబ్ సీఈవో యం.శ్రీనివాస రావు, తెలంగాణా ఎఫ్.డి.సి ఛైర్మెన్ అనిల్ కూర్మాచలం, తెలుగు సినిమా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బసిరెడ్డి, మీస్కూల్ సినీప్రెన్యూర్ ఫౌండర్ డైరెక్టర్ ప్రతిభ పులిజల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ మాట్లాడుతూ,'టీహబ్‌లో స్టార్టయిన సినిమా స్టార్టప్ కంపెనీ సినీ ప్రెన్యూర్. నిష్ణాతులైన వారి ఆధ్వర్యంలో ఈ కోర్స్‌ను పూర్తిచేసిన 11మంది గ్రాడ్యుయేట్స్‌కు జయేష్ రంజన్ సర్టిఫికెట్స్ ప్రదానం చేయటం ఆనందంగా ఉంది' అని అన్నారు. 'ప్రభుత్వం తరఫున క్రియేటివ్‌గా పనిచేసే వారందరికి మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది' అని జయేష్ రంజన్ అన్నారు.


సినీ ప్రెన్యూర్ విద్యార్థితో బసిరెడ్డి, ఆర్ పట్నాయక్

టీహబ్ సీఈవో మాట్లాడుతూ,'టీహబ్ ద్వారా త్వరలోనే సినిమా పరిశ్రమకు చెందిన అనేక శాఖలకు గవర్నమెంట్ ద్వారా లక్ష యాభైవేల చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రీన్‌మ్యాట్, విజువల్ ఎఫెక్ట్స్‌కి సంబంధించిన స్టూడియోను రూపొందిస్తున్నాం' అని తెలిపారు. ఆర్పీ.పట్నాయక్ మాట్లాడుతూ,'తెలంగాణా ప్రభుత్వం నంది అవార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలి' అని చెప్పారు.

ఆలస్యం..ఆందోళన!

- లేటుగా ముగుస్తున్న ఐపీఎల్ మ్యాచులు
- అభిమానుల్లో తగ్గుతున్న ఆసక్తి

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2023 తొలి వారం మ్యాచుల్లో ఆలస్యంగా మ్యాచులు పరిపాటిగా మారిపోయాయి. ఐపీఎల్16లో గురువారం నాటికి 9 మ్యాచులు పూర్తి కాగా.. ఏ ఒక్క మ్యాచ్ నిర్ణీత సమయ పరిధిలో ముగియలేదు. ప్రతి మ్యాచ్‌లో అదనపు సమయంలోకి వెళ్లింది. ఆలస్యంగా మ్యాచులు అభిమానులు, ప్రసారదారులు అంతిమంగా ఐపీఎల్‌కు ఇబ్బందికరం!.

నవతెలంగాణ క్రీడావిభాగం



ఐపీఎల్ మ్యాచ్ టైమ్ ఇప్పుడు ఆందోళనకు దారితీస్తోంది. ఈ సీజన్లో ఇప్పటివరకు ముగిసిన ఏ ఒక్క మ్యాచ్ సైతం నిర్ణీత సమయంలో ముగియలేదు. ఆరంభ మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ పోరుతో మొదలైన ఈ ట్రెండ్ ప్రతి మ్యాచ్‌లోనూ కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ జోశ్ బట్లర్ ఏకంగా ట్విట్టర్ వేదికగా ఈ అంశంపై స్పందించాడు. 'ఆట వేగాన్ని కాస్త పెంచుదాం' అని ట్వీట్ చేశాడు. బట్లర్ ట్వీట్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్, లక్నో సూపర్‌జెయింట్స్ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్ ఒక గంట 48 నిమిషాల్లో ముగియగా.. రెండో ఇన్నింగ్స్ ఒక గంట 52 నిమిషాల పాటు సాగింది. మూడేండ్ల విరామం అనంతరం సొంతగడ్డపై జరుగుతున్న ఐపీఎల్ నుంచి అభిమానులు ఇది ఏమాత్రం ఆశించటం లేదు.

జరిమానా పట్టదు! : ఆలస్యంగా ముగుస్తున్న మ్యాచ్‌లకు పరిష్కారంగా ఐపీఎల్ మ్యాచ్‌లను అర గంట ముందుకు షెడ్యూల్ చేశారు. 8 నుంచి 7.30 గంటలకే మ్యాచ్ ఆరంభం అవుతుంది. ఇది రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసే జట్టుకు ఉపయుక్తంగా ఉందని కొందరు అంటున్నారు. 7.30 గంటలకు మంచు ప్రభావం ఫీల్డింగ్ జట్టుపై పడదనే వాదన ఉంది. నిబంధనల ప్రకారం 20 ఓవర్ల ఇన్నింగ్స్ 90 నిమిషాల్లో ముగియాలి. అందులోనే 5 నిమిషాల విరామం సైతం ఉంటుంది. 90వ నిమిషం లోపు 20వ ఓవర్ ఆరంభం కాకుంటే సర్కిల్ బయట ఓ ఫీల్డర్‌ను తప్పిస్తున్నారు. అయినా, ఈ సీజన్లో ఒక్క ఇన్నింగ్స్‌లోనే ఈ జరిమానా విధించారు. వైడ్లు, నో బాల్స్‌కు సైతం డిఆర్ఎస్ ఉండటంతో మ్యాచ్ నిడివి మరింత పెరుగుతోంది. బౌలర్లు క్రమశిక్షణ లేకుండా వైడ్లు, నో బాల్స్ ఎక్కువగా వేయటం సైతం ఆలస్యానికి కారణం అవుతుంది.

ఎక్స్‌ట్రా టైమ్ పరంపర : ఐపీఎల్16 తొలి మ్యాచ్‌లో సూపర్‌కింగ్స్, టైటాన్స్ పోటీపడ్డాయి. ఆ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్ 120 నిమిషాల్లో ముగియగా, రెండో ఇన్నింగ్స్ 103 నిమిషాల్లో ముగిసింది. పంజాబ్, కోల్‌కత వర్షం ప్రభావిత మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌కు 103 పట్టగా.. పూర్తికాని రెండో ఇన్నింగ్స్‌కు 86 నిమిషాల సమయం పట్టింది. లక్నో, ఢిల్లీ మ్యాచ్‌లో వరుసగా 107, 112 నిమిషాల్లో ఇన్నింగ్స్‌లు ముగిశాయి. సన్‌రైజర్స్, రాయల్స్ మ్యాచ్‌లో 107, 112 నిమిషాలు పట్టింది. ఇక రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ ఏకంగా ముంబయి ఇండియన్స్‌కు 20 ఓవర్ల కోటా పూర్తి చేసేందుకు అత్యధికంగా 122 నిమిషాలు తీసుకుంది. ముంబయి ఇండియన్స్ 112 నిమిషాల్లో ముగించింది. సూపర్‌కింగ్స్, లక్నో మ్యాచ్‌లో 108, 112 నిమిషాల సమయం.. ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో 111, 107 నిమిషాల సమయం పట్టింది.

'ఐపీఎల్ టెలివిజన్ రేటింగ్స్ 10.45 అనంతరం తగ్గుముఖం పడుతుంది. రాత్రి 11 గంటలకు రేటింగ్ పూర్తిగా పడిపోతుంది. మ్యాచ్ ఆలస్యంగా సాగుతుంటే అభిమానులు అదేపనిగా చూడరని ఈ గణాంకాలు చెబుతున్నాయని' 2018లో ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్టార్‌స్పోర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. మ్యాచులు ఆలస్యంగా సాగటంపై ఆటగాళ్లు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్థరాత్రి వరకు సాగుతున్న మ్యాచ్‌లపై బీసీసీఐ తక్షణమే దృష్టి సారించి పరిష్కారం చూపించాలి.

ఐపీఎల్‌లో నేడు
రాజస్థాన్ X ఢిల్లీ
వేదిక : గువహటి, సమయం : మ: 3.30
ముంబయి X చెన్నై
వేదిక : వాంఖడే, సమయం : రా: 7.30
స్టార్‌స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రసారం



హైదరాబాద్ రెండో ఓటమి

లక్నో : సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు రెండో ఓటమి. తొలుత లక్నో స్పిన్నర్ల మాయతో బ్యాటర్లు చేతులెత్తేయగా సన్‌రైజర్స్ హైదరాబాద్ 121/8 పరుగులే చేసింది. ఇక ఛేదనలో వికెట్లు చేజార్చుకున్నా.. 16 ఓవర్లలోనే 127/5 పరుగులు చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇది లక్నోకు రెండో విజయం కాగా, హైదరాబాద్‌కు రెండో పరాజయం. లక్నో స్పిన్నర్ కృనాల్ పాండ్య (3/18)'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. లక్నో బ్యాటర్లలో కెఎల్ రాహుల్ (35), కృనాల్ పాండ్య (34) రాణించారు.

సెమీస్‌లో రజావత్

క్వార్టర్స్‌లో చైనీస్ తైపీపై గెలుపు
ఒర్లీన్స్ మాస్టర్స్ ఓపెన్



ఒర్లీన్స్ (ఫ్రాన్స్) : భారత బ్యాడ్మింటన్ యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ మరో సంచలన ప్రదర్శన నమోదు చేశాడు. ప్రీ క్వార్టర్‌ఫైనల్లో టాప్ సీడ్, కెంట నిషిమోటను చిత్తు చేసిన రజావత్.. క్వార్టర్‌ఫైనల్లోనూ అదే ప్రదర్శన పునరావృతం చేశాడు. చైనీస్ తైపీ షట్లర్ చై యు జెన్‌పై 21-18, 21-18తో వరుస గేముల్లో గెలుపొందిన రజావత్ ఒర్లీన్ మాస్టర్స్ సూపర్ 300 టోర్నీ మెన్స్ సింగిల్స్‌లో సెమీఫైనల్లోకి దూసుకెళ్లాడు. 44 నిమిషాల క్వార్టర్‌ఫైనల్ పోరులో ప్రియాన్షు రజావత్ అద్భుతంగా ఆడాడు. తొలి గేమ్‌లో 8-9 నుంచి పుంజుకున్న రజావత్ 11-9తో విరామ సమాయనికి ముందంజ వేశాడు. ద్వితీయార్థంలో చైనీస్ తైపీ షట్లర్ నుంచి రజావత్‌కు ఎటువంటి ప్రతిఘటన ఎదురుకాలేదు. 21-18తో తొలి గేమ్‌ను అలవోకగా నెగ్గాడు. రెండో గేమ్‌లో సైతం ఆరంభంలో చై యు జెన్ నుంచి రజావత్ పోటీ చవిచూశాడు. 7-9, 10-8తో రజావత్ వెనుకంజ వేశాడు. 11-10తో విరామ సమయానికి ఆధిక్యంలో నిలిచిన ప్రియాన్షు సెకండ్‌హాఫ్‌లో వెనక్కి తగ్గలేదు. వరుస పాయింట్లతో 21-18తో రెండో గేమ్‌ను, సెమీఫైనల్స్ బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు. నేడు సెమీస్ పోరులో ఐర్లాండ్ షట్లర్‌తో రజావత్ పోటీపడనున్నాడు.

త్రిపురలో బీజేపీ హింసాకాండపై

రైతన్నల దేశవ్యాప్త ప్రచారం

- మే 20 నుండి ప్రచారోద్యమం : ఏఐకేఎస్ నేతలు



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

త్రిపురలో ఎన్నికల ఫలితాల వెల్లడి తరువాత బీజేపీ-ఆర్ఎస్ఎస్ శక్తులచే భీకరమైన హింసను ఎదుర్కొంటున్న త్రిపుర ప్రజలకు అఖిల భారత కిసాన్‌సభ (ఏఐకేఎస్) దేశవ్యాప్త సంఘీభావ ప్రచారాన్ని నిర్వహించనుంది. జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ను కలిసి వామపక్ష, కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు, ప్రజలపై జరుగుతున్న దాడులను నివేదిస్తామని ఆ సంఘం నేతలు తెలిపారు. త్రిపుర ప్రజలకు సంఘీభావంగా మే 20 నుంచి 30 వరకు ప్రచారోద్యమం చేపడతామని వెల్లడించారు. శుక్రవారం నాడిక్కడ ఏఐకేఎస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐకేఎస్ త్రిపుర ప్రధాన కార్యదర్శి పబిత్రా ఘర్ మాట్లాడారు. రాష్ట్రంలో 216 కుటుంబాలను ప్రజా పంపిణీ వ్యవస్థ ఇచ్చే రేషన్ తీసుకొనేందుకు కూడా అనుమతించటం లేదని అన్నారు. ఇప్పటి వరకు ఐదుగురిని హత్య చేశారని, హింసాకాండలో 630 మందిపై భౌతిక దాడి చేయడంతో గాయాలు పాలయ్యారని తెలిపారు. 1,647 ఇండ్లను ధ్వంసం చేసి, లూటీ చేసి తగులబెట్టారని వివరించారు. దుకాణాలు తెరవడానికి, ఆటోలు నడపడానికి బీజేపీ అనుమతించని పరిస్థితి నెలకొందని, ఒకవేళ ఎవరైనా దుకాణాలు తెరిస్తే, ఆటోలు తీస్తే వారిని హత్య చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నారని తెలిపారు. మార్చి 3న ఎన్నికల ఫలితాలు విడుదలైన తరువాత నుంచి ఇప్పటి వరకు కొంత మంది దుకాణాలు కూడా తెరవలేదని అన్నారు. 95 దుకాణాలను ధ్వంస చేశారని తెలిపారు. వెయ్యి ఎకరాల్లో 211 రబ్బరు తోటలు దగ్ధం చేశారని, దాదాపు 500 ఎకరాల్లో 286 కూరగాయల తోటలు ధ్వంసం చేశారని వివరించారు. 60 చేపల చెరువులను విషపూరితం చేయడంతో చేపలు నాశనమయ్యాయని, చాలా చోట్ల నీటిపారుదల వ్యవస్థ ధ్వంసం చేశారని తెలిపారు. నిరంతరం గోమాత అంటూ ప్రగల్భాలు పలికే బీజేపీ, ఆర్ఎస్ఎస్ పది ఆవులు, గేదేలను కాల్చేశారని, 15 మేకలు, 20 బాతులు, కోళ్లను సైతం తగలు బెట్టారని వివరించారు. 22 ఇండ్ల నుంచి బాతులు, కోళ్ల వంటి వాటిని దొంగిలించారని, 41 వాహనాలను ధ్వంసం చేశారని తెలిపారు. పౌల్ట్రీ ఫామ్‌లను, మిరప తోటనలు కాల్చారని అన్నారు. హింసా ఘటనలను పరిశీలనకు వచ్చిన ఎంపిల బృందంపైనా దాడి చేశారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే శైలేంద్ర చంద్రకాంత్‌కు చెందిన రూ.20 లక్షల విలువ చేసిన రబ్బరు తోటలు ధ్వంసం చేశారని తెలిపారు.ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా మాట్లాడుతూ త్రిపురలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని, ప్రజాస్వామ్యాన్ని హననం చేస్తున్నారని విమర్శించారు. కిసాన్ సభ కార్యకర్తలను, నేతలను శారీరకంగా, మానసికంగా హింసించడమే కాకుండా జీవనాధారంపై దాడికి దిగుతున్నారని దుయ్యబట్టారు. నిరాశ్రయులైన, నిస్సహాయులైన వందలాది మంది ప్రజలు సమీపంలోని అడవుల్లో, రాజధాని నగరం అగర్తలాలోని వివిధ ప్రజా సంఘాల కార్యాలయాలలో ఆశ్రయం పొందుతున్నారని తెలిపారు. చివరికి పిల్లల పుస్తకాలు కూడా వదల్లేదని, సెకండియర్, హయ్యర్ సెకండరీ పరీక్షలు జరుగుతున్న సమయంలో గూండాలు పిల్లల పుస్తకాలను తగులబెట్టారని ధ్వజమెత్తారు. ఆటో రిక్షాలు, చిన్న వాహనాలు రోడ్లపై తిరగడానికి లేదని ఆదేశించారని, ధిక్కరించిన వారి వాహనాలను తగులబెట్టారని పేర్కొన్నారు. డబ్బు దోపిడీ అనేక రెట్లు పెరిగిందని, కుటుంబాల నుంచి స్థానిక బీజేపీ మాఫియాలు లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. స్కీమ్ వర్కర్లు తమ విధుల్లో చేరడానికి వీలు లేదని, గ్రామీణ ఉపాధి హామీ, త్రిపుర పట్టణ ఉపాధి పథకం కార్మికులు కూడా వారి ఉద్యోగాల నుండి నిషేధించబడ్డారని విమర్శించారు.ఏఐకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ దావలే, విజూ కృష్ణన్ మాట్లాడుతూ త్రిపుర రైతులు, కిసాన్ సభ నాయకులు దేశంలోని సాధ్యమైన అన్ని గ్రామాలను సందర్శించి కార్యక్రమాలను వివరిస్తారని, ఫోటో ఎగ్జిబిషన్, డాక్యుమెంటరీ ప్రదర్శన కూడా నిర్వహిస్తారని తెలిపారు. దేశంలోని నేతలు, ప్రముఖులు త్రిపురలో పర్యటించనున్నారని తెలిపారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో పార్కింగ్ దోపిడీ ?

- రోజుకు బైక్ రూ.425, కారు రూ.525
- మోడీజీ... జర దేఖోజీ పేరుతో పీవైఎల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో పార్కింగ్ దోపిడీని అరికట్టాలని పీవైఎల్ డిమాండ్ చేసింది. ఒకరోజు బైక్ పార్కింగ్‌కి రూ.425, కారు పార్కింగ్‌కి రూ.525 వసూలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. మోడీజీ... జర దేఖోజీ అంటూ శుక్రవారం హైదరాబాద్‌లో పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ ప్రదీప్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రధాని మోడీ శనివారం వందే భారత్ రైలును ప్రారంభించేందుకు వస్తున్నారని చెప్పారు. పార్కింగ్ ఫీజులపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. పార్కింగ్‌ను ప్రయివేటు పరం చేయడం వల్లే ప్రయాణికులు నిలువుదోపిడీకి గురవుతున్నారని విమర్శించారు. పదో నెంబర్ ఫ్లాట్ ఫాం వైపు ఏదైనా వాహనానికి ఎనిమిది నిమిషాల వరకు ఉచితం, ఆలోపు తిరిగి రాకపోతే 15 నిమిషాలకి రూ.100, ఆ తర్వాత 30 నిమిషాలకి రూ.200, ఆ సమయం దాటితే రూ.500 వరకు దారుణంగా వసూల్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వందే భారత్ రైలు చార్జీలు, పార్కింగ్ చార్జీలు సాధారణ ప్రజలు భరించే స్థాయిలో లేవని వివరించారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా చార్జీలుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర నాయకులు భూషణవేణి కృష్ణ, రవి కుమార్, కృష్ణ, ఆంజనేయులు, గణేష్, వినయ్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంత నిర్లక్ష్యమా..!

(మొదటిపేజీ తరువాయి)

మండిపడ్డారు. గవర్నర్ తన పరిపాలనా బాధ్యతల నుంచి తప్పించుకుని, కోట్లాది మంది ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రవేశపెట్టిన బిల్లులు, ఆర్డినెన్స్ వంటి 14 పత్రాలను సమ్మతించలేదని అన్నారు. గవర్నర్ అభివృద్ధికి ప్రతిబంధకంగా మారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవీ ప్రమాణానికి విరుద్ధంగా, రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా తరచూ వ్యవహరిస్తున్న ఆయన తీరు ఖండించదగిందని పేర్కొన్నారు. బిల్లులు, ఆర్డినెన్స్‌లు, చట్ట సవరణలను వెంటనే ఆమోదించకుండా జాప్యం చేస్తూ తన బాధ్యతను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. తగిన కారణాన్ని ప్రభుత్వానికి వెల్లడించడం లేదని, బిల్లులను స్తంభింపచేస్తున్నారని తెలిపారు. దీనిపై ఒత్తిడి తీసుకొస్తే ఏదైనా ప్రశ్నను లేవనెత్తి ఆ బిల్లులు వెనక్కు పంపుతున్నారని విమర్శించారు. దానికి ఆన్‌లైన్ రమ్మీ నిషేధ చట్టం బిల్లు ఓ ఉదాహరణని అన్నారు.

ద్రవ్య బిల్లులను వెనక్కు పంపే అధికారం గవర్నర్‌కు లేదని అన్నారు. ప్రస్తుతం గవర్నర్ చేసిన వ్యాఖ్యలు ఆయన వహించే పదవికి తగదన్నారు. పెండింగ్‌లో ఉంచితేనే నిరాకరించినట్టు అర్థమంటూ మాట్లాడారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షిప్త రూపమే గవర్నర్ అంటూ గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. దానిని మరచి నియంతగా గవర్నర్ భావించడాన్ని మానుకోవాలని కోరారు. తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవడమే గవర్నర్ చేసిన పదవీ ప్రమాణానికి కట్టుబడి వ్యవహరించినట్టని తెలిపారు. ఇకనైనా తన బాధ్యతను గుర్తించి దానికి తగినట్టు గవర్నర్ నడుచుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు. అయితే సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో గురువారం రాజ్‌భవన్‌లో గవర్నర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అసెంబ్లీ రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్లులను తనకు పంపిందని అన్నారు. అయితే గవర్నర్‌కు మూడు ఆప్షన్స్ ఉంటాయని, ఒకటి బిల్లులను ఆమోదించడం. రెండు అసెంబ్లీ బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో ఉంచితే వాటిని ఆమోదించలేదని అర్థమని తెలిపారు. పదాలంకరణ కోసం పెండింగ్ అనే పదాన్ని వాడుతున్నామని, అలా చెబితే ఆ బిల్లుని నిరాకరించి నట్లేనని పేర్కొన్నారు. ఉమ్మడి జాబితాలో ఉంటే దానిపై నిర్ణయం తీసుకోవడానికి రాష్ట్రపతి పరిశీలనకు పంపుతామని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేసినంత మాత్రాన అది చట్టం కాదని, అసెంబ్లీ కూడా ఓ భాగమేనని, అందుకే అక్కడి తీర్మానాలను గవర్నర్‌కు పంపుతారన్నారు.

10న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు

వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ బాలమల్లేష్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పేదలకు ఇండ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ ఈనెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించనున్నట్టు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ బాలమల్లేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇంటి స్థలాలు ఉండి నిర్మాణం చేపట్టేందుకు రూ.ఆరు లక్షల సహకారం అందించాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు పరచడం లేదని విమర్శించారు. ఒకవైపు నిధులు తగ్గిస్తూనే మరోపక్క ఉపాధి కూలీలు రెండుసార్లు ఫొటో అప్‌లోడ్ చేయాలనే నిబంధనలు పెట్టి దీన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

దళిత బంధు పథకం అర్హులైన వారికి అందించకుండా ఎమ్మెల్యేల సిఫారసు చేసిన వారికి అందించడంతో దాని ఉద్దేశం మారిపోతున్నదని పేర్కొన్నారు. ఆసరా పెన్షన్లు సక్రమంగా అందించడం లేదని తెలిపారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ చేయాలని, పోడు సాగు దార్లకు పట్టాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తైవాన్, అమెరికా సంస్థలపై చైనా ఆంక్షలు

బీజింగ్: కరడుగట్టిన వేర్పాటు వాది 'తైవాన్ ఇండిపెండెన్స్'కి చెందిన సియావో బి ఖిమ్‌పైన, మరో రెండు తైవాన్ సంస్థలతో బాటు అమెరికాకు చెందిన యుఎస్ హడ్సన్ ఇనిస్టిట్యూట్, రొనాల్డ్ రీగన్ ప్రెసిడెన్షియల్ లైబ్రరీపైన, నలుగురు అమెరికన్లపైన చైనా శుక్రవారం నాడు ఆంక్షలు విధించింది. కాలిఫోర్నియాలో అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థీతో తైవాన్ ప్రాంతీయ నేత త్సాయి ఇంగ్ వెన్ ఇటీవల జరిపిన సమావేశం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన చైనా ఈ ప్రతిచర్యలు తీసుకుంది.

ప్రజా స్వామ్యం, స్వేచ్ఛ పేరుతో తైవాన్ వేర్పాటు వాదానికి మద్దతిచ్చిన ఏ సంస్థ లేదా వ్యక్తికైనా చైనా ఇదే తీరున స్పందిస్తుం దని తాజా ఆంక్షలు తెలియచేస్తు న్నాయని చైనా నిపుణులు భావిస్తు న్నారు. అమెరికా తైవాన్ కుమ్మక్కుపై ఈ చర్యలు ప్రతికూల ప్రభావాన్ని చూపించ గలవని, అమెరికా జాతీయ ప్రయోజనాల కోసం మితిమీరిన, కన్జర్వేటివ్ శక్తులు, తైవాన్ వేర్పాటు వాద శక్తుల మధ్య అనధికార కుమ్మక్కుకు అమెరికా ప్రభుత్వం పాల్పడకుండా హెచ్చరిస్తాయని పేర్కొన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలోని తైవాన్ వ్యవహారాల విభాగం శుక్రవారం ఈ ఆంక్షలను ప్రకటించింది. అమెరికాతో కుమ్మక్కైన తైవాన్ వేర్పాటు వాది సియావో బి కిమ్ తైవాన్ జలసంధుల మధ్య ఘర్షణలను రెచ్చగొడుతున్నందుకు ఈ ఆంక్షలు విధించినట్లు ప్రకటించింది.

చరిత్ర అంటేనే భయం

- సంఘ్‌పరివార్‌పై పినరయి విజయన్ విమర్శ

న్యూఢిల్లీ : చరిత్రను చూసి సంఘ్ పరివార్ భయపడుతోందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వ్యాఖ్యానించారు. ఎన్‌సీఈఆర్‌టీ తన పాఠ్యాంశాల నుంచి మొఘలుల చరిత్రను తొలగించడంపై ఆయన వ్యాఖ్యానిస్తూ సంఘ్ పరివార్ అసలు రంగు బయటపడిందని అన్నారు. చరిత్రను తిరగరాసి, దానిని అసత్యాలతో నింపడానికి సంఘ్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల నుండి కొన్ని భాగాలను తొలగించాలన్న బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా నిరసించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వాస్తవాలు వెలుగు చూడాల్సి ఉందని విజయన్ ట్వీట్ చేశారు.

ఆర్థిక మాంద్యంతో పెరగనున్న ఆకలి, దారిద్ర్యం ముప్పు

- ఐఎంఎఫ్ వెల్లడి

న్యూయార్క్ : ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది మూడు శాతం కన్నా తక్కువే వృద్ధి చెందుతుందని భావిస్తున్నట్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టలినా జార్జివా తెలిపారు. దీనివల్ల ఆకలి, దారిద్ర్యం ముప్పు పెరుగుతుందని హెచ్చరించారు. గతేడాది ఈ వృద్ధిరేటు 3.4 శాతంగా వుటుందని అంచనా వేశారు. వచ్చే ఐదేళ్ళ పాటు వృద్ధిరేటు దాదాపు మూడు శాతంగానే వుంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. 1990 నుండి ఇప్పటివరకు ఇదే అత్యంత తక్కువైన మధ్యకాలిక వృద్ధి అంచనాగా ఆమె పేర్కొన్నారు. తక్కువ ఆదాయం కలిగిన దేశాలను ఈ పరిస్థితి తీవ్రంగా దెబ్బతీస్తుందని హెచ్చరించారు. "కోవిడ్ సంక్షోభం వల్ల ప్రారంభమైన ప్రమాదకరమైన ధోరణి దారిద్ర్యం, ఆకలి మరింత పెచ్చరిల్లుతాయి." అని క్రిస్టలినా పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న తీవ్రమైన అంశాలపై చర్చించేందుకు వచ్చే వారం ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ సమావేశమవుతున్న నేపథ్యంలో క్రిస్టలినా వ్యాఖ్యలు వెలువడ్డాయి.

అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వుండేలా అన్ని దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు వడ్డీరేట్లను పెంచడం, వర్ధమాన దేశాల్లో కొనసాగుతున్న రుణ సంక్షోభంతో రుణా భారాలు మరింత పెరిగి దేశాల అభివృద్ధి దెబ్బతింటోన్న తరుణంలో ఈ వార్షిక సమావేశాలు జరుగుతున్నాయి. పెరుగుతున్న రుణ వ్యయం, మరోవైపు తమ ఎగుమతులకు తగ్గుతున్న డిమాండ్ ఇలా రెండు రకాలుగా తక్కువ ఆదాయ దేశాలు దెబ్బతింటాయని భావిస్తున్నారు. ఫలితంగా ఆకలి, దారిద్ర్యం పెచ్చరిల్లుతుందని హెచ్చరించారు. ఇప్పటికే 15 శాతం తక్కువ ఆదాయ దేశాలు రుణ ఉచ్చులో ఇరుకున్నాయి. అదనంగా 45 శాతం దేశాలు దానికి సమీపంగా వస్తున్నాయని అన్నారు. ఇటువంటి తరుణంలో సంపన్న ఐఎంఎఫ్ సభ్య దేశాలు మరింతగా తోడ్పాటునందించాల్సి వుందన్నారు.



నేషనల్ కమిషన్ ఫర్ సపాయి కర్మచారిస్ ఛైర్మన్ ఎం వెంకటేశన్‌ను ఎస్‌బిఐ జిఎం దేబాశిష్ మిత్రా, డిప్యూటీ మేనేజర్ మంజూ శర్మ, డిజిఎం అండ్ సిడిఓ జితేంద్ర శర్మ సత్కరించారు. వెంకటేశన్ శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు.

పేదలకు అండ ఎర్రజెండా

- రూరల్‌లో తమ్మినేని విస్తృత పర్యటన
- పలువురికి పరామర్శ



నవతెలంగాణ - ఖమ్మంరూరల్

పేదలకు ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో తమ్మినేని వీరభద్రం శుక్రవారం విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టిన తొమ్మిందేండ్లలో దళితులు, గిరిజనులు అట్టడుగు వర్గాలపై దాడులు, లైంగికదాడులు, హత్యలు పెరిగాయని విమర్శించారు. మనువాద సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టేందుకు బీజేపీ విశ్వప్రయత్నం చేస్తుందన్నారు. కులాలు, మతాల మధ్యన చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. బీజేపీని ఓడించేందుకు దేశవ్యాప్తంగా లౌకిక శక్తులతో చేతులు కలుపుతామని స్పష్టంచేశారు. రాబోయే ఎన్నికల్లో సీపీఐ(ఎం), సీపీఐ కలిసి పోటీ చేస్తాయని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న వరుస పేపర్ లీకేజ్ ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, మండల ఇన్‌చార్జి ఉరడీ సుదర్శన్ రెడ్డి, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకూ మాస్టర్ హెల్త్‌చెకప్ చేయాలి

- మంత్రి హరీశ్‌రావుకు ఫెడరేషన్ వినతి
- సానుకూల స్పందన



నవతెలంగాణ - హైదరాబాద్

మాస్టర్ హెల్త్‌చెకప్ పథకాన్ని జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకూ వర్తింపజేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, పి.ఆనందం, పి.రాధిక, వై. ప్రభాకర్, కార్యదర్శి బి.జగదీశ్వర్, కార్యవర్గ సభ్యులు పి.నాగవాణి, హెచ్‌యూజే అధ్యక్షులు బి.అరుణ్‌కుమార్ మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా కంటి వెలుగు, మాస్టర్ హెల్త్ చెకప్ తదితర పథకాల పట్ల చర్చ చోటుచేసుకుంది. మహిళా జర్నలిస్టుల కోసం చేపట్టిన మాస్టర్ హెల్త్ చెకప్ పథకంతో మంచి ఫలితాలు వచ్చాయని ఫెడరేషన్ బృందం మంత్రికి తెలియజేసింది. ఈనేపథ్యంలో ఆపథకాన్ని మొత్తం జర్నలిస్టులతోపాటు వారి కుటుంబ సభ్యులకూ అమలుచేయాలని కోరింది. ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన హెల్త్‌కార్డులు సక్రమంగా పనిచేయడం లేదని ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తెచ్చారు. హెల్త్ కార్డులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫెడరేషన్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్‌చెకప్ పథకం అమలుచేయడానికి అభ్యంతరం లేదన్నారు. జిల్లాల్లో కొంత ఇబ్బంది ఉంటుందనీ, టెస్ట్‌ల పరికరాలు జిల్లాలకు తరలించడం కొంచెం కష్టమవుతుందన్నారు. త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుని అమలుచేస్తామని హామీ ఇచ్చారు.

ప్రముఖ రచయిత బుర్రా లక్ష్మీనారాయణ కన్నుమూత



(ఫైల్)

నవతెలంగాణ- హైదరాబాద్ బ్యూరో

ప్రముఖ రచయిత, కవి బుర్రా లక్ష్మీనారాయణ(68) శుక్రవారం హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేటలో తన నివాసంలో కన్నుమూశారు. కొంతకాలంగా ఆయన ఊపిరితిత్తుల జబ్బుతో బాధపడుతున్నారు. లక్ష్మీనారాయణ పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 1955లో జన్మించారు. డిగ్రీ వరకు చదివారు. 1977లో ఈనాడు దినపత్రికలో టెలిప్రింటర్ ఆపరేటర్‌గా చేరి కొంతకాలం పనిచేశారు. కొన్నాళ్ల తరువాత హైదరాబాద్ వచ్చారు. యు.ఎన్.ఐ. వార్తాసంస్థలో చేరి, సుదీర్ఘకాలం పాటు పనిచేసి అక్కడే ఉద్యోగ విరమణ పొందారు. తెలుగు, ఆంగ్లభాషలో మంచి పట్టు ఉన్న రచయిత బుర్రా లక్ష్మీనారాయణ. ప్రాచీన, ఆధునిక సాహిత్యాన్ని విస్తతంగా చదివారు. కథా, కవితా ప్రక్రియల్లో కషి చేశారు. దాదాపు వందకుపైగా కథలు రచించారు. కలచాలనమ్, నాలుగు పుంజీలు, మట్టిఅరుగు, దేహనది, ఫాలచుక్కలు, ద్వాదశి శీర్షికలతో ఆరు కథల సంపుటాలు వెలువరించారు. కవిత్వంలోనూ ప్రయోగాలు చేశారు. 'సెంద్రి తలపులు-ఎన్నెల మొగ్గలు' శీర్షికన కూనలమ్మ పదాల తరహాలో రాసిన చిన్న కవితలతో ఓ పుస్తకం తీసుకొచ్చారు. అలాగే 'ఇదీవరస' శీర్షికన ఒక వచన కవితా సంపుటి ప్రచురించారు. కథకునిగా ప్రసిద్ధి చెందిన బుర్రా లక్ష్మీనారాయణ సీనియర్ జర్నలిస్టు కీర్తిశేషులు బుర్రా సుబ్రహ్మణ్యం సోదరుడు. మధ్యతరగతి కుటుంబాల్లోని వైరుధ్యాలను లక్ష్మీనారాయణ ప్రధానంగా చిత్రించారు. మనుషుల అంతరంగ ప్రపంచాల్లోని కల్లోలాలను ఇతివత్తాలుగా తీసుకొని కథలు రచించారు. మానవ స్వభావంలోని వైచిత్రిని, భిన్న ప్రవత్తులను తన కథలలో చర్చకు పెట్టారు. పాఠకుల్లో హదయ సంస్కారానికి తోడ్పడాలన్న లక్ష్యంతో కథారచన చేసిన బుర్రా లక్ష్మీనారాయణకు చాసో, వడ్డెర చండీదాస్, కె.ఎన్.వై. పతంజలి, దాట్ల నారాయణమూర్తి రాజు ఇష్టమైన రచయితలు. బుర్రా లక్ష్మీనారాయణ ఆకస్మిక మరణం పట్ల ప్రముఖ రచయితలు, సహోదరీ, సహోదరులు, మిత్రులు బుర్రా శ్రీనివాస్, బుర్రా మోహనకష్ణ, వల్లి, జయంతి నాగేశ్వరరావు, పి.వి. రాధాకష్ణ, నరసింహమూర్తి, కె.వి.ఎస్. వర్మ, కె.పి.అశోక్‌కుమార్, ఎం.నారాయణశర్మ, రూప్‌కుమార్ డబ్బీకార్, ఏనుగు నరసింహారెడ్డి, తాటికొండాల నరసింహారావు, పాలపిట్ట గుడిపాటి, సి.ఎస్.రాంబాబు, అరసం తెలంగాణ శాఖ ఉపాధ్యక్షులు రాపోలు సుదర్శన్, తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వల్లభాపురం జనార్ధన, కె. ఆనందాచారి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. కొంతకాలంగా ఆరోగ్యం బాగోలేని లక్ష్మీనారాయణకు ఇంటి ఓనరు బాబు మియా ఇతోధిక సహాయ సహకారాలు అందించారు.

కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే ఎంఎంటీఎస్ పనులు ఆలస్యం : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే ఎంఎంటీఎస్ పనులు పెండింగ్‌లో పడుతున్నాయని కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి విమర్శించారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని నవ్వులపాలు చేస్తున్నారని తెలిపారు. బంగారు తెలంగాణ రాష్ట్రాన్ని పక్కనపెట్టి...బంగారు కుటుంబాన్ని నిర్మించుకున్నారని ఆరోపించారు. శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. తొమ్మిదేండ్లలో ఒక్క రోజు కూడా ప్రధాని మోడీ సెలవు తీసుకోలేదన్నారు. కేసీఆర్ మాత్రం తొమ్మిదేండ్లలో ఒక్కసారి కూడా సచివాలయానికి రాలేదని ఎద్దేవా చేశారు. బీజేపీని అణచేందుకు సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ కారణంగా లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదోతరగతి ప్రశ్న పత్రాల లీకేజీని ప్రశ్నించినందుకు అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు.

పూలే దంపతుల విగ్రహాలను

ట్యాంక్ బండ్‌పై పెట్టాలి

ఐదెకరాల్లో పూలే నాలెడ్జ్ సెంటర్ నిర్మించాలి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి.రమణ

- ఇందిరాపార్కు వద్ద పూలే దంపతుల విగ్రహ సాధన దీక్ష



నవతెలంగాణ - అడిక్ మెట్

దేశంలో విద్యా విప్లవం సృష్టించిన పూలే దంపతుల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి.రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదెకరాల్లో పూలే నాలెడ్జ్ సెంటర్ నిర్మించాలని కోరారు. శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే దంపతుల విగ్రహ సాధన దీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా ఎంవీ రమణ మాట్లాడుతూ.. సమాజంలో మహిళలకు సమానత్వం కోసం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తులు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే అని అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తుల చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండటానికి ఆ దంపతుల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. మహిళలను వంటింటి బానిసగా చూసే రోజుల్లో తన భార్య సావిత్రిబాయి పూలేకు స్వయాన జ్యోతిరావు పూలే చదువు బోధించారని చెప్పారు. తద్వారా ఆమె ఇతర మహిళలకు విద్యాబోధన చేసే విధంగా ప్రోత్సహించారని తెలిపారు. అటువంటి మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను జాతర వలె జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులకు అక్షరాభ్యాసం చదువుల తల్లి కోవెలలో చేయించే విధంగా పూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. దేశంలో విద్యా విప్లవం తీసుకొచ్చిన గొప్ప సంఘ సేవకులు పూలే దంపతులు అని కొనియాడారు.

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పూలే జయంతి కార్యక్రమాల సందర్భంగా వారి విగ్రహాల ఏర్పాటుపై మంత్రులు హామీలు ఇవ్వడం తప్ప అమలు చేయడం లేదన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు హర్షించదగ్గ విషయమన్నారు. అంబేద్కర్ స్వయాన పూలే తన గురువు అని చెప్పారని గుర్తు చేశారు. ఈ నెల 11న పూలే జయంతి వేడుకల్లో విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల మల్లేష్, గాయకురాలు విమలక్క, బీసీ సంఘాల జేఏసీ చైర్మెన్ కుందారపు గణేష్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, నాయకులు ఇందిరా శోభన్ పాల్గొన్నారు.

ప్రధాని పర్యటనను నిరసించండి

- బండి సంజయ్ టెర్రరిస్టు కంటే ప్రమాదం
- పార్లమెంట్ చరిత్రలో ఇవి చీకటి రోజులు
- లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- సమిష్టిగా వామపక్ష కార్యాచరణ: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ- ఖమ్మం

రాష్ట్రం పట్ల వివక్షత చూపుతూ తెలంగాణ సిరులతల్లిగా పేరొందిన సింగరేణిని ప్రయివేటీకరణ చేసేందుకు యత్నిస్తున్న ప్రధాని మోడీ పర్యటనను నిరసిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బొగ్గుగనులను ప్రయివేటీకరణ చేస్తున్న మోడీ.. బీహార్, జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో బొగ్గు నిక్షేపాలను కోలిండియాకు అప్పగించారని ఆరోపించారు. విభజన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయకపోగా ప్రధాని స్థాయిలో మోడీ అబద్ధాలు చెబుతున్నారని తెలిపారు. కోయగూడెం ఓసీని అరవిందో కంపెనీకి అప్పగించారని తెలిపారు. గతంలో మోడీ వచ్చినప్పుడు సైతం రాష్ట్ర సమస్యలను పరిష్కారించాలని ర్యాలీ నిర్వహించామని, అయినా పట్టించుకోలేదని, రాష్ట్రానికి ఒక ఐఏఎం, ఐఐటీ, మెడికల్ కాలేజీ ఇవ్వని మోడీ హైదరాబాద్ పర్యటనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాపితంగా కార్యక్రమాలను చేపడతామన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు జరిగిన తీరు పార్లమెంట్ చరిత్రలోనే చీకటిరోజులని తెలిపారు. అదానీ రూ.13 లక్షల కోట్ల కుంభకోణానికి సంబంధించి ప్రతిపక్షాలు నిలదీయడంతోపాటు జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు డిమాండ్ చేస్తుంటే దానికి సమాధానం చెప్పకపోగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ ఆందోళన చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

తెలంగాణ బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ టెర్రరిస్టు కంటే ప్రమాదమని, లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడేందుకు ప్రయత్నించిన ఆయనపై కఠినచర్యలు తీసుకోవాలని తెలిపారు. టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీకి సంబంధించి చైర్మెన్ జనార్ధన్‌రెడ్డిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మొత్తం లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని తెలిపారు. రాష్ట్రవ్యాపితంగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ జీఓ నెంబర్ 58 ద్వారా రెగ్యులరైజ్ చేసి పట్టాలివ్వాలని, ఇంటికి రూ.5 లక్షలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలివ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి రంగాలపై దృష్టి సారించాలన్నారు. వామపక్ష సమిష్టి కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు. భవిష్యత్‌లో ఐక్యతను మరింత పెంపొందించేందుకు క్షేత్రస్థాయి వరకు సమావేశాలు నిర్వహిస్తామని, సంయుక్తంగా ఈనెల 9న హైదరాబాద్‌లో జరుగుతుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో సీపీఐ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోట ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జితేందర్ రెడ్డి, ఎస్.కె.జానిమియా తదితరులు పాల్గొన్నారు.

సమాజహితాన్ని కోరేలా లఘుచిత్రాల నిర్మాణం

- దాశరథి థియేటర్, ఎస్వీకే ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాల ప్రదానం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సమాజ హితాన్ని కోరేలా ఉండాలని లఘుచిత్రాల నిర్మాణం ఉండాలని సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ అన్నారు. మూఢనమ్మకాలు, మాయలు, మంత్రాలు, ఖర్మ వంటి విశ్వాసాలను పెంపొందించేలా ఉండరాదని అభిప్రాయపడ్డారు. దాశరథి థియేటర్, సుందరయ్య విజ్ఞానకేంద్రం సంయుక్తాధ్వర్యంలో 50 లఘు చిత్రాల ప్రదర్శన చిత్రబృందానికి ప్రశంసాపత్రాల ప్రదానోత్సవ కార్యక్రమం దాశరథి థియేటర్ కన్వీనర్ బీడీఎల్ సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వినయకుమార్ మాట్లాడారు. కథనంలో బలం ఉండే లఘుచిత్రాలు కూడా వెండితెర అనుభూతిని ఇస్తాయన్నారు. ఆత్మహత్యకో, హత్యకో దారితీసేది ప్రేమే కాదని తెలియచెప్తూ, నేటి యువతరంలో సరికొత్త ఆలోచనలు రేకెత్తించేలా నిర్మితమైన లఘుచిత్రాలు మంచి అనుభూతిని మిగులుస్తున్నాయని చెప్పారు. సృజనకు పదునుపెట్టే రీతిలో నిర్మితమయ్యే లఘుచిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దాశరథి థియేటర్ కో కన్వీనర్ భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరలో ఏఎస్ రావు జీవిత చరిత్రతో సినిమాను నిర్మించనున్నట్టు చెప్పారు. అలాగే లఘుచిత్రాల ప్రదర్శన కోసం ప్రత్యేకంగ యూట్యూబ్ ఛానల్‌ను కూడా ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా లఘుచిత్రాల నటులు, దర్శకులు, నిర్మాతలకు ప్రశంసా పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో నటులు ఈఆర్ ధనుంజయ్ గుప్తా, పీ జగదీశ్, యూహెచ్ రఘురామచంద్ర, రాజనాల సత్య రఘు, లక్ష్మీ, సోషల్ మీడియా కన్వీనర్ బండారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకన కేంద్రాల వద్ద కాంట్రాక్టు అధ్యాపకుల మౌన ఆవేదన ప్రారంభం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసుల క్రమబద్ధీకరణ ఉత్తర్వులను జారీ చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ మూల్యాంకనం కేంద్రాల వద్ద కాంట్రాక్టు అధ్యాపకుల మౌనఆవేదన కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం (టీఎస్‌జీసీసీఎల్‌ఏ-475) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి రమణారెడ్డి, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ ఒకటి నుంచి రాష్ట్రంలోని కాంట్రాక్టు ఉద్యోగులు, లెక్చరర్లను క్రమబద్ధీకరిస్తామంటూ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ఈనెల ఏడో తేదీ దాటినా ఆ ఉత్తర్వులు ఇంకా రాకపోవడంతో కాంట్రాక్టు అధ్యాపకులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు తక్షణమే జోక్యం చేసుకుని క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ అయ్యేటట్టు చూడాలని కోరారు. ఇంటర్ బోర్డు పరీక్షల నియంత్రణ అధికారి (సీవోఈ) జయప్రదభాయ్‌తోపాటు మూల్యాంకనం కేంద్రాల వద్ద క్యాంపు అధికారులను కలిసి వినతిపత్రాలను సమర్పించామని పేర్కొన్నారు. మొదటిరోజు మౌనఆవేదన కార్యక్రమం విజయవంతమైందని, ఈనెల 11వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు.

టీడీపీ అనుబంధ విభాగాలకు అధ్యక్షుల నియామకం

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీల పున:నియామకానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాష్ట్ర పార్టీలో కీలకమైన ఐదు అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడుగా పొగాకు జైరామ్ చందర్, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడుగా శ్రీపతి సతీష్, దళిత విభాగం(ఎస్సి సెల్) రాష్ట్ర అధ్యక్షుడిగా పొలంపల్లి అశోక్, తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్(టిఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడుగా పార్లపల్లి రవీందర్, టీఎన్‌టీయూసీ (కార్మిక విభాగం) రాష్ట్ర అధ్యక్షుడుగా ఎం కే బోస్ నియమితులయ్యారు. తెలంగాణ టీడీపీ పాత కమిటీలోనూ వీరు ఈ పదవులనే చేపట్టారు. అయితే కాసాని జ్ఞానేశ్వర్ తాజాగా చేపట్టిన నూతన కమిటీల నియామకాల్లో నలుగురు నేతలకు మరోసారి సారధ్య బాధ్యతలను అప్పగించారు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నూతనంగా నియమితులైన పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు కృషి చేయాలని కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. పార్టీ అధినాయకత్వం నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ అనుబంధ విభాగాల శ్రేణులను ముందుకు నడిపించి టీడీపీని బలోపేతం చేయాలని ఆదేశించారు.

సంపాదకీయం

సభాపర్వం...

ప్రశ్నకూ విమర్శకూ భయపడే పాలకపక్షం ఎంత బలవంతమైనదైతే మాత్రం ఏం ప్రయోజనం. సవాళ్ళకు జవాబు చెప్పలేనప్పుడు అది పలాయనమే చిత్తగిస్తుంది. తన జవాబుదారీతనంలేమిని కప్పిపుచ్చుకోవడానికి ఎలాంటి అనైతిక ధోరణులకైనా దిగజారుతుంది. ముగిసిన

> 1952 నుండి అత్యంత తక్కువ సమయం జరిగిన లోక్‌సభ ఈ 17వ లోక్‌సభేనని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. చర్చకూ ప్రశ్నకూ అవకాశమివ్వని ఈ సమయ హనన పరంపర అంతకంతకూ వేగం పుంజుకుంటోందనడానికి ఈ సమావేశాలు ఓ మచ్చుతునక. ప్రతిపక్షాల గొంతునొక్కే నిరంకుశ పోకడలకు ఇది ఒక పరాకాష్ట. ఈ స్థితిని ప్రతిఘటించడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కేవలం పార్లమెంటు సభ్యుల పనేకాదు, పౌరసమాజమూ ప్రగతిశీలశక్తులందరి బాధ్యత. ఇప్పుడు ప్రశ్ననూ పార్లమెంటునూ కాపాడుకుంటేనే దేశంలో ప్రజాస్వామ్యానికి మనుగడ.

బడ్జెట్ సమావేశాల తీరు గమనిస్తే బోధపడే సారాంశమిదే. పార్లమెంటు మన శాసన వ్యవస్థకే తలమానికమైన చట్టసభ. దేశానికే దిశానిర్దేశం చేసే అత్యున్నత ప్రజాప్రాతినిధ్య వేదిక. అలాంటి చోట ఏ చర్చకూ అవకాశం లేకుండా పోయాక ఇక మన ప్రజాస్వామ్యానికి అర్థమేముంటుంది? జనవరి 31న ప్రారంభమై ఏప్రిల్ 6న ముగిసిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తరువాత ఎవరికైనా కలిగే అభిప్రాయం ఇదే.

మధ్యలో ఓ విరామంతో రెండు విడతలుగా ఇరవైఐదు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాల్లో... 133.6 గంటలు పనిచేయాల్సిన లోక్‌సభ కేవలం 45గంటలు (34.28శాతం) పనిచేసింది. 130 గంటలు పనిచేయాల్సిన రాజ్యసభ 31గంటలు (24శాతం) మాత్రమే పనిచేసింది. మిగతా సమయమంతా నిరంతర వాయిదాల పరంపరలోనే చెల్లిపోయింది. కాగా, కార్యకలాపాలు సాగాయని చెప్పుకుంటున్న ఈ కొద్దిపాటి సమయం కూడా ఏదో అర్థవంతమైన చర్చ చేసిందనుకుంటే పొరపాటే! అందులో కూడా అత్యధికభాగం అధికార ప్రతిపక్షాల పరస్పర వ్యతిరేక ప్రహసనాలతోనే గడిచిపోయింది. సాధారణంగా ప్రశ్నలు సంధించడం, సమస్యలు లేవనెత్తడం, సమాధానాలు లభించనప్పుడు సభను స్తంభింపజేయడం ప్రతిపక్షాల పని. అది వారి ప్రజాస్వామిక హక్కు. ప్రజలిచ్చిన బాధ్యత. ప్రశ్నలకు సమాధానం చెప్పడం, సమస్యలకు పరిష్కారాలు చూడం పాలకపక్షం విధి. కానీ దీనికి పూర్తి విరుద్ధంగా అధికారపక్షమే నిరసనలకు దిగడం, సభను అడ్డుకోవడం ఈ సమావేశాల విశేషం! ఇది ప్రతిపక్షాలనే కాదు, సమస్త పౌర సమాజాన్నీ విస్తుగొలిపే ఏలినవారి లీలా విన్యాసం!!



చట్టసభలు "ప్రజా ప్రాతినిధ్య సభలు" అన్న కనీస స్పృహ కూడా పాలకపక్షానికి లేకుండా పోతోంది. ఫలితంగా అవి వారి అధికార, అసహన ప్రదర్శనలకే తప్ప ప్రజోపయోగకర చర్చలకు అవకాశమే లేనివిగా మారిపోతున్నాయి. ఏలినవారి సన్నిహిత వ్యాపారి దేశ ఆర్థిక వ్యవస్థ చరిత్రలోనే కనీవినీ ఎరుగని అక్రమాలకు, అవినీతికి, చట్ట ఉల్లంఘనలకు పాల్పడితే... వాటి పట్ల రాజ్యాంగబద్ధమైన పర్యవేక్షక సంస్థలూ నియంత్రణా వ్యవస్థలన్నీ అంతులేని ఉపేక్షను ప్రదర్శిస్తుంటే... ఈ విపరీత పరిణామాల మీద మన పార్లమెంటులో చర్చకు అవకాశముండదు. కానీ, చర్చకు అవకాశమివ్వని ఈ అప్రజాస్వామిక స్థితిని ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకుని వ్యాఖ్యల మీద మాత్రం పెద్ద రచ్చే జరుగుతుంది. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, ద్రవ్యోల్బణం, అవినీతి, అసమానతల వంటి ప్రజా సమస్యలన్నీ పార్లమెంటుకు అంటరానివిగా మిగిలిపోతున్నాయి. ఈ ప్రజాస్వామ్య సమాజంలో పార్లమెంటరీ వ్యవస్థకు ఉండవలసిన కనీస ప్రమాణాలు కూడా మృగ్యమైపోతున్నాయి. ప్రస్తుతం ప్రతి వ్యవస్థా నిర్మాణాన్నీ లోపలి నుంచే ధ్వంసం చేసే ప్రక్రియ వేగవంత మవుతున్న కాలంలో... పార్లమెంటూ అందుకు మినహాయింపు కాదని ఈ బడ్జెట్ సమావేశాలు హెచ్చరిస్తుండటం గమనార్హం.

కాస్తో కూస్తో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తప్ప బడ్జెట్ మీద పెద్దగా చర్చ జరిగిందే లేదు. ఆరు బిల్లులు ఎలాంటి చర్చ లేకుండానే సభ్యుల ఆందోళనల మధ్యే ఆమోదం పొందాయి. బడ్జెట్ పద్దులపై అసలు చర్చేలేదు. 45లక్షల కోట్ల 'భారీ బడ్జెట్' పట్టుమని పది నిమిషాల్లోనే ఆమోదం పొందింది. 1952 నుండి అత్యంత తక్కువ సమయం జరిగిన సభగా ఈ 17వ లోక్‌సభ నిలవబోతోందని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. చర్చకూ ప్రశ్నకూ అవకాశమివ్వని ఈ సమయ హనన "ప్రక్రియ" అంతకంతకూ వేగం పుంజుకుంటోందనడానికి ఈ సమావేశాలు ఓ మచ్చుతునక. ప్రతిపక్షాల గొంతునొక్కే నిరంకుశ పోకడలకు ఇది ఒక పరాకాష్ట. ఈ స్థితిని ప్రతిఘటించడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కేవలం పార్లమెంటు సభ్యుల పనేకాదు, పౌరసమాజమూ ప్రగతిశీల శక్తులందరి బాధ్యత. ఇప్పుడు ప్రశ్ననూ పార్లమెంటునూ కాపాడుకుంటేనే దేశంలో ప్రజాస్వామ్యానికి మనుగడ.



వర్తమానం... కర్తవ్యం

దేశ హద్దుల్లో పెట్టుబడి విశ్వ గద్దై ఎగిరాక
చరిత్ర తన చైతన్యాన్ని జమ్మిచెట్టుపై పెట్టి
అశోక వక్షం నీడలో నిద్రలోకి జారుకుంది
కలుగులు దాటుతున్న దేశీయ ధనపతులు
కార్పొరేట్ పందికొక్కుల అవతారమెత్తి
అదునుకు ఉన్న పదునును పసిగట్టి
రాజకీయ పందిరిని మందిరం చేసుకున్నాయి
పుల్లా పుడక కూడేసి పిచ్చుకలు కట్టిన గూళ్ళపై
గద్దలు ఏకమై పెద్దరికపు తీర్పులు చేశాయి

ఇంకేముంది...
నెల వేతనాల కోతలు దిన కూలీలకు గోతులు
తెల్లోడిని తరిమి సాధించిన స్వాతంత్ర్యం వెతలు
అరకొరగా పెంచిన ఉపాధి కొమ్మల నరికి వేతలు
తినే తిండీ, ఉండే గూడూ, కట్టే బట్ట కరువయ్యాయి
ధరలు సగటు మనిషికందని పరుగు పోటీకి దిగాయి
శ్రమ బతుకులు మెతుకులు వెతుక్కో సాగాయి
పోరాటాలు నేరమనే చట్టాలు పీఠాలెక్కాయి
హక్కుల గొంతుకలు నొక్కేశాయి

ఇప్పుడేం చేయాలి .... ?
చరిత్రను కదిపి లేపి జనానికి తాపితేగాని
జమ్మిచెట్టుపై చైతన్యం
జనంచేతి ఆయుధం కాదనేది నిజం
అందుకు గడ్డి పోగులకు
పోరాట పాఠాలు చెప్పాలి
పోగూ పోగూ కలిస్తేనే
యెంటి(తాడు) అవుతుందని
ఏనుగునైనా బంధించేది యెంటేననీ
ఇప్పుడు ఆ యెంట్లు పేనే(అల్లే)
నిపుణులు కదలాలనీ
గడ్డి పోగులు ఏరి కలపాలనీ ...
సందేహం లేని సందేశం
గుండెగుండెనూ తాకేలా చేయాలి
అందుకు ఏ కులమైనా మతమైనా
ద్వేషాల దేహాలు వదిలి
చెమట చుక్కలు ఒక్కటిగా కలిపి
ఊరూ వాడా ఏకమై కదలాలి

-ఉన్నం వెంకటేశ్వర్లు

పెట్టుబడిదారుల కోసమే మోడీ ద్వంద్వ వైఖరి

పునరుత్పత్తి అయ్యే విద్యుత్‌ను (ఆర్.ఇ) ప్రోత్సహించే పేరుతో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వెర్రితలలు వేస్తున్నాయి. ఒకే అంశంపై కేంద్ర మంత్రులు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తూ గందరగోళం సృష్టిస్తున్నారు. పర్యావరణం పరిరక్షణ, కాలుష్య నియంత్రణ పేరుతో కాలుష్యకారకమైన బొగ్గును విద్యుత్ ఉత్పత్తికి వినియోగించటం తగ్గించాలని, ఆర్ఇ ని ప్రోత్సహించాలని ఒకవైపు మోడీ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. ఈ విషయమై దేశంలో సాధించా లంటున్న లక్ష్యాలను ప్రధానమంత్రి అంతర్జాతీయ వేదికలపై ప్రకటిస్తున్నారు. మరోపక్క దేశంలో బొగ్గు గనుల తవ్వకానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను మోడీ ప్రభుత్వం ఆహ్వానిస్తున్నది. దేశంలో వాణిజ్య అవసరాలకనే పేరుతో బొగ్గు గనులను వేలం వేసి ప్రయివేటు పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నది. గనుల తవ్వకానికి, పరిశ్రమలు, ప్రాజెక్టుల స్థాపనకు అటవీ భూముల వినియోగానికి విచక్షణా రహితంగా అనుమతులు ఇస్తున్నది. పంప్డ్ స్టోరేజ్ జలవిద్యుత్ ప్రాజెక్టులకు పరిసరాల అనుమతి, కాలుష్య నియంత్రణా మండలి అనుమతి అవసరం లేకుండా మినహాయించే ముసాయిదా ప్రతిపాదనలను కూడా కేంద్రం చేసింది. మోడీ ప్రభుత్వ ఈ ద్వంద్వ వైఖరులలో ఇమిడి ఉన్నది పెట్టుబడిదారుల ప్రయోజనమే. ఒకపక్క స్వదేశీ పెట్టుబడిదారులకు మరోపక్క అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి... దేశంలో పెట్టుబడి పెట్టేందుకు, విపరీత లాభార్జనకు అవకాశాలను కల్పించి, చట్ట ప్రకారం పొందాల్సిన అనుమతుల నుండి మినహాయింపు ఇవ్వడమంటే వారి పబ్బం గడపటమే.



ఎం. వేణుగోపాలరావు

> అధిక చార్జీలకు దీర్ఘకాలిక ప్రాతిపదికన ఆర్.ఇని కొనుగోలు చేసేందుకు మితిమీరి చేసుకున్న పిపిఎల ఫలితంగా... వినియోగదారులపై నివారించదగిన భారాలు కొనసాగుతున్నాయి. ఆర్.ఇని ప్రోత్సహించటం దశల వారీగా జాగ్రత్తగా జరగాలి. హెచ్చుతగ్గులకు లోనవుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు సాధ్యమైనంత వరకు మిగులు విద్యుత్ తక్కువగా ఉండే విధంగా వివిధ రకాల విద్యుత్ మిశ్రమంలో సాంకేతికంగా సాధ్యమైన మేరకు సమతూకం ఉండేలా సముచిత నిర్ణయాలు తీసుకోవాలి. సానుకూల, ప్రతికూల అంశాలను, లాభనష్టాలను బేరీజు వేసుకోవాలి. ఈ దిశలో పరిశోధన, అభివృద్ధికి తగిన ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలి.

దేశంలో కృత్రిమంగా బొగ్గు కొరత సృష్టిస్తూ, కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ థర్మల్ విద్యుత్ స్టేషన్లు విదేశీ బొగ్గును వినియోగించి కొరత లేకుండా అత్యధికంగా విద్యుత్ ఉత్పత్తి చేయాలని ఆదేశాలు జారీచేసింది. ఇందుకు అత్యవసర పరిస్థితి అధికారాలను కూడా వాడుతున్నది. విద్యుత్ ఉత్పత్తికి దేశంలో బొగ్గు కొరతలేదని బొగ్గుశాఖ మంత్రి మరోపక్క ప్రకటనలు చేస్తున్నారు. విద్యుత్ స్టేషన్లకు బొగ్గు సరఫరాకు వ్యాగన్లను పెంచుతున్నట్లు రైల్వేలు ప్రకటనలు చేస్తున్నాయి. బొగ్గు రవాణాకు దేశంలో చాలినంతగా వ్యాగన్లు, ఇతర రవాణా సదుపాయాలు లభ్యం కావటం లేదని ప్రకటనలు చేసిన కేంద్రం... విదేశీ బొగ్గును దిగుమతి చేసుకున్నాక... విద్యుత్ స్టేషన్ల వరకు ఓడరేవుల నుండి సరఫరా చేసేందుకు అవసరమైన సంఖ్యలో వ్యాగన్లు, ఇతర రవాణా సదుపాయాలు ఎలా లభిస్తాయన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వటం లేదు. దేశంలో బొగ్గు రవాణాకు విద్యుత్, బొగ్గు, రైల్వే, ఓడరేవుల మంత్రిత్వశాఖల మధ్య సమన్వయం కోసం కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం పార్లమెంటులోను, బయట ప్రకటనలు చేస్తున్నా ఆచరణలో బొగ్గుకొరతను నివారించటంలో, రవాణాకు తగిన ఏర్పాట్లు చేయటంలో విఫలమవుతున్నది.

ఒకపక్క విదేశీ బొగ్గును దిగుమతి చేసుకుని అత్యధికంగా థర్మల్ విద్యుత్ ఉత్పత్తి చేయాలన్న ఆదేశానికి విరుద్ధంగా, కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ థర్మల్ విద్యుత్ కేంద్రాలను క్రమేణా మూసివేయాలని వాటికి బదులు ఆర్ఇ విద్యుత్‌ను చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ, ప్రయివేటు విద్యుత్ ఉత్పత్తి సంస్థలను ఆదేశించింది. ఆ విధంగా థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు తమ ప్రాజెక్టుల విద్యుత్ ఉత్పత్తి సామార్థ్యాన్ని 2023-24లో 20శాతం, 2024-25లో 35శాతం, 2025-26లో 45శాతం మేరకు తాను నిర్దేశించిన లక్ష్యం ప్రకారం తగ్గించాలని ఆదేశించింది. అలా తగ్గించిన థర్మల్ విద్యుత్ సామర్థ్యం బదులు అందుకు సమానమైన సౌర, ఇతర ఆర్ఇ విద్యుత్ సామర్థ్యాన్ని చేర్చాలని ఆదేశించింది. దానివల్ల తలెత్తే పర్యవసానాలు ఎలా ఉంటాయనేది పట్టించుకోకుండా మోడీ ప్రభుత్వం గుడ్డెద్దు చేలో పడ్డట్లు వ్యవహరిస్తున్నది.

లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో నెలకొల్పే, విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న థర్మల్ విద్యుత్ స్టేషన్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించి, చివరకు మూసివేస్తే వాటిల్లే భారీ నష్టాలను ఎవరు, ఎలా భరించాలనేది మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టటం లేదు. థర్మల్ విద్యుత్ స్టేషన్ల ఉత్పత్తి సామర్థ్యానికి కేంద్రం నిర్దేశించిన విధంగా తగ్గించాలంటే అనేక సాంకేతిక సమస్యలు ఎదురవుతాయి. అనవసరంగా అధిక ఆర్ఇని కొనుగోలు చేయటం వల్ల ఇప్పటికే థర్మల్ విద్యుత్ స్టేషన్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని (ప్లాంట్‌లోడ్ ఫ్యాక్టర్-పిఎల్ఎఫ్) తగ్గించటం, పెంచటంలో ఇబ్బందులు, నష్టాలు ఎదురవుతున్నాయని ఇంజినీర్ల సంఘాల ప్రతినిధులు ఎపిఇఆర్‌సి బహిరంగ విచారణలలో వివరించారు. వీటిపై అధ్యయనం జరిపిస్తామని రెండేండ్ల క్రితం అప్పటి ఎపిఇపిడిసిఎల్ సిఎండి బహిరంగ విచారణలో ప్రకటించారు. కేంద్ర విద్యుత్ అథారిటీ (సిఇఎ) నియమించిన నిపుణుల కమిటీ ఆర్.ఇని గ్రిడ్‌లో చేర్చటంలో తలెత్తుతున్న సాంకేతిక, ఆర్థిక సమస్యలను, వాటిల్లే నష్టాలను వివరిస్తూ ఇచ్చిన నివేదికలోని అంశాలను రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థలు ఎపిఇఆర్‌సికి లిఖితపూర్వకంగా చేసిన నివేదనలలో పొందుపరిచాయి. 2020-21 సంవత్సరానికి ఇచ్చిన చార్జీల ఉత్తర్వులో కమిషన్ వాటిని పొందుపరిచింది. బొగ్గు ఆధారిత విద్యుత్ ప్రాజెక్టులతో డిస్కంలు చేసుకున్న దీర్ఘకాలిక పిపిఎలలోని షరతులు చట్టబద్ధంగా వర్తిస్తాయి. ఆ ప్రాజెక్టులు ఉత్పత్తిని తగ్గించాలని కేంద్రం ఆదేశం మేరకు డిస్కమ్‌లు స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఎస్ఎల్‌డిసి) ద్వారా ఆదేశిస్తే, ఆ మేరకు స్థిర చార్జీలను చెల్లించాలి. పిపిఎల గడువు ఉన్నంతవరకు వాటిని మూసివేయాలని ఆదేశించాలంటే, ఆ థర్మల్ ప్రాజెక్టులకు పిపిఎ గడువు ముగిసే వరకు సంవత్సరాలపాటు విద్యుత్‌ను పొందకుండానే డిస్కమ్‌లు స్థిర చార్జీలను చెల్లిస్తూ, ఆ భారాలను వినియోగదారులపై మోపాల్సి వస్తుంది. ఆర్.ఇ విద్యుత్ పీక్ డిమాండ్ తీర్చలేదు గనుక, దానికి అనుబంధంగా పంప్డ్ స్టోరేజ్ జలవిద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ వంటివి అభివృద్ధి చేయాలని నిర్ణయించి కేంద్రం అందుకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటించింది.

వాస్తవానికి రోజంతా ఉత్పత్తి అయ్యే థర్మల్ విద్యుత్‌కు ఆర్.ఇ విద్యుత్ అనుబంధంగా ఉండాలి. మోడీ ప్రభుత్వ వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్‌ను ఎక్స్చేంజ్‌ల ద్వారా యూనిట్‌కు రూ.50 వరకు అమ్ముకొనేందుకు అనుమతిస్తూ సిఇఆర్‌సి ఉత్తర్వు జారీ చేసింది. థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని తగ్గించిన కొద్దీ, విద్యుత్ కొరత పెరిగి, మార్కెట్‌లో విద్యుత్ చార్జీలు పెరుగుతాయని అనుభవం స్పష్టం చేస్తున్నది. ఈ మోడీ ప్రభుత్వ తలతిక్క విధానాలు విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని పెంచి, వినియోగదారులపై చార్జీల భారాన్ని, లేదా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీని లేదా రెండింటిని పెంచాల్సిన పరిస్థితికి దారితీస్తున్నాయి. విద్యుత్‌ను బ్యాటరీలో నిల్వ ఉంచి అవసరమైనప్పుడు వినియోగించుకోవటం చాలా ఖరీదైన వ్యవహారమని ప్రస్తుత పరిస్థితి నిర్ధారిస్తున్నది. విద్యుత్‌ను నిల్వ



ఉంచి, అవసరమైనప్పుడు వాడుకునేందుకు నిలకడగా చవకగా ఉండే బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ అభివృద్ధి చెందితే పరిస్థితి మెరుగవుతుంది. అలాంటి పరిస్థితిలో, థర్మల్ విద్యుత్ మిగులుగా ఉన్న సమయాల్లో దానిని కూడా బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ పద్ధతిలో వినియోగించుకునేందుకు వీలవుతుంది.

బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు 40-50 సంవత్సరాలపాటు పనిచేస్తాయి. ప్రతియేటా వాటికి విద్యుత్ కొనుగోలు చార్జీలలో భాగంగా అరుగుదల చార్జీల చెల్లింపుతో, పెట్టుబడి వ్యయానికి చేసిన అప్పులు, వడ్డీ చెల్లించటంతో, యేటేటా వాటికి డిస్కమ్‌లు చెల్లించాల్సిన స్థిరచార్జీలు తగ్గుతాయి. క్రమేణా ఉత్పత్తి సామర్థ్యం తగ్గిపోతున్న పాత థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులను నవీకరించి, ఆధునీకరించటం (ఆర్ అండ్ ఎం) ద్వారా వాటి పిఎల్ఎఫ్‌ను పెంచుతున్నారు. కొత్తగా నెలకొల్పే బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు

> వాస్తవానికి రోజంతా ఉత్పత్తి అయ్యే థర్మల్ విద్యుత్‌కు ఆర్.ఇ విద్యుత్ అనుబంధంగా ఉండాలి. మోడీ ప్రభుత్వ వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్‌ను ఎక్స్చేంజ్‌ల ద్వారా యూనిట్‌కు రూ.50 వరకు అమ్ముకొనేందుకు అనుమతిస్తూ సిఇఆర్‌సి ఉత్తర్వు జారీ చేసింది. థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని తగ్గించిన కొద్దీ, విద్యుత్ కొరత పెరిగి, మార్కెట్‌లో విద్యుత్ చార్జీలు పెరుగుతాయని అనుభవం స్పష్టం చేస్తున్నది. ఈ మోడీ ప్రభుత్వ తలతిక్క విధానాలు విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని పెంచి, వినియోగదారులపై చార్జీల భారాన్ని, లేదా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీని లేదా రెండింటిని పెంచాల్సిన పరిస్థితికి దారితీస్తున్నాయి.

గణనీయంగా ఖర్చైనా కాలుష్య నియంత్రణకు అవసరమైన సాంకేతిక ఏర్పాట్లకు వీలుంది. ప్రస్తుతమున్న, కొత్తగా నెలకొల్పే ప్రాజెక్టులకు అలాంటి ఏర్పాట్లు చేయాలని కూడా కేంద్రం ఆదేశిస్తున్నది.

కేంద్ర మంత్రులు, ప్రభుత్వం, విద్యుత్ సంస్థల, బొగ్గు కంపెనీల ఉన్నతాధికారులు అంతర్జాతీయ వేదికలలో, దేశంలో వివిధ సందర్భాలలో చేస్తున్న ప్రకటనలు బొగ్గుతో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కొనసాగాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. దేశ విద్యుత్ రంగానికి బొగ్గు వెన్నెముక. దేశంలో విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గుది కీలకమైన పాత్ర. ఇది 2040 సంవత్సరం వరకు, ఆ తరువాత కూడా కొనసాగుతుంది. దేశ ఇంధన అవసరాలలో బొగ్గు అంతర్భాగం. దేశంలో బొగ్గు నిక్షేపాలు సమృద్ధిగా ఉన్నాయి. అమెరికా, ఐరోపా యూనియన్ దేశాలు, బ్రిటన్ చారిత్ర కంగా పెద్ద కాలుష్య కారకాలుగా వున్నాయి. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య ఉద్గారాల విడుదల నియంత్రణకు అంతర్జాతీయ సహకారం అవసరం. అనేక దేశాలతో పోల్చితే దేశంలో తలసరి బొగ్గు వినియోగం చాలా తక్కువ. బొగ్గుతో ఉత్పత్తి చేసే థర్మల్ విద్యుత్ బదులు ఆర్.ఇని చేర్చటం అనేక సమస్యలతో కూడుకున్నది. ఇది క్రమేణా జరగాలి.

వచ్చే కొద్ది దశాబ్దాలలో బొగ్గు వినియోగాన్ని నిలిపి వేయటం సమస్యలకు దారితీస్తుంది. ఇవన్నీ అధికారికంగా వెలిబుచ్చిన అభిప్రాయాలే. ప్రజలపై భారాలను తగ్గించేందుకు, ప్రజావసరాలు తీర్చేందుకు అభివృద్ధి చెందుతున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కోవాలి. అధిక చార్జీలకు దీర్ఘకాలిక ప్రాతిపదికన ఆర్.ఇని కొనుగోలు చేసేందుకు మితిమీరి చేసుకున్న పిపిఎల ఫలితంగా... వినియోగదారులపై నివారించదగిన భారాలు కొనసాగుతున్నాయి. ఆర్.ఇని ప్రోత్సహించటం దశల వారీగా జాగ్రత్తగా జరగాలి. హెచ్చుతగ్గులకు లోనవుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు సాధ్యమైనంత వరకు మిగులు విద్యుత్ తక్కువగా ఉండే విధంగా వివిధ రకాల విద్యుత్ మిశ్రమంలో సాంకేతికంగా సాధ్యమైన మేరకు సమతూకం ఉండేలా సముచిత నిర్ణయాలు తీసుకోవాలి. సానుకూల, ప్రతికూల అంశాలను, లాభనష్టాలను బేరీజు వేసుకోవాలి. ఈ దిశలో పరిశోధన, అభివృద్ధికి తగిన ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలి.

తన్మయ ప్రకాష్

కులరహిత సమాజానికి, కులాంతర వివాహాలు ఆవశ్యకం

కుల, మత, జాతి, ప్రాంతాలకు అతీతంగా అందరూ సమానంగా ఉండే ఆధునిక సమాజాన్ని సృష్టించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కుల వ్యవస్థ, భారతీయ సమాజపు ముఖ్యమైన లక్షణంగానే మిగిలిఉంది. చారిత్రాత్మకంగా కొన్ని వృత్తులతో ముడిపడిన కులాలలో, కొన్ని కులాలు ఇతర కులాల కంటే ఉన్నతమైనవిగా పరిగణించబడి శ్రేణీగత వ్యవస్థలో ఏర్పాటు చేయబడినాయి. ఆ విధంగా ఇతర కులాల కంటే ఎక్కువ అధికారాలు కట్టబెట్టబడ్డాయి. ఇది తక్కువ కులాలకు చెందిన వారి పట్ల వివక్షతకు, అసమానతలకు దారి తీసింది కాబట్టి ఇలాంటి సామాజిక వర్గీకరణ వ్యవస్థ, అధికార సంబంధాలు భారతదేశంలో ఒక పెద్ద సమస్యగా ఉంటూ వస్తున్నాయి.

'కుల రహిత' సమాజ భావన

'కుల రహితుడు' అనే పదం కేవలం 'ఒక కులం లేని వ్యక్తిని' లేదా 'కులానికి దూరంగా ఉండే వ్యక్తిని' సూచిస్తుంది. అయినప్పటికీ ఒక సామాజిక భావనగా దానికి సంబంధించిన చిక్కులు, వ్యక్తీకరణలు చాలా లోతుగానే ఉంటాయి. 'కుల రహితం' అనే పదం సమాజంలో 'కులం లేకుండా ఉండే పరిస్థితిని' సూచిస్తుంది. కులంపై ఆధారపడే వివక్షత, అణచివేత లేనటువంటి సమాజ ఏర్పాటుకు ఇది (కుల రహితం) బహిరంగ మద్దతును ఇస్తుంది. పుట్టుక, వారసత్వంతో నిమిత్తం లేకుండా ప్రతీ ఒక్కరికీ సమాన అవకాశాలు సమకూర్చే, అందర్నీ కలుపుకొని పోయే సమాజాన్ని సృష్టించడం దీని లక్ష్యం. 'కుల రహిత' సమాజంలో భిన్నమైన నేపథ్యాలు గల ప్రజలను గౌరవంగా చూస్తారు, ఆదరిస్తారు. కుల ఆధారిత వివక్షత, పక్షపాతం లేకుండా ప్రజలంతా స్వేచ్ఛగా ఒకర్నొకరు కలుసుకోవడం, కలిసి పని చేసుకోవడం జరుగుతుంది. ఇలాంటి సమాజంలో కులం, సామాజిక హెూదాతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్య పరిరక్షణ, ఉద్యోగ అవకాశాలు పొందడానికి వీలుంటుంది. ఇలాంటి సమాజంలో వ్యక్తి యొక్క విలువ, విజయాలు ఆ వ్యక్తుల సామాజిక హెూదా కంటే కూడా వారి సామర్థ్యం, వ్యక్తిత్వం, కష్టపడి పనిచేసేతత్వంపై ఆధారపడి మాత్రమే నిర్ణయించబడతాయి. ఇలాంటి కుల రహిత సమాజ భావనను, సంఘ సంస్కర్తలతో పాటు అనేకమంది సాధించాలనే లక్ష్యంతో ఉన్నారు. అయినప్పటికీ వాస్తవం ఏమంటే కుల వ్యవస్థ వేల సంవత్సరాలనాటి మూలాలతో మన సమాజంలో బాగా పాతుకుపోయింది.

కుల రహితం అనేది అపోహ?

కులం, సంస్కృతీకరణ, సామాజిక వర్గీకరణల గురించి చాలా విస్తృతంగా రాసిన భారతీయ సామాజికవేత్త ఎం.ఎన్.శ్రీనివాస్ ఒక సామాజిక శాస్త్ర భావనగా 'కులరహితం' అనే పదాన్ని ప్రాచుర్యంలోకి తీసుకొని వచ్చాడు. చరిత్ర అంతటా పరిస్థితుల కనుగుణంగా ఉంటూ, మార్చబడిన ఒక సంక్లిష్టమైన సామాజిక నిర్మాణమే కులం అని శ్రీనివాస్ తన 'క్యాస్ట్ ఇన్ మోడర్న్ ఇండియా' అనే రచనలో వాదించాడు కానీ అది ఆధునిక భారతీయ సమాజంలో ఒక బలమైన శక్తిగా మిగిలి ఉంది. 'కులరహితం' అనే భావన భారతదేశం ఉన్న పరిస్థితుల్లో అదొక అపోహే అనేది శ్రీనివాస్ కీలక వాదనలలో ముఖ్యమైనది. కొంతమంది కులరహితంగా ఉంటాం లేదా కులరహిత సమాజానికి మేము అనుకూలంగా ఉన్నామని చెపుతున్నప్పటికీ వారు అనేక విధాలుగా ఇప్పటికీ కులం చేత ప్రభావితులవుతున్నారని ఆయన అన్నాడు.

ఉదాహరణకు, అనేక మీడియా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, కార్పొరేట్ సంస్థలు మొత్తం ఉన్నత కులాలకు చెందిన వారితో నిండిపోయాయి, ముఖ్యంగా ఉన్నత స్థానాలు. కుల రహితం అనే వాదనలు అనేకం ఉన్నప్పటికీ, ఉన్నత కులాలకు చెందిన యజమానులు తక్కువ కులాలకు చెందిన వారి కంటే కూడా వారి కులాలకు చెందిన వారినే నియమించుకోడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు.

కులం నైజం

కుల రహితం అనే భావన కుల వ్యవస్థ వివక్షాపూరితమైన ఆచారాలకు ప్రతిస్పందన. అయినప్పటికీ, ఉన్నత కులాలకు చెందిన వారు మాత్రమే తాము'కులరహితంగా' ఉన్నామని భావించుకునే అవకాశం ఉంటుండగా తక్కువ ప్రాధాన్యత గల తక్కువ కులాలకు చెందిన వారు వారి కుల అస్తిత్వాలకే పరిమితమవుతున్నారని భారతీయ సామాజికవేత్త సతీష్ దేశ్ పాండే "క్యాస్ట్ అండ్ క్యాస్ట్ లెస్ నెస్:టూవర్డ్స్ ఏ బయోగ్రఫీ ఆఫ్ ద జనరల్ కేటగిరీ" అనే తన వ్యాసంలో పేర్కొన్నాడు.

కులరహితం భావజాలం ఉన్నత కులాల విషయాలకు చాలా విజయవంతంగా గుర్తింపు ఇస్తుంది. వారి కుల అస్తిత్వాలను యాదృచ్ఛికమైనవిగా లేదా వారి వాదనలను అసంబద్ధమైనవిగా చూసేందుకు వీలు కల్పిస్తుంది. కానీ ఇది ఊహాజనితమైనదే, ఎందుకంటే వాస్తవానికి వారు వారి కుల అస్తిత్వాలను వదులుకోవాల్సిన అవసరం లేదు. వారు తమ కులాన్ని స్పష్టంగా తెలియజేయకుంటే వారు కులరహితులుగానే భావించబడతారు. అందువల్ల వారు కుల రహితంగా కనిపిస్తూనే వారి అధికారాన్ని, ప్రత్యేకతల్ని నిలబెట్టుకుంటారు. ఉన్నత కులాలకు చెందిన వారిలో వారి కులాలను సూచించే వారి పేర్లలో, వారు సృష్టించే కుల సంఘాలు, క్లబ్బుల ద్వారా వారి కులాలకు చెందిన వారిని మాత్రమే పెళ్ళి చేసుకోవాలని ఒత్తిడి చేయడంలో వారి కుల అహంకారాన్ని గమనించవచ్చు. కుల అస్తిత్వం, కుల అహంకారం ఒక వ్యక్తి పెంపకంలో, సామాజికీకరణలో చాలా లోతుగానే పాతుకొనిపోయి ఉండవచ్చు. అది వాళ్ళ చర్యలను, ఆలోచనలను ఎంతవరకు ప్రభావితం చేస్తాయో కూడా వారు గమనించకపోవచ్చు.

ఉన్నత కులాలకు చెందిన వ్యక్తులు వారి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక ప్రత్యేకతల కారణంగా మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను తరచుగా పొందుతున్నారు. ఇది, వారు సాధించిన విజయంలో సహాయపడిన కుల అస్తిత్వాన్ని దాచిపెడుతూనే, వారి కృషి, యోగ్యతల ద్వారా విజయం సాధించిన వ్యక్తులుగా చూసేందుకు అవకాశం కల్పిస్తుంది. మరొకవైపు తక్కువ కులాలకు చెందిన వ్యక్తులు విద్య, ఉపాధి అవకాశాలను పొందే క్రమంలో వారి కుల అస్తిత్వం కారణంగా తరచుగా వివక్షతను ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా అనేక సందర్భాల్లో వారి కుల అస్తిత్వం ఇతర గుర్తింపుల స్థానంలోకి వచ్చి చేరుతుంది. కాబట్టి ఎంతో కృషి చేసినప్పటికీ, సమాజం వారికి సమాన అవకాశాలు కల్పించలేక పోవచ్చు. ఇది, వారు తమ హక్కుల సాధన కోసం, సామాజిక, ఆర్థిక అవకాశాల కోసం కుల అస్తిత్వమే సాధనంగా దానిపై



ఆధారపడేట్లు వారిపై ఒత్తిడి తెస్తుంది. బీ.ఆర్.అంబేద్కర్ స్మారక ఉపన్యాసం చేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ ఇలా వ్యాఖ్యానించారు... "కులరహితం అనేది ఉన్నత కులాలకు చెందిన వారు మాత్రమే పొందగలిగే ఒక ప్రత్యేకమైన హక్కు, ఎందుకంటే వారి కులపరమైన ప్రత్యేక హక్కు ఇప్పటికే సామాజిక, రాజకీయ, ఆర్థిక పెట్టుబడిగా మారిపోయింది."

ఉన్నత కులాలలో కులరహిత వాదనలు, చారిత్రక అన్యాయాలను సరిచేసి, తక్కువ కులాలకు చెందిన వారికి సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంగల నిశ్చయాత్మకమైన కార్యాచరణ విధానాలను ప్రతిఘటించే ప్రయత్నాలుగా కనిపిస్తున్నాయి. ఉన్నత కులాలకు చెందిన వ్యక్తులు రిజర్వేషన్ విధానాలకు వ్యతిరేకంగా కుల రహిత సమాజం అవసరాన్ని నొక్కి చెపుతూ వాదిస్తారు. ఇది కొన్ని కులాలకు చెందిన వారిని ఏకీకృతమైన దేశ పౌరులుగా కాక వారి కుల అస్తిత్వంతో గుర్తించే విధంగా ప్రోత్సాహిస్తుంది. అది యోగ్యతాస్వామ్యానికి (మెరిటోక్రసీ) వ్యతిరేకంగా పనిచేస్తుందని వాదిస్తారు.

కుల రహితం గురించి వాదనలు చేస్తున్న క్రమంలో ఆధిపత్య కులాలకు చెందిన వ్యక్తులు ఇప్పటికీ సమాజంలో ఉన్న కుల ఆధారిత వివక్షత, అసమానతలను విస్మరిస్తున్నట్లు కనిపిస్తున్నారు. అనేకమంది తక్కువ కులాలకు చెందిన వ్యక్తులకు రిజర్వేషన్ విధానాలు ఒక మార్గం చూపుతూ విద్య, ఉపాధి అవకాశాలను సమకూర్చాయి. లేకుంటే వారు ఆ అవకాశాలు కలిగి ఉండేవారు కాదు. అందువలన కుల రహితం అనేది ఇప్పుడు కుల అధికారం, కులపరమైన ప్రత్యేక హక్కులకు ఒక కొత్త ముసుగుగా చూడాలి. అదే సమయంలో ఇది కుల ఆధారిత వివక్షతను ఎదుర్కొంటున్న వారి ఆకాంక్ష కూడా.

డాక్టర్ అంబేద్కర్ దార్శనికత

భారతీయ సమాజంలో కులం చాలా లోతుగా పాతుకొని పోయింది. దానిని పెకిలించి వేసేందుకు తగిన విధంగా ప్రయత్నించాల్సిన అవసరం ఉందని అంబేద్కర్ అన్నాడు. ఆయన చెప్పేదాని ప్రకారం కుల నిర్మూలనకు విద్య చాలా కీలకం. విద్య వ్యక్తులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అధికారాన్నిస్తుంది. ఆర్థిక స్వాతంత్ర్యం ద్వారా విద్య, వ్యక్తులు పేదరికం, అణచివేతల నుండి తప్పించుకునేందుకు సహాయపడుతుంది. ఇది వారి హక్కుల సాధన కోసం, ప్రజాస్వామిక ప్రక్రియలో వారి రాజకీయ ప్రాతినిధ్యానికి సహాయపడుతుంది. ఉనికిలో ఉన్న సామాజిక క్రమాన్ని సవాల్ చేయడానికి, కుల ఆధారిత వివక్షతను కొనసాగించడానికి ఏర్పాటు చేయబడిన అవరోధాలను బద్దలు కొట్టడంలో ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛ వారికి సహాయపడుతుంది.

> అంబేద్కర్ చెప్పేదాని ప్రకారం, కుల రహిత సమాజాన్ని సృష్టించడానికి కులాంతర వివాహాలు ఓ ముఖ్యమైన ముందడుగు. కులపరమైన ప్రత్యేక హక్కులను పునరుత్పత్తి చేయడానికి, ప్రస్తుతం ఉన్న సామాజిక క్రమాన్ని కొనసాగించడానికి వివాహం ఒక సాధనం అని ఆయన వాదించాడు. కులాంతర వివాహాలు కుల అవరోధాలను బద్దలు కొడతాయి. ఇలాంటి వివాహాల ద్వారా పుట్టిన వ్యక్తులు ఒకే కులంతో సంబంధాలు కలిగి ఉండరు, కుల స్వచ్ఛత సాంప్రదాయ భావనను వారు సవాల్ చేస్తారు. కులాంతర వివాహాలు, ఐక్యత, కులరహిత సమాజాన్ని సాధించడానికి అవసరమైన భాగస్వామ్య గుర్తింపును సృష్టించడానికి సహాయపడతాయని అంబేద్కర్ విశ్వసించాడు.

అంబేద్కర్ చెప్పేదాని ప్రకారం, కుల రహిత సమాజాన్ని సృష్టించడానికి కులాంతర వివాహాలు ఓ ముఖ్యమైన ముందడుగు. కులపరమైన ప్రత్యేక హక్కులను పునరుత్పత్తి చేయడానికి, ప్రస్తుతం ఉన్న సామాజిక క్రమాన్ని కొనసాగించడానికి వివాహం ఒక సాధనం అని ఆయన వాదించాడు. కులాంతర వివాహాలు కుల అవరోధాలను బద్దలు కొడతాయి. ఇలాంటి వివాహాల ద్వారా పుట్టిన వ్యక్తులు ఒకే కులంతో సంబంధాలు కలిగి ఉండరు, కుల స్వచ్ఛత సాంప్రదాయ భావనను వారు సవాల్ చేస్తారు. కులాంతర వివాహాలు, ఐక్యత, కులరహిత సమాజాన్ని సాధించ దానికి అవసరమైన భాగస్వామ్య గుర్తింపును సృష్టించడానికి సహాయపడతాయని అంబేద్కర్ విశ్వసించాడు.

("ద హిందూ" సౌజన్యంతో)
అనువాదం:బోడపట్ల రవీందర్, 9848412451

ఎంపిక సరికాకపోతే..?

పిల్లలు కౌమారంలోకి అడుగుపెట్టాక తెలిసీ తెలియక ఆకర్షణలకు లోనవుతుంటారు. ఒకవేళ వారు ఎంచుకున్న వ్యక్తులు హింసించే వారైతే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆ విషయాన్ని ఎవరితో చెప్పుకోవాలో తెలియక సతమతమవుతుంటారు. అలాంటప్పుడు తల్లిగా మనం ఏం చేయాలంటే..

- సమస్యను వారంతట వారే చెప్పే స్వేచ్ఛ వాళ్లకుండాలి. తమ ఇబ్బందిని చెప్పినా నిందించొద్దు. విషయాన్ని పూర్తిగా వినాలి. తప్పు చేశామని కుంగిపోయేలా చేయక తోడు నిలవాలి.



- ఈ సమయంలో వారు మన నుంచి ఓదార్పు కోరుకుంటారు. ఇలాంటప్పుడే మన ప్రేమనీ, భరోసాను అందించాలి. అప్పుడే వాళ్ల ఆ బంధం నుంచి బయటపడగలిగే ఆత్మవిశ్వాసాన్ని సంపాదించుకోగలరు. తాము ప్రేమిస్తున్న వ్యక్తి గురించి చెడుగా చెప్పకుండా పరిస్థితులు అర్థమయ్యేలా మాత్రమే చెప్పాలి. వాళ్లంతట వాళ్లే తెలుసుకున్నప్పుడే దాన్నుంచి బయటకు రాగలరు.
- అమ్మాయి ప్రేమించిన వ్యక్తి మంచివాడు కాకపోతే విడిపొమ్మని నేరుగా చెప్పకండి. బెదిరింపులు అసలే వద్దు. వారంతట వారే ఆ నిర్ణయం తీసుకోడానికి సిద్ధమైతేనే వాళ్లు దృఢంగా తయారవుతారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితి ఎదురైనా సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు.



(UNHRC)

అభద్రతలో జీవిస్తున్నాం...

ఢిల్లీ యూనివర్శిటీ నుండి 2022లో తస్మి జోహార్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసింది. భారతీయ విశ్వవిద్యాలయం నుండి అలా చేసిన మొదటి రోహింగ్యా మహిళ ఆమె. జీవితంలో ఎన్నో ఎదురుదెబ్బలు, బెదిరింపులను ఎదుర్కొంటూ ఆమె చేసిన ప్రయాణం మూడు దేశాలలో రెండు వేల కిలోమీటర్లకు పైగా విస్తరించింది. తన మార్గంలో ఐదు భాషలను ఎంచుకుంది. 25 ఏండ్ల వయసులో పట్టభద్రురాలైన ఆమె ఢిల్లీలోని కాళింది కుంజ్‌లోని శరణార్థి శిబిరంలోని ఇతర నివాసితుల పట్టుదలకు ఇప్పుడు ప్రతీకగా నిలిచింది. వారి అభిమానం ఏ స్థాయిలో ఉందంటే అక్కడి మహిళలు తమ అమ్మాయిలు ఆమెలా ఎదగాలనే ఆశతో ఆమె పేరునే పెట్టుకుంటున్నారు.

గ్రాడ్యుయేట్ చేయడానికి ఇంత సమయం ఎందుకు పట్టిందని జోహార్‌ను అడిగితే "నేను నా విద్యను రెండుసార్లు పునఃప్రారంభించవలసి వచ్చింది. అయితే నేను నేర్చుకున్న దానికి గొప్ప విలువ ఇస్తాను. నా కుటుంబం లెక్కలేనన్ని రోజులు ఆకలితో గడిపింది. నేను ఇక్కడికి చేరుకోవడానికి చిరిగిన బట్టలు, మురికి చెప్పులు ధరించి సంవత్సరాలు గడిపాం' అన్నారు. తాజా ప్రభుత్వ లెక్కల ప్రకారం భారతదేశంలో దాదాపు 21,000 మంది రోహింగ్యా ముస్లిం శరణార్థులు ఉన్నారు. మయన్మార్‌లో ఉంటున్న వారిపై ఆగస్టు 2017లో హింస చెలరేగడంతో వలసలు ప్రారంభించారు. సుమారు ఏడు లక్షల మంది రోహింగ్యాలు బంగ్లాదేశ్, భారతదేశం, థాయ్‌లాండ్, ఇండోనేషియా వంటి దేశాలలో ఆశ్రయం పొందవలసి వచ్చింది.

తిండికి ఇబ్బంది

జోహార్‌కు ముగ్గురు అన్నలు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. అన్నయ్యలు ఇండియాకి వెళ్ళిన వెంటనే పని ప్రారంభించారు. వారిలో పెద్దవాడు యునైటెడ్ నేషన్స్ హై కమీషనర్ ఫర్ రెఫ్యూజీస్ చొరవతో పని చేశాడు. వారే ఆమె ఆ దేశానికి వెళ్లడానికి, విద్యకు ఆర్థిక సహాయం చేశారు. జోహార్ తన కుటుంబం గురించి మాట్లాడుతూ "మేము భారతదేశానికి వచ్చినప్పుడు తీవ్రమైన ఒత్తిడితో మా నాన్న అనారోగ్యానికి గురయ్యారు. ఇప్పుడు మా ఇంటి దగ్గర చిన్న కిరాణా దుకాణం నడుపుతున్నాడు. మా పెద్దన్నయ్య యుఎన్‌లో వాలంటీర్‌గా పనిచేస్తున్నాడు. నా ఇద్దరు తమ్ముళ్లు ఇంకా చదువుకుంటున్నారు" అని చెప్పింది. పెద్ద కుటుంబం కావడంతో తిండికి వారు చాలా ఇబ్బందులు పడుతుండేవారు. విద్యను కొనసాగించడమైతే నిత్య సమస్యగా మారింది. "భారతదేశంలో నా పాఠశాల, కళాశాల విద్యకు నిధులు సమకూర్చడానికి నా దగ్గర తగినంత డబ్బు లేదు. శ్రేయోభిలాషులు నా చదువుకు డబ్బు సాయం చేయడమే కాదు, స్కాలర్‌షిప్‌లు పొందడంలో కూడా నాకు సహాయం చేశారు" అని జోహార్ అంటుంది.

పేరును దాచవలసి వచ్చింది

ఆమె తండ్రి అమానుల్లా జోహార్ 2005లో మయన్మార్‌ను విడిచిపెట్టి బంగ్లాదేశ్‌కు వెళ్లాలని నిర్ణయించుకోవడంతో జోహార్ ప్రయాణం మొదలైంది. అప్పుడు 3వ తరగతి చదువుతున్న ఆమె ఆ సమయంలో తన జీవితాన్ని గుర్తుచేసుకుంటూ "నేను బర్మా (మయన్మార్)లో నా రోహింగ్యా పేరును దాచవలసి వచ్చింది. అక్కడ మాకు నేర్చుకోవడానికి, ఎదగడానికి సమాన అవకాశాలు ఇవ్వలేదు. ఉదాహరణకు బౌద్ధ పిల్లలకు రోల్ నంబర్లు కేటాయించారు. మా కంటే ముందే వారికి పాఠశాలలో అడ్మిషన్లు ఇచ్చారు. మెరిట్ ర్యాంకులు వారికి మాత్రమే ఇచ్చేవారు. ఈ విధంగా మేము పాఠశాలలో వివక్షకు గురయ్యాము. మా నాన్నను అకస్మాత్తుగా నిర్బంధించారు" అని చెప్పింది.

కడు పేదరికంలో...

బంగ్లాదేశ్‌కు వెళ్లిన ఏడాది తర్వాత జోహార్ మళ్లీ పాఠశాలలో చేరింది. అయితే 1వ తరగతి నుండి మళ్లీ ప్రారంభించాల్సి వచ్చింది. "మయన్మార్‌లో నా ఏడాది ప్రాథమిక విద్యకు, బెంగాలీ మాట్లాడే బంగ్లాదేశ్‌లో ఎటువంటి ఉపయోగం లేదు. మా నాన్న దినసరి కూలీగా పనిచేస్తుండగా, మా అమ్మ ఇంటి అవసరాలు తీర్చుకునేది" అని ఆమె గుర్తుచేసుకుంది. ఎనిమిది మందితో కూడిన కుటుంబం కడు పేదరికంలో జీవిస్తుంది. అయినా పిల్లలు పాఠశాలకు వెళ్లడమే వారి ఏకైక సాంత్వన అని ఆమె చెప్పింది. బంగ్లాదేశ్‌లో తన కష్టాల గురించి ఆమె మాట్లాడుతూ "మా నాన్న పనికి వెళ్లలేని రోజులు చాలా ఉండేవి. మేము రోజుకు ఒక పూట మాత్రమే తినేవాళ్ళం. ఆర్థిక ఇబ్బందులతో సతమతమై మేము తరచుగా చదువు మానేయాలని అనుకున్నాం కానీ మా తల్లిదండ్రులు దానికి ఒప్పుకునేవారు కాదు" అని చెప్పింది.

హింసాత్మక జాతి ప్రక్షాళనతో...

బంగ్లాదేశంలో వారు ఎంతో కాలం ఉండలేకపోయారు. జూన్ 2012లో మయన్మార్‌లోని బౌద్ధులు రోహింగ్యా ముస్లింలపై హింసాత్మక జాతి ప్రక్షాళనను ప్రారంభించినప్పుడు దాని ప్రభావం బంగ్లాదేశ్‌లో కూడా కనిపించాయి. దీంతో జోహార్ 7వ తరగతి చదువుతున్నప్పుడు కుటుంబం మళ్లీ మారాల్సి వచ్చింది. ఈసారి కుటుంబం భారతదేశానికి చేరింది. హర్యానాలోని ఏ పాఠశాల కూడా శరణార్థ విద్యార్థులకు వసతి కల్పించడానికి సిద్ధంగా లేరు. వారు ఢిల్లీలో స్థిరపడాలని నిర్ణయించుకున్నారు.



స్కాలర్‌షిప్ సహాయంతో...

భారతదేశంలో కుటుంబానికి శరణార్థి కార్డు ఉంది. కానీ జోహార్ సాధారణ పాఠశాలలో అడ్మిషన్ పొందలేకపోయింది. దాంతో ఓపెన్ స్కూల్‌ని ఎంచుకోవలసి వచ్చింది. తన తోబుట్టువలతో పాటు యుఎన్ నిర్వహించే వర్క్‌షాప్‌లు, సెషన్‌లకు హాజరయ్యేది. భాష, కంప్యూటర్ నైపుణ్యాలను నేర్చుకోవడం కోసమే వారు నాలుగు సంవత్సరాలు గడిపారు. ఆమె నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా 2016లో 10వ తరగతి, 2018లో 12వ తరగతి పూర్తి చేసింది. శరణార్థి విద్యార్థుల కోసం ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జర్మన్ అకాడెమిక్ రెఫ్యూజీ ఇనిషియేటివ్ వారు ఇచ్చే శరణార్థి విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్ సహకారంతో ఆమె కళాశాలకు వెళ్ళింది.

ఐదు భాషల్లో...

జోహార్ ప్రయాణం ఐదు భాషల్లో కొనసాగింది. భారతదేశంలో హిందీ, ఇంగ్లీష్, బంగ్లాదేశ్‌లో బెంగాలీ, మయన్మార్‌లో రోహింగ్యాతో పాటు బర్మీస్ నేర్చుకుంది. అప్పటికి తన కమ్యూనిటీ నుంచి తనకు మద్దతు లభించలేదని జోహార్ అంటుంది. "నేను శిక్షణా కేంద్రానికి చేరుకోవడానికి, తిరిగి రావడానికి గంట ప్రయాణించాను. నన్ను ఇలా పంపించినందుకు మా ఇరుగుపొరుగు వారు మా అమ్మను తరుచూ తిట్టేవారు. అయినప్పటికీ అమ్మ నన్ను ఎప్పుడూ ఆపే ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు జోహార్ న్యాయవాద వృత్తిని కోరుకుంది. సబ్జెక్ట్‌లో అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ కోసం జామియా మిలియా ఇస్లామియాలో చేరింది. కానీ విశ్వవిద్యాలయం ప్రవేశం ఇవ్వలేదు. "2019లో నేను జామియాకు వచ్చాను. కానీ వారు నన్ను వేచి ఉండమని చెప్పారు. ఇంత దూరం వచ్చిన మొదటి రోహింగ్యాను కాబట్టి, విశ్వవిద్యాలయం దాని గురించి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు తెలియజేయవలసి ఉంటుందని నాకు సమాచారం అందింది" ఆమె అన్నది.

అంతర్జాతీయ స్వరం అవసరం...

న్యాయవాద వృత్తి ఎంపిక చేసుకున్నప్పుడు 22 ఏండ్ల వయసున్న జోహార్ యుడి నుండి రాజకీయ శాస్త్రంలో తన విద్యను పూర్తి చేయాలని నిర్ణయించుకుంది. కానీ ఇప్పుడు ఆమె బీఏ చేసి కెనడాలో న్యాయశాస్త్రాన్ని కొనసాగించాలని ఆలోచిస్తుంది. "నేను మాస్టర్స్‌ను అభ్యసించాలని కోరుకున్నాను. వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించే UNHCR-Duolingo సహకార ప్రోగ్రామ్ గురించి తెలుసుకుని దరఖాస్తు చేసుకున్నాను. ఇప్పుడు నేను కెనడాలోని విల్‌ఫ్రెడ్ లారియర్ విశ్వవిద్యాలయం నుండి అంగీకారం కోసం ఎదురు చూస్తున్నాను" అంటుంది ఆమె. అయితే స్కాలర్‌షిప్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు మాత్రమే కాబట్టి జోహార్ తన బ్యాచిలర్ డిగ్రీని పునరావృతం చేసి ఆ తర్వాత న్యాయశాస్త్రాన్ని కొనసాగిస్తుంది. తన ప్రజల కోసం వాదించడమే తన లక్ష్యమని అంటుంది. "నేను మైనారిటీల మానవ హక్కుల కోసం న్యాయవాదిగా మారాలనుకుంటున్నాను. ముఖ్యంగా రోహింగ్యా కమ్యూనిటీకి, వారి హక్కుల కోసం వాదించే అంతర్జాతీయ స్వరం చాలా అవసరం" అంటుంది జోహార్.

ఆందోళన చెందుతున్నాం

నాలుగేండ్లు గడిచినా యూనివర్శిటీ నుంచి జోహార్‌కు ఎలాంటి సమాచారం లేదు. భారత ప్రభుత్వం రోహింగ్యా వలసదారుల సమస్యను పదే పదే లేవనెత్తుతున్నప్పుడు ఆకలితో ఉన్న తమ జనాభా భారతదేశానికి ఎలా ప్రమాదకరంగా ఉంటారు అని జోహార్ ఆవేదన వ్యక్తం చేశారు. "నా ప్రజలకు రోజుకు రెండు భోజనాలకు సరిపడా ఆహారం, స్వచ్ఛమైన నీరు, సొంత ఇల్లు కూడా లేదు. భారత ప్రభుత్వం మా కోసం చేసిన ప్రతిదానికీ మేము రుణపడి ఉంటాము. అలాంటి మేము అదే దేశానికి ఎలా ముప్పుగా ఉంటాము? ఇప్పుడు కూడా భారత ప్రభుత్వం ఎప్పుడైనా మాపై విరుచుకుపడుతుందని ఆందోళన చెందుతున్నాము. మేము ఇప్పటికీ అభద్రతలోనే జీవిస్తున్నాము" అంటుంది ఆమె.

వ్యాక్సిన్లు ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. వివిధ దేశాలు, పలు రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టెస్టింగ్, ట్రేసింగ్, ట్రీటింగ్, వ్యాక్సినేషన్, అప్రాప్రియేట్ బిహేవియర్ వంటి ఐదంచెల వ్యూహాన్ని పక్కాగా అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు మాట్లాడుతూ కరోనా కట్టడిలో, వ్యాక్సినేషన్‌లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కరోనా పరిస్థితులు రాష్ట్రంలో పూర్తిగా అదుపులో ఉన్నాయనీ, ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందన్నారు. ప్రికాషనరీ డోసుల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉన్నట్టు చెప్పారు. అయితే కేంద్రం నుంచి రాష్ట్రానికి వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోవటంతో నిల్వలు లేకుండా పోయినట్టు చెప్పారు. దీంతో వ్యాక్సినేషన్ నిలిచిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి అవసరమైన వ్యాక్సిన్ డోసులను తక్షణం సరఫరా చేయాలని కోరారు. ఈ విషయంలో ఇప్పటికే కేంద్రానికి లేఖ రాసినట్టు గుర్తు చేశారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలు సైతం తమకు వ్యాక్సిన్ సరఫరా నిలిచిపోయిందనీ, దీంతో వ్యాక్సినేషన్ కార్యక్రమానికి అంతరాయం కలుగుతున్నట్టు కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయ మాట్లాడుతూ.. కావల్సిన వ్యాక్సిన్లు ఆయా రాష్ట్రాలు కొనుగోలు చేసుకోవచ్చని, బహిరంగా మార్కెట్‌లో పుష్కలంగా నిల్వలు ఉన్నాయని చెప్పారు. మరోవైపు రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా హైదరాబాద్ ఫార్మా సంస్థ బయోలాజికల్ సహకారంతో 15 లక్షల డోసులు సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యాక్సిన్ డోసులను సరఫరా చేసేందుకు ముందుకు వచ్చిన బయోలాజికల్ ఇఎండీ మహిమా ధాట్లకు ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు ధన్య వాదాలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలు తెలుగులో నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

హోం మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. తాజాగా విడుదల చేసిన సీఆర్‌పీఎఫ్ జాతీయ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో కేవలం హిందీ, ఇంగ్లీష్ మాధ్యమాల్లో మాత్రమే పరీక్ష ఉంటుందని స్పష్టం చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలని ఆ లేఖలో సూచించారు. సీఆర్‌పీఎఫ్ ఉద్యోగ సిబ్బంది నియామకం కోసం చేపడుతున్న పరీక్షను, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు గుర్తించబడిన అన్ని అధికారిక భాషల్లో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వివిధ ఉద్యోగాల కోసం అనేక పరీక్షలు నిర్వహించే బదులు, నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా కామన్ ఎలిజిబిటీ టెస్ట్ విధానంలో 12 అధికారిక భాషల్లో పరీక్ష నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే ఈ నిర్ణయం సంపూర్ణంగా అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా సీఆర్‌పీఎఫ్ సిబ్బంది నియామకం కోసం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో హిందీ, ఇంగ్లీష్ మాధ్యమాల్లోనే పరీక్ష అంటూ విధించిన పరిమితులను కేంద్ర మంత్రి అమిత్ షా దృష్టికి లేఖ ద్వారా కేటీఆర్ తీసుకుపోయారు. అనేక అధికారిక భాషలు కలిగిన భారత దేశంలో, కేవలం హిందీ వారికి మాత్రమే మాతృభాషలో పోటీ పరీక్షలు రాసే అవకాశం ఇవ్వడం దేశ రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. దేశంలో రాజ భాష అంటూ ఏదీ లేదని రాజ్యాంగం స్పష్టంగా చెప్పిన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వం ప్రాంతీయ భాషలను పట్టించుకోకుండా కేవలం హిందీ, ఆంగ్ల మాధ్యమాల్లో ఉద్యోగాల భర్తీ పరీక్షలు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. సమాన అవకాశాలు పొందేలా ఈ దేశ ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుని సీఆర్‌పీఎఫ్ నోటిఫికేషన్ కాలరాస్తుందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలన్నింటిని గుర్తించబడిన అన్ని అధికారిక ప్రాంతీయ భాషల్లోనూ నిర్వహించాలని తమ ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని గుర్తుచేశారు. ఇందుకు సంబంధించి 2020 నవంబర్ 18న కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్ లేఖ రాశారని గుర్తుచేశారు. ప్రాంతీయ భాషల్లో చదువుతున్న కోట్లాది మంది యువకులకు ఎలాంటి వివక్ష, అసమానతలు లేకుండా సమాన అవకాశాలు దక్కేలా సీఆర్‌పీఎఫ్ నోటిఫికేషన్‌కు సవరణ చేయాలని అమిత్ షాకు కేటీఆర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

మాట తప్పిన మోడీ

(మొదటిపేజీ తరువాయి)

సంస్థను కాదని వాటిని వేలం వేసి ప్రయివేటుకు అప్పగించేందుకు కేంద్ర గనుల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.

సింగరేణి వ్యాప్తంగా నేడు ఆందోళనలు

ప్రధాని మోడీ చేసిన పచ్చి అబద్ధాలను నిలదీస్తూ, సింగరేణి సంస్థ పరిరక్షణకు బీఆర్‌ఎస్, వామపక్షాలు, కార్మికలోకమంతా ఆందోళనకు సిద్ధమయ్యాయి. నేడు ప్రధాని హైదరాబాద్ పర్యటనలో భాగంగా సింగరేణి పరిధిలోని కార్మికులు, ప్రజలు పెద్దఎత్తున నిరసన పోరాటాలకు సంసిద్ధం కావాలని సీఐటీయూ, ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ సహా కార్మిక సంఘాలన్నీ పిలుపునిచ్చాయి. మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, రామగుండం ఏరియాల్లో మహా ధర్నాలు చేపడుతున్నట్టు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సీపీఐ(ఎం) నేత తమ్మినేని వీరభద్రం రాష్ట్ర వ్యాపిత నిరసనలకు పిలుపునిచ్చారు. గనుల కేటాయింపులో గుజరాత్ ప్రభుత్వానికి కల్పించిన వెసులుబాటు మాదిరిగానే తెలంగాణలోని సింగరేణి గనులకు కూడా అమలు చేయాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేంగర్ల మల్లయ్య డిమాండ్ చేశారు.

సింగరేణి బ్లాక్‌ల వేలం ఎప్పటి నుంచో...

గతంలో 2021 అక్టోబర్ 13న తెలంగాణలోని నాలుగు బ్లాక్‌లకు కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ వేలం నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో కొయ్యగూడెం బ్లాక్ -3ని ఆరో కోల్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీకి 2022 అక్టోబర్ 14న కేటాయించారు. అయితే, ఈ కేటాయింపును 2023 మార్చి 13న నిలిపివేశారు. 2021 డిసెంబర్ 16న, 2022 మార్చి 30న కూడా మళ్లీ అవే నాలుగు బ్లాక్‌లకు వేలం వేసేందుకు నోటిఫికేషన్లు ఇచ్చారు. అప్పుడు వేలానికి సరైన కోట్ ఎవరూ చేయకపోవడవంతో వేలం నిలిపివేశారు. తరువాత 2022 నవంబర్ 2న ఇచ్చిన నోటిఫికేషన్‌లో పెనగడప, కళ్యాణ్‌ఖని బ్లాక్-6, సత్తుపల్లి బ్లాక్-3, శ్రావణపల్లి గనులకు వేలానికి పిలవగా.. సత్తుపల్లి బ్లాక్ -3కి ఒక్కరే కోట్ చేశారు. అప్పుడూ వేలం నిలిచిపోయింది. తాజాగా గత నెల మార్చి 29న రెండు నోటిఫికేషన్లను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి విడుదల చేశారు. అందులో సత్తుపల్లి, శ్రావణపల్లి, పెనగడప బ్లాక్‌లు ఉన్నాయి. ఇప్పుడు దీనిపైనే రాష్ట్ర సర్కారు, వామపక్ష పార్టీలు, సింగరేణి కార్మికలోకం భగ్గుమంటోంది.

మోడీ కుట్రలను అడ్డుకుంటాం : సీఐటీయూ

ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్మికుల జీవితాలను కష్టాల్లోకి నెట్టివేసే ప్రధాని కుట్రలను అడ్డుకుంటామని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు తెలిపారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం ద్వారానే ప్రజల కష్టాలు తీరుతాయని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా అవిశ్రాంత ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

కేంద్రంపై జంగ్‌సైరన్
- కోరుకంటి చందర్- రామగుండం ఎమ్మెల్యే

సింగరేణి ప్రయివేటీకరణ కుట్రలపై.. కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై జంగ్ సైరన్ పూరించాం. శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 'మహాధర్నా' నిర్వహించనున్నాం. ఇందులో పెద్దఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలి.

నేడే హైదరాబాద్‌కు ప్రధాని

(మొదటిపేజీ తరువాయి)

సర్వీసులు ప్రారంభిస్తారు. మల్టీ-మోడల్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ (ఎంఎంటీఎస్) జంట నగర ప్రాంతంలోని ప్రయాణికులకు వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించనుంది. కొత్త రైలు సేవలు జంట నగరాల్లోని పలు కొత్త ప్రాంతాలకు ఈ సేవలను అందించడం వల్ల రోజువారీ ప్రయాణికులు, విద్యార్థులు, కార్యాలయానికి వెళ్లే వారికి అతి తక్కువ ఖర్చుతో ప్రయాణ సౌకర్యం కలగనుంది. రూ.1,410 కోట్ల నిధులతో చేపట్టిన సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ ప్రాజెక్టు దాదాపు రూ.85.24 కిలోమీటర్లు మేర పూర్తయ్యింది. ఈ ప్రాజెక్ట్‌లో తొమ్మిది ప్రధాన వంతెనలు, 152 చిన్న వంతెనలు, రహదారి వినియోగదారుల భద్రత, రైలు నిర్వహణ కోసం 17 లెవెల్ క్రాసింగ్ గేట్లను తొలగించారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడం వల్ల ప్యాసింజర్, ఫియట్ రైళ్ల రెండింటినీ ప్రవేశపెట్టే అవకాశం పెరుగుతుంది. ఈ ప్రాజెక్టు అవాంతరాల్లేని కనెక్టివిటీని అందిస్తుంది. రైళ్ల సగటు వేగాన్ని పెంచడంలో సహాయపడుతుంది. వాటితోపాటు రూ.720 కోట్ల నిధులతో చేపట్టనున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను చేపట్టనున్నారు. రాష్ట్రంలోని ప్రయాణికుల రాకపోకల పరంగా అతిపెద్ద రైల్వేస్టేషన్‌గా ఉన్న ఇది ప్రఖ్యాతిగాంచింది. దీన్ని ప్రపంచ స్థాయి సౌకర్యాలతో సుందరంగా విశిష్ట గుర్తింపు పొందేలా స్టేషన్ భవనంలో భారీ ఎత్తున మార్పులు చేపట్టనున్నారు. ఈ స్టేషన్‌లో విశాలమైన డబుల్-లెవల్ రూఫ్ ప్లాజాతోపాటు రిటైల్ షాపులు, ఫలహారశాలలు, వినోద సౌకర్యాలు, ప్రయాణికుల రాక/నిష్క్రమణలు వేర్వేరుగా, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ట్రావెలేటర్లు, మల్టీలెవల్ కార్ పార్కింగ్ వంటి ఎన్నో సౌకర్యాలను కల్పిస్తున్నారు. రైలు ఎక్కాల్సిన, దిగాల్సిన ప్రయాణికులకు అంతరాయం లేకుండా ఇతర రవాణా మార్గాలతో మల్టీమోడల్ కనెక్టివిటీని ఆధునీకరణ పనులు అందించనున్నాయి. ఈ విషయాలన్నింటినీ పేర్కొంటూ దక్షిణ మధ్య రైల్వే శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

ఇదేనా చట్టసభల పనితీరు ?

(మొదటిపేజీ తరువాయి)

18 గంటలు చర్చించింది. ఇందులో 16 గంటల పాటు సాధారణ బడ్జెట్ పైనే చర్చ సాగింది. ప్రస్తుత లోక్‌సభ బడ్జెట్ సమావేశాలలో సగటున 55 గంటల పాటు ఆర్థిక వ్యవహారాలపై సభ్యులు చర్చించారు. అయిదు మంత్రిత్వ శాఖలకు చెందిన రూ.11 లక్షల కోట్ల ఖర్చుకు సంబంధించిన పద్దులు లోక్‌సభ ముందుకు వచ్చినప్పటికీ ఏ ఒక్క దానిపైనా చర్చ జరగలేదు. అన్ని మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ప్రతిపాదిత రూ. 42 లక్షల కోట్ల వ్యయం పైన ఎలాంటి చర్చ జరగకుండానే ఆమోదం లభించింది. ఆశ్చర్యకరమైన విషయమేమంటే గడచిన ఏడు సంవత్సరాల కాలంలో సగటున 79 శాతం బడ్జెట్‌ను చర్చ జరపకుండానే ఆమోదించారు.

రాజ్యసభలో కొన్ని ఎంపిక చేసిన మంత్రిత్వ శాఖల పనితీరుపై చర్చించారు. బడ్జెట్ సమావేశాలలో రైల్వేలు, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, సహకారం, సాంస్కృతిక శాఖలు సహా ఏడు మంత్రిత్వ శాఖలపై ఎలాంటి చర్చ జరగలేదు.

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తెలిపే తీర్మానంపై మాత్రమే ఉభయసభల్లో చర్చించారు. దీనిపై రెండు సభలలోనూ 28 గంటల పాటు చర్చ సాగింది. 150 మంది సభ్యులు చర్చలో పాలుపంచుకున్నారు. సభా నిబంధనల ప్రకారం సభ్యులు ప్రజా ప్రాధాన్యత ఉన్న అంశాలపైన చర్చించవచ్చు. ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. అరగంట చర్చలు, స్వల్పకాలిక చర్చలు, వాయిదా తీర్మానాల ద్వారా సభ్యులు తమ హక్కులను ఉపయోగించుకోవచ్చు. అయితే 17వ లోక్‌సభ సమావేశాలలో ఇప్పటివరకూ 11 స్వల్పకాలిక చర్చలు, అరగంట వ్యవధి ఉండే చర్చ ఒకటి మాత్రమే జరిగాయి. బడ్జెట్ సమావేశాలలో అలాంటి చర్చ ఒక్కటీ జరగలేదు. రాజ్యసభలో 267వ నిబంధన కింద ప్రాధాన్యత కలిగిన అంశంపై చర్చించేందుకు చైర్‌పర్సన్ అనుమతితో ఇతర కార్యకలాపాలను సస్పెండ్ చేయవచ్చు. ప్రస్తుత సమావేశాలలో ఈ నిబంధన కింద సభ్యులు 150 నోటీసులకు పైగా ఇచ్చినప్పటికీ అవన్నీ తిరస్కరణకు గురయ్యాయి.

ప్రస్తుత లోక్‌సభ సమావేశాలలో ప్రశ్నోత్తరాల సమయానికి కేటాయించిన సమయం చాలా తక్కువ. నిర్ణీత సమయంలో లోక్‌సభలో 19 శాతం, రాజ్యసభలో 9 శాతం మాత్రమే ప్రశ్నోత్తరాలు సాగాయి. రెండు సభలలోనూ కేవలం ఏడు శాతం చొప్పున ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు లభించాయి. ఈ సమావేశాలలో ప్రయివేటు సభ్యుల బిల్లులేవీ సభ ముందుకు రాలేదు. రెండు సభల్లోనూ ఒక్కో ప్రయివేటు సభ్యుని తీర్మానాలపై మాత్రం చర్చించాయి. లోక్‌సభలో రైల్వేల సుందరీకరణ, ఆధునీకరణపై చర్చ జరగగా రాజ్యసభలో సచార్ కమిటీ నివేదికపై చర్చించారు.

17వ లోక్‌సభ సమావేశలు చివరి దశకు చేరుకున్నప్పటికీ సభకు ఇప్పటి వరకూ ఉప సభాపతి లేకపోవడం గమనార్హం. ఉప సభాపతి పదవికి ఎన్నిక నిర్వహించడంలో జరుగుతున్న జాప్యంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించిన సుప్రీంకోర్టు, ఫిబ్రవరిలో కేంద్రానికి నోటీసు జారీ చేసింది. అయినప్పటికీ ఎన్నిక జరగలేదు. గతంలో ఇలాంటి సందర్భం ఒక్కటి మాత్రమే వచ్చింది. 12వ లోక్‌సభ కాలంలో సభ 269 రోజులు జరగగా ఉప సభాపతిని ఎన్నికోవడానికి మూడు నెలల సమయం తీసుకున్నారు. పార్లమెంట్ జరిగిన తీరు సునిశితంగా గమనిస్తే..ప్రతిపక్షాలు వల్లే సభను నడిపించలేకపోతున్నామనే సీన్ క్రియేటే చేసి..మరోవైపు ప్రభుత్వానికి అవసరమైన బిల్లుల్ని మూజువాణి ఓటింగ్ ద్వారా ఆమోదించుకోవటం గమనార్హం.

కేంద్రానిది మోసమే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని మోడీ హైదరాబాద్ పర్యటనకు వ్యతిరేకంగా శనివారం చేపట్టబోయే రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరాకరిస్తున్నదని విమర్శించారు. వాటిని నిర్లక్ష్యం చేస్తూ, వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నదని తెలిపారు. సింగరేణి వంటి సంస్థలను పూర్తిగా ప్రయివేటీకరించడానికి పూనుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా సింగరేణిలో మరోసారి బొగ్గుగనుల వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రపన్నుతున్నదని తెలిపారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన, హార్టికల్చర్ విశ్వవిద్యాలయాలు, ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రం, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి విభజన చట్టంలో హామీల అమలు ఊసే ఎత్తడంలేదని విమర్శించారు. యూపీఏ హయాంలో మంజూరైన ఐటీఐఆర్‌ను రద్దుచేసిందని తెలిపారు. కృష్ణా నదీజలాల పంపిణీ పంచాయితీపై రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటుచేసి రెండు నదులను తన పరిధిలోకి కేంద్రం లాక్కుందని పేర్కొన్నారు. గిరిజన, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ శనివారం తెలంగాణకు రావడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్రం చర్య దుర్మార్గం

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రం... బొగ్గు బ్లాకులను ఎందుకు వేలానికి పెట్టిందంటూ మంత్రి ఈ సందర్భంగా ప్రశ్నించారు. వాటిని ఆ సంస్థకే ఎందుకు ఇవ్వటం లేదని నిలదీశారు. లాభాల్లో ఉన్న సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు యత్నించటం శోచనీయమని అన్నారు. గతంలో రామగుండంలో పర్యటించిన సందర్భంగా ప్రధాని మోడీ...ఆ సంస్థను ప్రయివేటీకరించబోమంటూ హామీనిచ్చారని గుర్తు చేశారు. ఆయన ఆ వాగ్దానాన్ని విస్మరించి, బొగ్గు బ్లాకుల వేలానికి తెర తీశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రి మోడీపై ఒత్తిడి తేవటం ద్వారా బొగ్గు బ్లాకుల వేలాన్ని ఆపాలని కోరారు. లేదంటే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎర్రబెల్లి హెచ్చరించారు.

భావస్వేచ్ఛపై నిఘా

(మొదటిపేజీ తరువాయి)

లేకుండానే ఈ విధమైన చర్యలకు దిగడంతో ప్రతిష్టను దిగజార్చుకున్నది. ఇలాంటి తరుణంలో ఏర్పాటయ్యే ఫ్యాక్ట్ చెకింగ్ టీం స్వతంత్రంగా పని చేస్తుందనడానికి నమ్మకం ఏమిటని సామాజిక కార్యకర్తలు, నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ఇది సోషల్ మీడియాలో స్వతంత్రంగా పని చేసే వ్యక్తులు, సంస్థల గొంతు నొక్కే చర్యగా వారు అభివర్ణించారు. అయితే రాబోయే ప్రభుత్వ సంస్థ కంటెంట్ నిజ నిర్ధారణ విషయంలో విశ్వసనీయ పద్ధతిలో పని చేస్తుందని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. ఇందులోని నిబంధనలు ఆర్టికల్ 19కింద ఉన్న హక్కుల్లోకి చొరబడవనీ, ఈ విషయంలో మీడియా, జర్నలిస్టులు ఆందోళన చెందకూడదని అన్నారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలోనే నిజ నిర్ధారణ యూనిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు.

సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభావాలను కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇదంతా సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమనీ, సెన్సార్‌షిప్‌కు సమానమని వివరించింది. మీడియా సంస్థలు, పత్రికా సంస్థలను సంప్రదించకుండానే ఐటీ మంత్రిత్వ శాఖ ఈ సవరణలను నోటిఫై చేయడం ఆశ్చర్యంగా ఉన్నదని పేర్కొన్నది. డిజిటల్ హక్కుల సంఘం "ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్" కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వంలోని ఏదైనా యూనిట్‌కు అలాంటి "ఏకపక్ష, విస్తృత అధికారాలు" కేటాయించడం సహజ న్యాయ సూత్రాలను దాటవేస్తుందని పేర్కొన్నది.

అనుమానాస్పద స్థితిలో యాచకురాలు మృతి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



అనుమానాస్పద స్థితిలో యాచకురాలు మృతి చెందిన సంఘటన పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పహడి షరీఫ్ దర్గా మెట్లపై గత 10 సంవత్సరాలుగా బిక్షటన చేసుకుంటూ జీవిస్తున్న సమీరా బేగం(60)అనే మహిళ ఈ నెల 6న అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. దర్గా పూజారి సయ్యద్ మైనోద్దిన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పంతం ఉపేందర్‌కు దళితరత్న, యువరత్న అవార్డులు

నవతెలంగాణ- సరూర్‌నగర్



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల సందర్భంగా సామాజిక రంగాలలో సేవలందించినందుకు గుర్తింపుగా దళితరత్న , యువరత్న అవార్డులను ఉత్సవాల వర్కింగ్ కమిటీ చైర్మెన్ మేడి పాపయ్య మాదిగ , జంగా శ్రీనివాస్ చేతుల మీదుగా పంతం ఉపేందర్ అందుకున్నారు. ఈ సందర్భంగా పంతం ఉపేందర్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి అవార్డులను అందచేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేం దుకు ఈ అవార్డులు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. పంతం ఉపేం దర్‌తో పాటు కొమ్ము మల్సూరు ,కొమ్ము గంగరాజు ,దేశపంగ్ నాగయ్య,దేశపంగ్ శేఖర్, ధర్మారపు అశోక్, వెంకన్న లు దళితరత్న, యువరత్న అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిడి నరసింహ ,ఏసోబు, సూర్య ప్రకాష్, రుక్కమ్మ, నల్ల నరసింహ, డి.నరసింహ ,వీరమల్ల వెంకన్న, సూరారపు జలంధర్, వీరబాబు పాల్గొన్నారు.

సొంతింటి కలను సాకారం చేసిన సీఎం కేసీఆర్

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- 428 ఇండ్ల పట్టాల పంపిణీ

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేయటానికి ఎంతో కషి చేస్తున్నదని రాష్ర మంత్రి పి.సబిత ఇంద్రారెడ్డి అన్నారు. 58,59 జీఓ ద్వారా మంజూరైన ఇండ్ల పట్టాలను శనివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పెద్దబావి లక్ష్మారెడ్డి గార్డెన్‌లో మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి అధ్యక్షతన మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో 58, 59 జీవోల ద్వార పేద కుటుంబాలకు ఇండ్ల పటాలను పంపిణీ చేసి వారికి ఎంతో చేయూత నివ్వడం జరుగుతుందన్నారు. 58 జీవో ద్వారా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పేదలకు 428 పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. పేద ప్రజలు ఎన్నో సంవత్సరాల కలను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని తెలిపారు. పేద కుటుంబానికి తన ఇంటికి సంబంధించిన పట్టాలు తన దగ్గర ఉన్నాయనే ధైర్యం వారికి ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తన ఇంటిపై రుణం తీసుకొని సమస్యలు పరిష్కరించుకునే విధంగా పట్టా ఎంతో ఉపయోగపడుతుందనే దీమా కలుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, ఆర్డీవో సూరజ్ కుమార్, బాలాపూర్ మండల తాసిల్దార్ జనార్దన్ రావు, ఫ్లోర్ లీడర్ సుర్ల గంటి అర్జున్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ యాతం పవన్ యాదవ్, కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, సుక్క శివకుమార్, ఏనుగు రామిరెడ్డి, ముత్యాల లలితా కష్ణ, లిక్కి మమతా కష్ణ రెడ్డి, బి.రోహిణి రమేష్, సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి, వివిధ పార్టీల కార్పొరేటర్లు , కోఆప్షన్ సభ్యులు గుండోజి రఘునందన్ చారి, ఎస్కే ఖలీల్ పాషా, బీఆర్ఎస్ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంక్ చైర్మెన్ మర్రి నరసింహారెడ్డి,నాయకులు తుఫాన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కోటగిరి జంగయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు పుట్టగల్ల సంతోష్ కుమార్, యువజన విభాగం ఉపాధ్యక్షులు ఆక్విల్, చిత్రం సాయి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.



'సీఎం సార్.. కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇప్పించండి'



- జీసీఎల్ఏ 475 ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన
- జిల్లా డీఐఈవో ఒడ్డెన్నకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఏప్రిల్ 1 నుంచి కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు వచ్చేలా ముఖ్యమంత్రి కేసీఆర్ చూడాలని తెలంగాణ ప్రభుత్వ కాలేజీల లెక్చరర్ల అసోసియేషన్(జీసీఎల్ఏ 475) విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కె.పి.శోభన్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ క్యాంప్ కస్తూర్బా జూనియర్ కాలేజీలో లంచ్ విరామ సమయంలో కాంట్రాక్ట్ అధ్యాపల క్రమబద్ధీకరణ జీవో వెంటనే విడుదల చేయాలని కోరుతూ మౌన ఆవేదనను తెలియజేశారు. క్రమబద్ధీకరణ జీవో కోసం రాష్ట్రంలోని 11,108 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం హైదరాబాద్ క్యాంప్ ఆఫీసర్ డీఐఈవో ఒడ్డెన్నకు వారు వినతి పత్రం అందజేశారు. అలాగే సీఎం కేసీఆర్‌కు మెయిల్ ద్వారా తమ ఆవేదనను చేరవేశారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.



భగాయత్‌లో దశలవారీగా అభివద్ధి పనులు



- ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్

దశలవారీగా రామంతపూర్ భగాయత్‌లో అభివద్ధి పనులు చేపడతామని మౌలిక వసతులకు పెద్దపీట వేస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం రామంతపూర్ భగాయత్‌లోని సాయి కృష్ణ కాలనీలో 9 లక్షల రూపాయలతో అండర్ డ్రయినేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి ప్రజా సంక్షేమ లక్ష్యంగా అభివద్ధి సంక్షేమ ధ్యేయంగా ముందు కెళ్తామని పేర్కొన్నారు కాంట్రాక్టర్స్ నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జలమం డలి అధికారులు జీఎం సంతోష్ కుమార్, డీజీఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్ పల్లె రవీందర్, బీజేపీ నాయకులు పడిగం నగేష్, ఇల్లిటం నరసింహారెడ్డి, అల్లాడి నిరంజన్ గౌడ్, పరి శ్రీనివాస్, అడ్వకేట్ కృష్ణయ్య, కంటే శ్యామ్, పర్వతాలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అత్యుత్తమ స్నేహితునిగా నిలువనున్న 'పేరెంట్ ట్రైబ్' బై సూపర్‌బాటమ్స్

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలో సుప్రసిద్ధ మామ్ అండ్ బేబీ కేర్ బ్రాండ్, సూపర్‌బాటమ్స్ ఫేస్‌బుక్ కమ్యూనిటీ - పేరెంట్ ట్రైబ్‌లో ఇప్పుడు 78వేల మందికి పైగా పేరెంట్స్ నమోదు చేసుకోవడం ద్వారా భారతదేశంలో ఫేస్‌బుక్‌పై పేరెంట్స్ (తల్లిదండ్రులు) కోసం పేరెంట్స్ చేత పేరెంట్స్ ప్రారంభించిన అతిపెద్ద కమ్యూనిటీగా నిలిచింది. పేరెంటింగ్ అనేది ఎప్పుడూ నల్లేరు మీద నడక కాదు. అందువల్ల మనకెప్పుడూ కూడా ఇతరుల సహాయం అవసరం పడుతుంది. సూపర్‌బాటమ్స్ ట్రైబ్ అనేది దేశవ్యాప్తంగా పేరెంట్స్‌కు మద్దతు యంత్రాంగంగా నిలుస్తుంది. ఇది తల్లిదండ్రులు ఒకరితో ఒకరు కనెక్ట్ కావడానికి సహాయపడటం తో పాటుగా తమ అనుభవాలను పంచుకోవడం, సలహాలను కోరడం, పేరెంటిం గ్‌కు సంబంధించి పలు అంశాల పట్ల మార్గనిర్దేశనం పొందడం చేయడంలో సహాయపడుతుంది. గత సంవత్సర కాలంలో ఈ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ గణనీ యంగా వృద్ధి చెందడంతో పాటుగా భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన పేరెంట్ గ్రూప్‌గా నిలిచింది.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



- ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ గౌడ్

నవతెలంగాణ- సరూర్‌నగర్

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ గౌడ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కొత్తపేటలోని ఓజోన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5 కే వాక్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి డీసీపీ సాయి శ్రీ గౌడ్, ఏసీపీ శ్రీధర్ రెడ్డి లు ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయి శ్రీ గౌడ్ మాట్లాడుతూ నడక అన్ని వయసుల ప్రజలలో శారీరక ధృఢత్వం, ఆరోగ్యకరమైన జీవన శైలికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మంచి వ్యాయామము, ఉన్నత చదువులతో యువత మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఓజోన్ హాస్పిటల్ డైరెక్టర్లు డా. ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, సీఓఓ డాక్టర్ కరుణాకర్ రెడ్డిలు మాట్లాడుతూ తమ సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు ఉత్తమమైన వైద్య సదుపాయాలు కలిగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి

- కార్పొరేటర్ దీపిక శేఖర్ రెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

లోవొల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న కాలనీ ప్రజల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కార్పొరేటర్ మాట్లాడుతూ.. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 5వ డివిజన్ వినాయక హిల్స్ ఫేస్ 2లో మంత్రి పి.సబిత ఇంద్రారెడ్డి సహకారంతో నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.అనంతరం స్థానిక కార్పొరేటర్ నూతన ట్రాన్స్‌ఫార్మర్ కు కాలనీ వాసులతో కలిసి పూజా కార్యక్రమాలు చేశారు. రానున్న వేసవి కాలంలో లోవోల్టేజ్ సమస్య లేకుండా ప్రత్యేకంగా నూతనంగా ట్రాన్సుర్మర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దిబ్రూఘర్ యోగా మహెూత్సవ్‌లో పాల్గొన్న వేలాది మంది ప్రజలు

నవతెలంగాణ - హైదరాబాద్

అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 75 రోజుల జ్ఞాపకార్థం జరుపుకునే 'యోగా మహెూత్సవ్' దిబ్రూఘర్ విశ్వవిద్యాలయ మైదానంలో కామన్ యోగా ప్రోటోకాల్ (సివైపి)ని అభ్యసిస్తూ గాలా ఈవెంట్‌లో వేలాది మంది చేరడంతో భారీ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, "దిబ్రూగఢ్ ఈ సహజమైన వాతావరణంలో ఈ అద్భుతమైన 'యోగా మహెూత్సవ్‌ను నిర్వహించడం ఎంతో సంతోషం, గర్వకారణం. యోగాను జీవన విధానంగా ప్రోత్సహించే మా ప్రయత్నం మన ఆరోగ్యాన్ని సుసంపన్నం చేయడమే కాకుండా ఆరోగ్యవంతమైన, స్వస్థ భారత్‌ను నిర్మించడంలో సానుకూలంగా దోహదపడుతుందన్నారు.

సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-హయత్‌నగర్

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఆవిర్భావకు సంబంధించిన కరపత్రం శుక్రవారం ఎల్‌బీ నగర్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫ్రంట్ కన్వీనర్ బొంగు ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ భావసారూప్య పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక న్యాయ వాదులు, సామాజిక ప్రజాస్వామ్యవాదులందరూ ఒక వేదిక పైకి వచ్చి సామాజిక తెలంగాణ ఫ్రంట్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ఫ్రంట్ కు చైర్మెన్‌గా ప్రొఫెసర్ మురళీ మనోహర్, కో చైర్మెన్‌గా రాజీనామా చేసిన ఐఏఎస్ ఆకునూరు మురళి ఉన్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చామకూర రాజు మాట్లాడుతూ సామాజిక తెలంగాణ కోసం మరో రాజకీయ పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. తెలంగాణలో సామాజిక ప్రజాస్వామ్యం చంపివేయబడిందని, ప్రజాస్వామ్యంకి విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రంట్ కోకన్వీనర్లు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, కె వి గౌడ్, తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఘోర శామ్సుందర్ గౌడ్, బీసీ జర్నలిస్టు పురం నాయకులు శ్యామ్ యాదవ్, రాకేష్, కుడుపూడి మహేష్, రాకేష్, అభిషేక్, నితీష్, తదితరులు పాల్గొన్నారు.



క్రమ శిక్షణకు, నాణ్యత విద్యకు నిలయం సత్య సాయి స్కూల్



- ఎమ్మెల్యే ఈటల రాజేందర్
- కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి : ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్

క్రమశిక్షణకు నాణ్యతకు ఉన్నత విద్యా నిలయంగా సత్య సాయి విద్యాసంస్థలు గొప్ప పేరు ప్రఖ్యాతలు సంపాదించాయని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. రామంతపూర్ లోని సత్యసాయి విద్యాలయంలో నిర్వహించిన 20వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్, బండారు శ్రీవాణీలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ నేటి బాలలకి మంచి విద్యను అందించడానికి ప్రయత్నిస్తున్న సత్యసాయి విద్యా సంస్థను అభినందించారు. ఈనాటి విద్యార్థులకు సజనాత్మకతను బయటికి తీసుకు రావడానికి అబకాస్ క్రీడ మరి, ఇంగ్లీష్ క్లాసెస్ ఏర్పాటు చేసిందన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారంటూ సత్య సాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ గడ్డం సాయికిరణ్‌ను అభినందించారు. ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం లో నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ సత్యసాయి విద్యాలయం అన్నారు. ఆటల పోటీల్లో, కరాటే , స్పోర్ట్స్, అన్ని రంగాల్లో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధిస్తున్నటువంటి ఏకైక విద్యాసంస్థ సత్య సాయి విద్యాసంస్థ అని చెప్పారు. అలాగే పేద మధ్యతరగతులకు అందుబాటులో ఉన్నటువంటి విద్యాసంస్థ ఇదేనని తెలిపారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు.



'స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి'

నవతెలంగాణ -సరూర్‌నగర్

యువత సమయం వృధా చేసుకోకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్కేపురం డివిజన్ పరిధిలో నూతన డిజిటల్స్ ప్రింటింగ్ ప్రెస్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా తమ సంస్థలో ఉద్యోగిగా బాధ్యతలు నిర్వహించి, నేడు స్వంతంగా డిజిటల్ ప్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటు చేసుకుంటున్న వనం రాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. వారిని అభినందించారు. ప్రింటింగ్ యంత్రానికి రూ. 51,000 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఉపధ్యక్షుడు నానవాల జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, కష్ణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్, శ్రావణ్, జహంగీర్, విష్ణవ్, అనుధీప్, సాయి, జగదీష్, వనం శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ల్యాంప్ చర్చిలో గుడ్ ఫ్రైడే ఈస్టర్ ఆరాధన మహెూత్సవం



నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని లిటిల్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని గుడ్ ఫ్రైడే ఈస్టర్ ఆరా ధన మహెూత్సవాలు ఏసుక్రీస్తు ప్రత్యేక ప్రార్థనల మధ్య వందలాదిమంది భక్తులతో నిర్వహించారు. ఈ ఆరాధన మహెూ త్సవాలకు ముఖ్య అతిథిగా డాక్టర్ కోన శౌరి బాబు పాల్గొని ఏసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలను, సిలువకు ముందు జరిగిన కార్యక్రమాలను వివరించారు. ఈస్టర్ కార్యక్రమం ఆదివారం 10 గంటలకు చర్చిలో ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంటకు ముగుస్తుందని పాస్టర్ తెలియజేశారు. సంఘ పాస్టర్ల సుదర్శన్ రావు, చర్చి కమిటీ చైర్మెన్ బాబురావు, వైస్ చైర్మెన్ జార్జ్ పుల్లర్, కోశాధికారి సురేష్ కుమార్, సెక్రెటరీ భాను కిరణ్, జనరల్ సెక్రెటరీ జాన్,విజయలక్ష్మి జార్జ్, ప్రసాద్, రఘురాం,కాంతా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఒత్తిడికి గురి కాకుండా ఎస్సై పరీక్ష రాయాలి'

నవతెలంగాణ- సరూర్‌నగర్



ఎస్సై మెయిన్స్ ఎగ్జామ్ రాస్తున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి గురు కాకుం డా పరీక్షలు రాయాలని ఫిజికల్ డైరెక్టర్ నందులాల్ నాయక్ సూచించారు. శుక్రవారం సరూర్‌నగర్ లో ఆయన మాట్లాడుతూ ఎస్సై పరీక్షకు విద్యార్థినీ, విద్యా ర్థులు కఠోర సాధన చేస్తూ ఈవెంట్స్, ప్రిలిమ్స్ దాటి మెయిన్స్ పరీక్షను రాస్తున్నార న్నారు మెయిన్స్ పరీక్ష మీ భవిష్యత్తుని నిర్ణయిస్తుంది కాబట్టి సమయాన్ని వృథా చేసుకోకుండా, తడబడకుండా, తొందరపడకుండా ప్రశాం తమైన వాతావరణంలో ఆలోచిస్తూ మీ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలి అని తెలిపారు. నందు ఆర్మీ తరపున పరీక్ష రాసే ప్రతీ విద్యార్థికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

ఘనంగా ప్రశాంత్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) జన్మదిన వేడుకలను ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మొగుళ్ల జీవన్ కుమార్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మొగుళ్ల వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. పూలదండలతో సత్కరించి, కేకు కట్టుచేసి,మిఠాయి లు పంచుతూ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రదాత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అని కొనియాడారు. ముమ్మందు పేదల సంక్షేమం కోసం ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి సాధికారతలో ముందుంటూ, రాజకీయంగా ఆయన మరింత ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.నిండు నూరేండ్లు ఇలాంటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. వేడుకల్లో ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) అభిమానులు, బీఆర్ ఎస్ నాయకులు ఉమాకాంత్ చారి, రాఘవేందర్ గౌడ్, ధను సాగర్, ఇమ్రాన్, నరేష్, క్రాంతి, అఖిల్, వినయ్, వంశీ, వెంకట్, అజయ్, శివ , కొండల్, మహేష్, ప్రవీణ్, శ్రీధర్, సాయి,శ్రీకాంత్ పాల్గొన్నారు.

'ది పల్లవి గ్రూప్' ఆధ్వర్యంలో ఆరోగ్యం పట్ల అవగాహన

- విజన్ టు యాక్షన్ పేరుతో వర్చువల్ కాన్ఫరెన్స్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ది పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్,కళాశాల ఆధ్వర్యంలో ఆరోగ్యం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగిందని ప్రొఫెసర్ అంజుం సినియా అన్నారు. గురువారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ డీబీఎస్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పద్మ జ్యోతి తురగ ఆధ్వర్యంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, ది పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, కళాశాల నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020- విజన్ టు యాక్షన్ పేరుతో వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు వివిధ వాటాదారులు హాజరయ్యారు. కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆరోగ్యం, సంరక్షణ 2020పై కార్యక్రమం నిర్వహించారు. ప్యానలిస్టులుగా పాలసీ ఫ్రేమ్‌వర్క్ నిపుణులు, విద్యావేత్తల శ్రేణిని ప్రదర్శించారు. అంతర్జాల ప్రత్యక్ష కార్యక్రమం జాతీయ విద్యా విధానం 2020 ఆరోగ్యం,సంరక్షణ అంశంపై విధాన నిర్దేతలు, నిర్వహణ,జాతీయ, అంతర్జాతీయ విద్యావేత్తల సమాధానాలను వినడానికి వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. భారతదేశంలో విద్య భవిష్యత్తును రూపొందించడంలో జాతీయ విద్యా విధానం 2020 ప్రాముఖ్యతను వివరించే డీబీఎస్ నాదర్‌గుల్ ప్రిన్సిపాల్ పద్మ జ్యోతి తురగ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అంజుమ్ సిబియా, డాక్టర్ సెంథిల్ కుమారన్, ప్రొఫెసర్ వి సత్యనారాయణ,డాక్టర్ ఎ.జగదీష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య సంరక్షణ, విద్య ప్రొఫెసర్ అంజుమ్ సిబియా సామాజిక-భావోద్వేగ అభ్యాసం ప్రాముఖ్యతను తెలిపారు. ప్రొఫెసర్ సిబియా ప్రకారం, పిల్లల మొత్తం అభివద్ధికి సామాజిక-భావోద్వేగ లక్ష్యాలను వివరించారు. విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని దీనితో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు మనోధైర్యం కల్గుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



దళిత రత్న అవార్డు అందుకున్న మధిర సత్యనారాయణ

నవతెలంగాణ-నాగోల్

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 2023 దళిత రత్న అవార్డును డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గురువారం నగరంలోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్ల గూడలో గల జీఎస్ఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంతీయ కార్యదర్శి మధిర సత్యనారాయణ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేసిన సామాజిక సేవల ను ప్రభుత్వం గుర్తించి దళిత రత్న బిరుదుతో సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీంతో నాకు మరిన్ని భాధ్యతలు పెరిగాయనిపేర్కొన్నారు. నగరంలో ఉన్న దళిత బస్తీలో నివసిస్తున్న దళితులు తమ పిల్లలను తప్పకుండా పాఠశాలలకు పంపించాలని అంబేద్కర్.. చదివించు, సాధించు, పోరాడు అనే నినాదాలను అనుసరించిన వాళ్లమౌతామని అన్నారు. తెలంగాణ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు మేడి పాపయ్య,ఆల్ ఇండియా జీఎస్ఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆదర్ల మహేష్, రమేష్ చౌగలే, సాయి,సుచిత తదితరులు పాల్గొన్నారు.

దళితుల పక్షపాతి తెలంగాణ సర్కారు



- బోడుప్పల్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

నవతెలంగాణ-బోడుప్పల్


బోడుప్పల్ దళితుల పాలిటా రాపోలు రాములు శనిలాగా దాపురించాడని, తోటి దళితుల అభివద్ధిని సహించలేకనే బోడుప్పల్ దళితుల అభివృద్ధి కోసం తన వంతుగా సహకారం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై,మంత్రి మల్లారెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడని బోడుప్పల్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మండి పడ్డారు. శుక్రవారం బోడుప్పల్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ బోడుప్పల్ దళితులకు చెందిన 336 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ కు తీసుకున్న తమ భూమిని అభివద్ధి చేయాలని దరఖాస్తు చేసుకున్నామని అన్నారు. దరఖాస్తుకు స్పందించిన సర్కారు ఆమోదం తెలిపేందుకు ముందుకు వచ్చిందని దానిని సహించలేని రాపోలు రాములు అతని అనుచరులు కుటిలా యత్నాలు మొదలు పెట్టి 60 మంది దళిత కుటుంబాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దళితుల పేరు చెప్పుకుని అందరినీ మోసం చేసిన ఘనత రాపోలు రాములుకే దక్కిందని అన్నారు. ల్యాండ్ పూలింగ్ కోసం తిరుగుతున్న అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులను అవహేళన చేస్తు మాట్లాడే రాపోలు రాములు గత ముప్పై సంవత్సరాల నుంచి ల్యాండ్ పూలింగ్ కోసం తిరిగి ఏం పని చేసిండని ఎదురు ప్రశ్నించారు.పెద్ద కంచె భూమి కోసం దళితులకు చెందిన విలువైన అనేక భూములను అమ్మించిన రాపోలు రాములు ఆస్తులు కూడా పెట్టుకున్న మాటా వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నిత్యం బద్ధ శత్రువులుగా ఉండే రాపోలు కిష్టయ్య, నత్తి మైసయ్యలతో ఏకమై పేద దళితుల పొట్టకొట్టే ప్రయత్నాలు మొదలు పెట్టాడని అన్నారు. అమాయకపు దళితులు ఎవ్వరూ రాపోలు రాములు మాటలు నమ్మడం లేదని తెలిపారు.ఇప్పటికైన తన నీచపు చేష్టలు మానుకుని దళితుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు మానుకుని పేదల సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చిన్నింగిల కుమార్,ప్రధాన కార్యదర్శి చీరాల జంగయ్య, నాయకులు మీసాల కష్ణ, కామగళ్ల నరసింహ,రాపోలు శంకరయ్య,నారాయణ,చంటి శ్రీనివాస్, రాపోలు ఉపేందర్,ఎర్రమైసిగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

బాదముల చక్కదనంతో మీ డైట్‌ను మెరుగుపరుచుకోండి

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7వ తేదీన అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం జరుపుతుంటారు. ఈ సంవత్సరం ఈ దినోత్సవ నేపథ్యంగా అందరికీ ఆరోగ్యంను తీసుకున్నారు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రజా ఆరోగ్యం మెరుగుపరిచేందుకు దృష్టి సారించింది. ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని మనం లక్ష్యంగా చేసుకున్న వేళ, ఆరగ్యవంతమైన ఆహారం ప్రాధాన్యతను గుర్తించాల్సి ఉంది. ఇది దీర్ఘకాలిక మరియు అంటువ్యాధులను నివారించడం, నిర్వహించడంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. బాదములను ఆరోగ్యవంతమైన ఆహారంగా గుర్తించారు. బాదములలో అత్యధిక ఫైబర్, ప్రొటీన్, ఆరోగ్యవంతమైన ఫ్యాట్స్, విటమిన్ ఈ, మెగ్నీషియం, పొటాషియం వంటివి ఆరోగ్యానికి అత్యంత కీలకం. దీనితో పాటుగా బాదములలో జింక్, రాగి, ఫోలేట్ మరియు ఐరన్ ఉన్నాయి. పలు అధ్యయనాలు వెల్లడించిన దాని ప్రకారం, బాదముల కారణంగా గుండె ఆరోగ్యం మెరుగుపరడటంతో పాటుగా కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, బ్లడ్ షుగర్ స్థాయి నిర్వహించబడటం, బరువు నియంత్రణలో ఉండటం జరుగుతుంది. ఈ ప్రయోజనాలే బాదములను ఆరోగ్యవంతమైన జీవనశైలి కోరుకునే వారికి అత్యద్భుతమైన ఎంపికగా నిలిపాయి.

'నేడు బహిరంగసభను విజయవంతం చేయాలి'



నవతెలంగాణ-జవహర్‌నగర్

పేదలకు ఇండ్ల స్థలాలు, డబ్బుల్ బెడ్రూమ్స్, ఇంటి స్థలం ఉన్న పేదోడికి ఇండ్లు నిర్మించుకోవడానికి రూ. 6 లక్షల ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ శనివారం కీసర లో జరుగు సి.పి.ఐ, బి.కె.ఎంయు బహిరంగసభను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మేడ్చల్,మల్కాజిగిరి. జిల్లా కార్యదర్శి టి.శంకర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ బహిరంగసభకు కు సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే.చాడ వెంకట రెడ్డి, వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ బాలమల్లేష్, వ్యకాస జాతీయ కార్యవర్గ సభ్యులు టి. వెంకట రాములు, రాష్ట్ర అధ్యక్షులు కె. కాంతయ్య, మేడ్చల్,మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి.డి.జి సాయిలుగౌడ్, సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శులు దామోదర్ రెడ్డి, ఉమ మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘల నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నవతెలంగాణ
మల్కాజిగిరి
శనివారం 08 ఏప్రిల్ 2023

టీడీపీ జిల్లా కార్యాలయంలో అభ్యర్థుల కోలాహలం

నవతెలంగాణ- సిటీబ్యూరో



టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల ప్రకారం హైదరాబాద్ జిల్లా పరిధిలోగల సికింద్రాబాద్ పార్లమెంటు, హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల నుంచి నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకున్న అభ్యర్థుల నుండి బయోడేటాలను పార్టీ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా పరిశీలించి రాష్ట్ర అధ్యక్షులకు, రాష్ట్ర కార్యాలయానికి పంపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, పెద్దోజు రవీంద్రా చారి, జోగింధర్ సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు నిలయంగా తెలంగాణ

- కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ రాష్ట్రం క్రీడలకు, క్రీడాకారులకు నిలయంగా నిలుస్తుందని, క్రీడలతోనే చిన్నారుల భవిష్యత్తు ఆధార పడి ఉందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, అంతర్జాతీయస్థాయిలో రాణించి గొప్ప పేరుప్రఖ్యాతలు సంపాదించాలన్నారు. రణ్వీర్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు బ్లాక్ బెల్టుల్లో ప్రావీణ్యం సాధించిన వారికి శుక్రవారం మంత్రి సమక్షంలో బెల్టులు ప్రదానం చేశారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నదని, గత ప్రభుత్వాలలో క్రీడా మైదానాలే కరవయ్యేవని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతీ పల్లెకు, పట్టణానికి ఆట స్థలాలు ఇచ్చారని అన్నారు. అనంతరం రణ్వీర్ తైక్వాండో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నిహారికగౌడ్, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు రమేషాచారి, బూడిద వెంకటేష్, రణవీర్ తైక్వాండో మాస్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

కార్పొరేషన్‌లోని బీజేఆర్ నగర్ కు చెందిన ధనూష్ అనారోగ్యానికి గురై సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 35వేల చెక్కును మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి మెట్టు ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

అరుంధతినగర్‌కు నేడు మంత్రి మల్లారెడ్డి రాక

కార్పొరేషన్‌లోని అరుంధతినగర్‌కు శనివారం మంత్రి మల్లారెడ్డి రానున్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ 16వ డివిజన్ ఇంచార్జీ సత్యం మాట్లాడుతూ.. అరుంధతినగర్ బస్తీ దవాఖానా, పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు మంత్రి వస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

జవహర్‌నగర్ అభివృద్ధే లక్ష్యం

- మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ అభివృద్ధే లక్ష్యంగా సీసీ రోడ్లతో అద్దంలా కార్పొరేషన్ మారుతుందని, ప్రతి డివిజన్‌ను సుందరవనంగా తీర్చిదిద్దుతున్నామని మేయర్ మేకల కావ్య తెలిపారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని 15వ డివిజన్ శాంతి నగర్‌లో రూ. 10లక్షల సొంత నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జవహర్ నగర్‌లో ప్రగతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, అభివృద్ధి పనుల్లో రాజీపడేది లేదన్నారు. ఎక్కడ చూసినా భూగర్భ డ్రయినేజీ, సీసీ రోడ్డు పనులు ఉద్యమంలా సాగుతున్నాయని, మంత్రి మల్లారెడ్డి సహకారంతో కార్పొరేషన్ రోల్ మెడల్ గా నిలుస్తుందని చెప్పారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్, డివిజన్ అధ్యక్షుడు నాగభూషణం, నాయకులు మతిన్, స్వప్న కాలనీవాసులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్త నిరసనలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మల్కాజిగిరి

తెలంగాణకు వివిధ సందర్భాల్లో ప్రధాని నరేంద్రమోడీ చేసిన వాగ్దానాలు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తూ, నిర్లక్ష్యం చేస్తూ, వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నదని సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి ముస్తాల కృపా సాగర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సింగరేణి లాంటి సంస్థలను పూర్తిగా ప్రయివేటీకరించడానికి బీజేపీ ప్రభుత్వం పూనుకుంటున్నదన్నారు. తాజాగా సింగరేణిలో మరోసారి బొగ్గుగనుల వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా ప్రయివేటు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రపన్నుతున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 8న ప్రధానమంత్రి తెలంగాణకు రాకను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని కోరారు. ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

మరో ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రానుంది

- కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నంది కంటి శ్రీధర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మరో ఆరు నెలల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానుందని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు నంది కంటి శ్రీధర్ దీమా వ్యక్తం చేశారు. మల్కాజిగిరి డివిజన్‌లోని ఓల్డ్ నేరేడ్‌మెట్ రామ్ మందిర్ నుంచి ప్రారంభమైన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం నంది కంటి శ్రీధర్ ఇంటింటికి తిరుగుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ, పేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్ గౌడ్, బి.బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఎస్సీ సెల్ చైర్మెన్, సానాది శంకర్, సీనియర్ నాయకులు సిరిగిరి నర్సింగరావు, మీడియా కన్వీనర్ గుత్తి రామచందర్, జీవన్ రెడ్డి, కే.రాములు, ఎండీ అలీ, గఫూర్, సురేష్ యాదవ్, రాజేష్ గౌడ్, విట్టల్, ఉమేష్ సింగ్, సంతోష్ ముదిరాజ్, వంశీ ముదిరాజ్, మహేందర్ గౌడ్, నరహరి గౌడ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి ఐక్య కార్యచరణ కమిటీ సమావేశం



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లో రెడ్డి మేడ్చల్ ఐకేసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెడ్డి ఐక్య కార్య చరణ కమిటీ జిల్లా ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 23న కీసర లోని కేబీఆర్ కన్వెన్షన్‌లో జరపాలని కమిటీ నిర్ణయించింది. అలాగే 8న (నేడు) సిద్దిపేటలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి రెడ్డి బంధువులు అందరూ హాజరుకావాలని విన్నవించారు. ఈ సమావేశంలో పైళ్ల హరినాథ్ రెడ్డి, తుమ్మల మధుకర్ రెడ్డి, బొజ్జ రాఘవరెడ్డి, పిసరి మల్లారెడ్డి, పడమటి వెంకట్రెడ్డి, తుపల్లి కష్టారెడ్డి, కంకణాల రామచంద్రారెడ్డి, పల్లెర్ల రాజిరెడ్డి, తునికి మహిపాల్ రెడ్డి, వర్ల ఆనంద రెడ్డి, కంచర్ల రవీందర్ రెడ్డి, బి మోహన్ రెడ్డి, సుంకు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ తొలిదశ ఉద్యమ నాయకుడు నాగిల్ల బాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ దంపతులు.

నవతెలంగాణ-కాప్రా



కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం : సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కాప్రా



హాథ్-సే-హాథ్ జోడో యాత్రలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమీక్ష సమావేశానికి ఇన్‌చార్జిగా ఎర్ర శేఖర్ విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం బి - బ్లాక్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యం లో పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారానికి చేరువలో ఉందని పార్టీ నాయకులు, కార్యకర్తలు చేయవలసిందల్లా కాంగ్రెస్ నాడు ప్రజలకు చేసిన మేలును మరోసారి గుర్తు చేస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నెరవేరుస్తామంటున్న హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, అధికార పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టడమే అన్నారు. ఇందుకోసం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను రేవంత్ రెడ్డి హాథ్-సే-హాథ్ జోడో యాత్రను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

శ్రీ శారదా దేవి శిశు విహార్ హై స్కూల్ సైన్స్ ఫెయిర్‌లో కార్పొరేటర్

నవతెలంగాణ-బేగంపేట్

బన్సీలాల్ పేట్ న్యూ బోయగూడా లో ఉన్న శ్రీ శారదా దేవి శిశు విహార్ హై స్కూల్‌లో శుక్రవారం సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్‌ను ఎల్.కే.జి నుంచి 9వ తరగతి వరకు అదే స్కూల్లో చదువుకునే విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ కుర్మా హేమలత లక్ష్మీపతి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులు న్యూ టెక్నాలజీతో ఏర్పాటు చేసినటువంటి వివిధ రకాల ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు చలాకీగా ముద్దు ముద్దు మాటలతో వారు చేసిన ప్రాజెక్టులను ఆమెతోపాటు తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా వివరించారు. కార్పొరేట్ హేమలత మాట్లాడుతూ శ్రీ సరదా దేవి శిశువిహార్ హై స్కూల్‌లో చదువుకుంటున్న ప్రతీ విద్యార్థికి యాజమాన్యం వారు వివరించే విధానం కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఉందన్నారు. విద్యాబోధన కమర్షియల్ వైపు కాకుండా ఈ ప్రాంతంలో బీద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉండే ప్రాంతం కాబట్టి శ్రీ శారదా దేవి శిశువిహార్ స్కూల్ అందరికీ ఆసరాగా నిలిచిందని చెప్పారు. విద్యా బోధనతో పాటు పిల్లలకు అర్థమయ్యే విధంగా ఆటపాటలతో చదువులు చెప్పడం ఈ విద్యా సంస్థ ప్రత్యేకత అని అన్నారు. రెండు రోజులు జరిగే ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ సోమ సుందరం, డైరెక్టర్ భువనేశ్వరి చేతుల మీదుగా షీల్డ్‌లను సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారదా దేవి శిశు విహార్ ఉపాధ్యాయురాలు అరుణ, ఫర్హానా, గాయత్రి, తులసి, తస్లీన్, నాజియా బేగం, రాజేశ్వరి, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.



నేడు పరీక్షా కేంద్రాలకు త్వరగా చేరుకోవాలి

- ప్రధాని పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

నవతెలంగాణ- సిటీబ్యూరో

హైదరాబాద్‌లో శనివారం ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షల విధించారు. ఈ నేపథ్యంలో పదో తరగతి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ప్రత్యామ్నాయ మార్గాల్లో త్వరగా చేరకోవాలని అధికారులు సూచించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నాయి. ప్రధానంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో రోడ్ల మూసి వేత, ట్రాఫిక్ మళ్లింపుతో మిగితా మార్గాలపై సైతం ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా మోనప్ప జంక్షన్, గ్రీన్ ల్యాండ్స్, ప్రకాశ్ నగర్, రసూల్‌పుర సీటీవో, ప్లాజా, ఎస్‌బీహెచ్, వైఎంసీఏ, సెయింట్ జాన్ రోటరీ, సంగీత్ ఎక్స్‌రోడ్, ఆలుగడ్డ బావి, చిలకలగూడ జంక్షన్, ఎంజీ రోడ్డు, ఆర్పీ రోడ్డు, ఎస్పీ రోడ్డులో ట్రాఫిక్ అంక్షలు కారణంగా ఈ మార్గాల్లో కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని పోలీసులు సూచిస్తున్నారు. ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు తమ పిల్లలు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చే విధంగా ప్రయాణానికి సంబంధించి ప్రణాళిక వేసుకోవాలి

విద్యార్థులు గంట ముందుగా సెంటర్లకు చేరుకోవాలి : హైదరాబాద్ డీఈవో ఆర్. రోహిణి



నగరంలో శనివారం ట్రాఫిక్ అంక్షల అమలు కారణంగా పదో తరగతి విద్యార్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రయత్నించాలని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధి కారిణి రోహిణి విజ్ఞప్తి చేశారు. ప్రధాని పర్యటనతో ఉదయం పలు చోట్ల రోడ్ల మూసివేత, ట్రాఫిక్ మళ్లీం పుతో పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఆలస్యం అయ్యే అవకాశం ఉందన్నారు. ముందస్తు ప్రణాళికతో గంట ముందు ప్రత్యామ్నాయ మార్గాల్లో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష ముగిసిన తర్వాత కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లోనే సుర క్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మధురానగర్ కాలనీలో సీసీ రోడ్లు వేయాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బొల్లారం డివిజన్‌లోని మధురానగర్ కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు శుక్రవారం డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు రాజ్ జితేంద్రనాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యంగా కాలనీలో రోడ్లు అధ్వానంగా ఉన్నందున వాటి స్థానంలో కొత్త సీసీ రోడ్లు వేయాలని కోరారు. ఇంకా కాలనీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను కూడా కార్పొరేటర్‌కు వివరించినట్టు తెలిపారు. గతంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు ఈ సమస్యలను వివరిస్తూ వినతిపత్రాన్ని అందించినట్టు తెలిపారు. కార్పొరేటర్ స్పందిస్తూ తప్పకుండా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, సుధాకర్, శ్యామ్‌సుందర్, పురుషోత్తంరెడ్డి, మధు, గోపాల్‌రెడ్డి, యాదవ్ రెడ్డి, మధు, కృష్ణారెడ్డి, వెంకటేశ్ గౌడ్, శాంతన్, ఇస్సాక్, అక్రం తదితరులు ఉన్నారు.



స్వచ్ఛ భారత్

నవతెలంగాణ-కాప్రా

యువమోర్చ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఉప్పల్ అసెంబ్లీ మీర్‌పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్‌లో యువమోర్చ ఆధ్వర్యంలో సేవా సామాజిక న్యాయ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , బాబు జగజీవన్ రావు విగ్రహాల దగ్గర స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. దళిత వాడా లో యువమోర్చ నాయకులు శ్రీధర్ ఇంట్లో సహపంక్తి భోజనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా యువమోర్చ జిల్లా అధ్యక్షులు చల్లా ప్రభాకర్, బీజేపీ స్థానిక నాయకులు, కేంద్రం ఫిల్మ్ సెన్సర్ బోర్డు మెంబర్ రమేష్, యువమోర్చ రాష్ట్ర ప్రోటాకల్ సెల్ కన్వీనర్ సందీప్ యాదవ్, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు సూర్య ప్రకాష్, యువమోర్చ రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ డివిజన్ అధ్యక్షులు దేవేందర్, స్థానిక యువమోర్చ నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF DATE OF BIRTH

I, Nakka Rajya Lakshmi is legally wedded spouse of service JC No.442346Y, Rank: Nb/Sub Name Nakka Nemiligundam of 6Madras R/o.H.No.12-80/A/1, Nehru Nagar Colony, Serilingampally, Hyderabad-500019, Telangana, have changed my date birth from 03-05-1988 to 23-10-1988 due to document correction vide affidavit signed by Advocate & Notary G.V.Rami Reddy on 03-04-2023.

IN THE COURT OF THE HON'BL II SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DIST AT : MALKAJGIRI
O.S.NO 113 OF 2023

BETWEEN
Manuka Pushpa and others ....Plaintiffs
AND
The Thasildar, Uppal mandal
And others ......Defendants
To
All Concern

Please take notice that the above suit is filed for Declaration of Legal Heirs against Defendants and the same is Posted on 24-04-2023 at 10.30 am for your appearance. You may appear either in person or through an advocate before the said court and said date, failing which the matter shall be decided on merits.

//by court order //
J.Veera Brahma chary
Advocate
R/o H.No 2-3-512/134/c/
Amberpet, Hyderabad
Ph.No 9949909761

SUBSTITUTE SERVICE OF NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT HUZURABAD
I.P.NO: 12 OF 2016

Between:
Domakuntla Raju ...Petitioner
AND
Madishetti Srikanth and others ...Respondents
To,
R1) Madishetti Srikanth, S/o: Srinivas, Age: 41 years, Occ: Software Engineer, R/o: H. No.1-53/4, Street No.5, Suryanagar Colony, Uppal, Hyderabad

Whereas the petitioner Domakuntla Raju filed petition vide I.P.NO. 12 OF 2016, before the Hon'ble Senior Civil Judge Huzurabad. In the said petition several times the petitioner paid process to serve notices on you but you respondent No.1 is intentionally avoiding to take the notices. Therefore, on the application of the petitioner the substitute service of notices ordered by the Hon'ble Court. The said petition is posted to 17-04-2023 for your appearance and counter if any. Therefore, you (R1) is here by directed to appear before the Hon'ble Court on 17-04-2023 at 10.30 am in person or through advocate without fail, if you failed to appear on 17-04-2023 before the Hon'ble Senior Civil Judge Court at Huzurabad, the matter will be decide in you absence as per law.

(BY ORDER OF THE COURT)
J. RAMAKRISHNA
Advocate, Huzurabad
Counsel for petitioner

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT; AT: HYDERABAD
O S NO. 2515 OF 2021

Between:-
Union Bank of India, Kamalapuri Colony Branch,Srinagar colony, Hyderabad – 500 073. ... PLAINTIFF
AND
Mr. Bodasingi Visvanadham .....DEFENDANT
1. Mr. Bodasingi Visvanadham, S/o Mr. B. Tarakeswar Rao,R/o H. No.8-1-338-3-D-6, S V Nagar, Road No.7, Film Nagar, Hyderabad . .....DEFENDANT

Please take notice that the Plaintiff has filed the above suit against you for recovery of amount Rs. 8,39,584.69 Ps,and the same is coming for your appearance on 17.04.2023 You are hereby directed to appear before the Court either in person or through Advocate on 17.04.2023 at 10.30 A.M., failing which the matter will be decided in your absence.

//BY ORDER OF COURT//
K V L NARASIMHA RAO,
Advocate
H NO 1-6-169, G-2, Sri Seshkamal Arcade
Phanigiri Colony, Chaitanyapuri,
Dilsukh Nagar,Hyderabad. –

తెలంగాణ జైళ్ల శాఖ భేష్

- తిపుర హైకోర్టు చీఫ్ జస్టిస్ అమర్నాథ్ గౌడ్
- చర్లపల్లి కేంద్ర కారాగారం సందర్శన

నవతెలంగాణ-కాప్రా



తెలంగాణ జైళ్లశాఖలో చేపడుతున్న ఖైదీల సంక్షేమాభివృద్ధి ఫలాలు దేశవ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందాయని తిపుర రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అండ్ ఎగ్జిక్యూటీవ్ చైర్మెన్, తిప్రుర స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ టి. అమర్నాథ్ గౌడ్ అన్నారు. శుక్రవారం చర్లపల్లిలోని కేంద్ర కారాగారం, ఖైదీల వ్యవసాయ క్షేత్రంను త్రిపుర హైకోర్టు చీఫ్ జస్టిస్ టి. అమర్ నాథ్, త్రిపుర హైకోర్టు లీగల్ సర్వీస్ కమిటీ చైర్మెన్ ఎ. లోథ్, త్రిపుర స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ డి.ఎం. జ మాతియా, తిపుర జైళ్లశాఖ ఐజీ అదితి మజుంబర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెషన్ జడ్జి సురేష్, న్యాయ మూర్తి రాధిక లు ముఖ్య అతిథులుగా విచ్చేసి తెలంగాణ జైళ్ల శాఖ ఐజీ వై. రాజేష్, వరంగల్ రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీనివాస్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జైళ్ల సందర్శన త్రిపుర జైళ్ల శాఖ అభివద్ధి ప్రమాణాలు పెంచడంలో తోడ్పడుతుందని ఆశిస్తున్నామన్నారు. త్రిపుర జైళ్లశాఖలోను తెలంగాణలో చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఖైదీలలో సత్ప్రవర్తనయే పరమావధిగా చేపడుతున్న అభివృద్ధిని అభినందించారు.

విచ్చేసిన అతిథిలకు ఖైదీల వ్యవసాయక్షేత్రం పర్యవేక్షణాధికారి కళాసాగర్ పవర్‌పాయింట్ ద్వారా జైల్లో చేపడుతున్న ఖైదీల సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి అవకాశాలను క్షుణ్ణంగా తెలిపారు. చేపల పెంపకం, కోళ్ల పెంపకం, పశువుల డైరీ, తదితర పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పన, రుణ సదుపాయ సౌకర్యం వివరించారు. తర్వాత జైలు ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం చర్లపల్లి కేంద్ర కారాగారం సందర్శించి జైల్లోని ములాఖాత్, వృత్తి విద్య, పరిశ్రమలు, ఖైదీలకు కల్పించే సౌకర్యాలను సవివరంగా పర్యవేక్షణాధికారి సంతోష్ కుమార్ రాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చంచల్‌గూడ జైలు పర్యవేక్షణా ధికారి శివ కుమార్, ఉప పర్యవేక్షనా ధికారులు చింతల దశరథం, కృష్ణమూర్తి, శశికాంత్, జైలర్లు సాయిసరేష్, ఆనందరావు, పరుశురామ్, నె హ్రూ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశమంతటా బీజేపీ వ్యతిరేక పవనాలు

- సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ దామోదర్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

దేశమంతటా బిజెపి వ్యతిరేక పవనాలు వేగంగా వీస్తున్నాయని, రోజురోజుకూ బీజేపీ సీట్లు తగ్గుతున్నాయని, కర్నాటక ఎన్నికల్లో కూడా బిజెపికి సీట్లు తగ్గుతాయని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి తెలిపారు. మోడీ అవినీతి, అదానీ,అంబానీలతో ఉన్న అనుబంధం, క్విడ్ ప్రోకో అంశాలపై 2024లో కొత్తగా ఏర్పడే ప్రభుత్వ విచారణలో బహిర్గతమవుతాయని, అప్పుడు మోడీ జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. ఏప్రిల్ 14 నుంచి మే 14 వరకు దేశ వ్యాప్తంగా 'బిజెపి కో హటావో, దేశ్ కో బచావో ' నినాదంతో 'ఇంటింటికీ సీపీఐ చేపట్టే పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి సీపీఐ గోడ పత్రికను ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో శుక్రవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీని గద్దె దించే క్రమంలోనే తమ యాత్ర కొనసాగుతుందని, బీఆర్ ఎస్ ప్రభుత్వ తప్పులను కూడా ఎండగడుతామని స్పష్టం చేశారు. ఈడీ లాంటి దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తే ఆ ఉచ్చు ప్రధాని మోడీ మేడకే చుట్టుకుంటుందని, రాబోయే 2024లో మోడీకి అదే గతి పడుతుందన్నారు. బ్యాంకులను ఎగ్గొట్టి పారిపోయే వారు సంతోషంగా ఉంటున్నారని, ఈ అంశాన్ని ప్రశ్నించిన వారిపైన మాత్రం కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. మోడీకి చిత్తశుద్ధి ఉంటే బ్యాంకులను ఎగ్గొట్టిన వారి ఆస్తులను జప్తు చేయాలని, వారి వద్ద ఉన్న ధనం, అలాగే దేశంలోని మొత్తం నల్లధనంపై ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, కె. ధర్మేంద్ర.. ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి పి. రామ్ నారాయణ, సీపీఐ ఉప్పల్ మండల కార్యవర్గ సభ్యులు జీ. లక్ష్మీ నారాయణ, నర్సింహ,బొడ్డుపల్లి కష్ణ,సాంబశివరావు, సుగుణ, భిక్షపతి, నర్సింగ్ రావు, మిరియాల సాయిలు, కపాకర్, సాయిలు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL- MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O.S.NO. 116 OF 2023

Between:
N. Venkateswarlu & another ...Plaintiffs
N. Padmavathi & others .....Defendants
To
All concerned ......Defendant No.3

NOTICE

That the above named Plaintiffs filed the above suit for declaration to declare them as legal heirs and successors of deceased Narsimla Srinivas s/o Late Narsimla Narsimha, who died intestate on 14-10-2022 by leaving the Plaintiffs as his legal heirs and successors to succeed estate in respect of Schedule 'A' to 'E' Properties against you and others and the same is posted on 24-04-2023 for objections. If any person or persons is/are having any objections he/she/they may appear before the Hon'ble Principal Senior Civil Judge, Medchal-Malkajgiri at Malkajgiri on 24-04-2023 at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law in your absence.

SCHEDULE'A' PROPERTY

All that piece and parcel of Plot No.42, in Sy.No.12/A and Sub-Division No.12/AA/2, admeasuring 222 sq. yards or 185.59 sq. meters, situated at Parvathapur village and Grampanchayath, Ghatkesar Mandal, Medchal- Malkajgiri District, Telangana State and bounded by: NORTH: Plot No.43, SOUTH : Plot No.41, EAST: Plot No.48, WEST: 28' wide Road

SCHEDULE B' PROPERTY

All that piece and parcel of Residential Flat No.21 in 1st Floor of B-Block in Wing-A of Srinivaa Heights, admeasuring a total area of 1578 sq. feets (inclusive of 1314 sq. feets built up area common and usable area of 263 sq. feets together with undivided share of land admeasuring 66.52 sq. yards out of 16819 sq. yards or Ac.3-19 guntas which is a part of total land admeasuring 26499 sq. yards or Ac.5-19 guntas, in Sy.No.57 and 58 in Block No.20, at Adarsh Nagar, Uppala Kalasa village, Uppal Mandal and Municipality, Medchal-Malkajgiri District, Telangana State and bounded by: NORTH: Open to Sky, SOUTH : Corridor EAST: Corridor & Open to Sky, WEST: Open to Sky

SCHEDULE 'C PROPERTY

All that piece and parcel of Open Plot No.1493 of HMDA Layout, admeasuring area 600 sq. yards or equivalent to 501.67 sq. meters, with dimensions of 90'.0x60'.0, in Sy.No.1 to 40, 282 to 368, 369(P), 370 to 373,374(P), 375 to 387, 395 to 401, 454, 456 to 459, 505(P), 510 to 564, situated at Uppal Bagayath village, Uppal Mandal, under GHMC Uppal Circle-2, Medchal- Malkajgiri District Telangana State and bounded by: NORTH: Plot No.1494 SOUTH: Plot No.1492, EAST: Plot No.1496, WEST: 60' wide Road

SCHEDULE 'D' PROPERTY

All that piece and parcel of Plot No.769, in Sy.No.117, admeasuring 400 sq. yards or 334.44 sq. meters, situated at Torrur village, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State and bounded by: NORTH: Plot No.768, SOUTH: Plot No.770, EAST : Plot No.776, WEST: 40' wide Road

SCHEDULE 'E' PROPERTY

All that piece and parcel of Plot No.770, in Sy.No.117, admeasuring 400sq. yards or 334.44 sq. meters, situated at Torrur village, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State and bounded by: NORTH: PlotNo.769, SOUTH : Plot No.771 EAST: Plot No.775, WEST:40' wide Road

(BY ORDER OF THE COURT)
(M. SHIVA SHANKER)
(N. NARESH KUMAR)
(CH. BAL REDDY)
Advocates, Plot No.5, Tulja Bhavni Colony, Hastinapuram, Hyderabad
Counsel for the Plaintiffs
Phone No.9440725458

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM II ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
MVOP. NO. 882 OF 2022

Between :
Jatavath Ratan Rep by his next friend and wife Jatavath Hasya ......Petitioner
And
Kavati Venkataiah and others ... Respondents
To,
3. A. Hanmanthu S/o A Durgaiah
Aged about: 54 years, Occ: Driver of Lorry bearing No. TS 11 UB 0708
R/o H.No. 17-2-1071, Madannapet, Saidabad Hyderabad-500059 .... R3

Please take Notice that the above named Petitioner filed above OP against you and other for Compensation, Praying that the Hon'ble Court for grant of compensation in favor of the petitioner. The Hon'be Court posted the above case on 10/04/2023 at 10:30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s. P. CHANDRA MOULI
SMT. ARUNDATHI
Advocates,
H.NO. 8-1-58/5, BANGARU ENCLAVE, JYOTHINAGAR, KARMANGHAT, HYDERABAD

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDSESSAL COMMISSION 3 HYDERABAD: NAMPALLY
IA 55/2023
EA 42/2021
CC 32/2018

BETWEEN
SMT.Rekha Ghanshyam Algam .... Petitioner/Complainant
M/S Aakriti Developers and builders
&
M/S S.R.Dwellings pvt Ltd ... Respondent/Opp party
To
M/S S.R.Dwellings India pvt Ltd Rep by its partner Mr S. RAMESH S/O MALLIAH R/O H.NO 4/40/1,Buddanagar, Peerzadiguda, Medchal District - 502403

NOTICE

Please take Notice that the Complainant has filed the above EA 42/2021 CC 32/2018 against you under Consumer protection act seeking to punish you for NON-COMPLIANCE of the District Consumer Commission Order.

Where as in the said application, notices sent to you through process of the court and through R.P.A. D could not be served up on you as the same were returned unserved.

Therefore as per orders of the Hon'ble Court, this notice is published, the said application stands posted on 20/04/2023 for your appearance at the above court at 10.30 A.M. and in case you do not appear either in person or through an Advocate the petition will be heard and decided in your absence setting your Exparte

By order of the court
M.A.Madhu Mathi
Advocate
H/No 1/5/157/1 , Surya Nagar Colony
Old Alwal , Secunderbad - 5000010.

'డాక్టర్ కందాల శోభారాణి యాది' పోస్టర్ ఆవిష్కరణ

ఓయూ : కాకతీయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కందాల శోభారాణి మరణం ప్రజా హక్కుల ఉద్యమాలకు తీరని లోటని పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ అన్నారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట శోభారాణి యాది సభ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పీడిత ప్రజల పోరాట హక్కుల గొంతుకగా పని చేసిందన్నారు. ప్రజాస్వామిక తెలంగాణతోనే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నినదించి విద్యార్థుల్లో చైతన్యాన్ని రగిలించిన పోరాట శీలి శోభారాణి అని కొనియాడారు. ఆదివాసీలకు నిర్వాసితులను చేస్తున్న పోలవరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ సాగిన ఉద్యమంలో ఆమె పోషించిన పాత్రను గుర్తు చేశారు. మహిళా అణిచివేతపై ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని పేర్కొన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న శోభారాణి యాది సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రొఫెసర్ హరగో పాల్, కేయూ వీసీ తాటికొండ రమేష్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, ప్రొ.కోదండరాం, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి హాజరు కానున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్వీఎస్.కోట ఆనంద్, సీనియర్ జర్నలిస్ట్ రాజేంద్రప్రసాద్, ఓయూ విద్యార్థులు శివ, శ్రీరాం, శ్రీనాథ్, అనిల్, దేవి సాయి ప్రసాద్, సూరజ్ కుమార్ పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరివారు



నవతెలంగాణ-బంజారాహిల్స్

అంబేద్కర్ అందరివారనీ, బహుజనుల ప్రయోజనం కోసం ప్రయత్నించిన ఆయనను కొందరి వారిగా చేయకూడదని వంచిత్ బహుజన్ అగాడి పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 14న ప్రారంభిస్తున్న సందర్భంగా అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్‌ను ఆహ్వానించడం పట్ల వారు అభినందనలు తెలిపారు. కానీ అంబేద్కర్‌ని కొందరి వారుగా చేయకూడదని దేశంలోని బహుజనుల అభివృద్ధిని ఆశించి రాజ్యాంగాన్ని నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వంచిత్ బహుజన్ అగడీ కో-ఆర్డినేటర్ వి.ఆనంద్, బండి విజయ్, సత్యవతి, మల్లయ్య, దర్శన్ గౌడ్, ఎస్.ప్రకాష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

- పెద్ద సంఖ్యలో తరలి రావాలి
- ఉత్సహంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోనే అతి పెద్ద 125 అడుగులతో హైదరాబాద్‌లో నిర్మించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఈ నెల 14వ తేదీన బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. నగరంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు ఎంతో ఉత్సహంగా జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మంత్రి తలసాని అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశం గర్వపడే విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన గొప్ప మానవతావాది సీఎం కేసీఆర్ అని ప్రశంసించారు. 14వ తేదీన అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరిస్తారని చెప్పారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మీ మీ నియోజకవర్గాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం విగ్రహావిష్కరణకు 15 నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు నగరవ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతున్నాయనీ, ఈ సమ్మేళనాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని చెప్పారు. నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో డివిజన్‌ల వారీగా సమ్మేళనాలు జరుగుతున్నాయనీ, మిగిలిన డివిజన్లలో ఈ నెల 25వ తేదీలోగా పూర్తి చేస్తామని చెప్పారు. ప్రధానంగా ఈ ఆత్మీయ సమ్మేళనంలో 2014 కంటే ముందు, తర్వాత జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కూలాంకుషంగా చర్చ జరిగిందన్నారు. నగర బీఆర్ఎస్ ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ సిటీలో అద్భుతమైన రీతిలో ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతున్నాయన్నారు. డివిజన్ల వారీగా జరిగిన అభివృద్ధిపై సమీక్ష జరిపామని తెలిపారు. ఈ సమావేశంలో హోంమంత్రి మహమూద్ అలీ, జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, కార్పొరేషన్ చైర్మెన్‌లు గజ్జెల నగేష్, విప్లవ్ కుమార్, రావుల శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ప్రసన్న, వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు ఆనంద్ గౌడ్, ప్రేమ్ సింగ్ రాథోడ్, ఆజం, సలాఉద్దీన్ లోధి, శ్యాంసుందర్ రెడ్డి, రాంరెడ్డి, శోభన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీసీల హక్కులపై పార్లమెంటులో బిల్లుపై మోడీ వైఖరి తెలపాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో బీసీ బిల్లు కులగనన బీసీల హక్కులపై అధికారికంగా వైఖరి తెలపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కాచిగూడ అభినందన్ హోటల్లో జాతీయ బీసీ సంక్షేమం కన్వీనర్ గుజ్జ కృష్ణ, జాతీయ బీసీ ఉపాధ్యక్షుడు గుజ్జసత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఒక నియంత లాగా వ్యవహరిస్తుందన్నారు. చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏండ్లుగా డిమాండ్ చేస్తున్నా స్పందించడం లేదన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీనాయకుల ఇండ్లు, కార్యాలయంలో దాడి చేస్తామని హెచ్చరించారు. దేశంలో జంతువులపైన ప్రభుత్వం దగ్గర లెక్కలు ఉంటాయి గానీ బీసీలు ఎంతమంది ఉన్నారు చెప్పడానికి లెక్కలు ఎందుకు ఉండవని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ కాలయాపన చేస్తూ బీసీల హక్కులపై బీసీ కులాలను అనుగదొక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలను బీసీ కులాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి ఇప్పటికైనా వారి వైఖరి తెలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నీలం వెంకటేష్, భూపేష్ సాగర్, సుధాకర్, రాము, నంద గోపాల్, అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

9న హోమియోపతి జాతీయ సమావేశం



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఈ నెల 9వ తేదీన గ్లోబల్ హోమియోపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం హోమియోపతితోనే అనే నినాదంతో జాతీయ సమావేశాన్ని విజ్ఞాన భారతి విభా సహకారంతో విజ్ఞాన సమ్మేళనం నగరంలోని హబ్సిగూడ ఐఐసీటీలో నిర్వహించనున్నట్టు జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ సతీష్ శీనేని వెల్లడించారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోమియోపతి మొట్టమొదటి వైద్యులు హోమియోపతితో ఎందరికో వైద్యం అందించి ఇది ప్రజా ఆరోగ్యానికి ఓ సంజీవని అన్నారు. డాక్టర్ మహేంద్ర లాల్ సర్కార్ పేరట ఓ పెద్ద ప్రదర్శన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు, ఇది 2024లో కలకత్తాలో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సెక్రెటరీ జనరల్ డాక్టర్ సుధీర్ ఎస్ బాధురియా, సెక్రెటరీ వివేకానంద, జేహెచ్ఎస్ శ్యామ్ చెన్నై, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, పద్మశ్రీ తోట తరని, జీవీఆర్ శాస్త్రి, నటుడు వంశీ, చాగంటి భాగస్వాములు అవుతారని తెలిపారు.

మెట్రోతో కలిసి 'ఆస్టర్ ప్రైమ్' అత్యవసర సేవలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేయడానికి ఎల్ అండ్ టీ మెట్రో వారితో కలిసి అత్యవసర సేవలు అందించడానికి క్లినిక్‌ను ప్రారంభించామని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు తెలిపారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, టెలిమెడిసన్ సర్వీసెస్‌ను శుక్రవారం ఎల్ అండ్ టీ లిమిటెడ్ మెట్రో రైల్ (హైదరాబాదు)వైస్ ప్రెసిడెంట్ సీఓఓ, సుధీర్ చిప్లూంకర్, ఏజీఎం కాంట్రాక్టులు వెండార్ డెవలెప్మెంట్, ఎల్అండ్‌టీ మెట్రో రైల్సంజయ్ పులిపాక హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.కళ్యాణ్ మురమళ్ల, యూనిట్ హెడ్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ మాట్లాడుతూ అమీర్‌పేట మెట్రో స్టేషన్‌లోని సీ లెవల్ ఎంట్రీ పాయింట్ వద్ద ఏర్పాటైన ఈ ప్రత్యేక క్లినిక్‌లో అస్వస్థతకు గురైన రోగులకు ప్రాథమిక చికిత్స అందజేయనుందని తెలిపారు. నూతనంగా ప్రారంభించబడిన ఈ క్లినిక్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకూ రోజూ పని చేస్తుందని వివరించారు. ఈ శిబిరంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు డా.స్వాతి నేతృత్వంలో ఉచిత వైద్య పరీక్షలు, కన్సల్టేషన్ అందించారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన ఫిజియోథెరపిస్టు డా.గోపాలకృష్ణ ద్వారా ఫిజియోథెరపీ సంబంధింత సూచనలను అందజేశారు. సుమారు వంద మందికి పైగా ప్రయాణీకులు ఈ క్యాంపులో సేవలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మెట్రో స్టేషన్‌కు చెందిన అదికారులు, సిబ్బంది, డా.ఖల్యాణ్ మరుమళ్ల, యూనిట్ హెడ్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట, ఆస్టర్ వాలంటీర్స్ హెడ్ సుధీర్ బాసురి, చెందిన బ్రాండింగ్ టీం సభ్యులు ప్రియాంక ప్రియదర్శిని, చైతన్య వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం అపహాస్యం



నవతెలంగాణ-ముషీరాబాద్

రాహుల్ గాంధీ మీద అనర్హత వేటు వేసి బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.జిలుకర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విముక్త చిరుతల కచ్చి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రౌండు టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సనాతన ఫాసిజాన్ని మోదీ ప్రభుత్వం పరాకాష్టకు తీసుకుపోయిందన్నారు. సనాతన ఫాసిస్టులకు వ్యతిరేకంగా పోరాడుతున్న రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం సరికాదన్నారు. రాహుల్ కు అన్ని వర్గాల మద్దతు ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించడానికి ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎండి.రియాజ్ మాట్లాడుతూ సెక్యులరిజం, డెమొక్రసీకి రక్షణ కోసం రాహుల్ పోరాడుతున్నారన్నారు. ఆదానీ, మోదీల మధ్య ఉన్న ఆర్థిక సంబంధాలను ప్రశ్నిస్తే రాహుల్ గాంధీ మీద తప్పుడు కేసులు పెట్టి, కోర్టు తీర్పు సాకుతో అనర్హత వేటు వేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలలక్ష్మీ, ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ బాబు, సీపీఐ రాష్ట్ర నాయకులు స్టాలిన్, సీపీయూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న, స్వేచ్ఛ జేఏసీ కో-ఆర్డినేటర్ కోల జనార్ధన్, ప్రముఖ మేధావి ఖలీదా పర్వీన్, డీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి కృష్ణ, వీసీకే రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, రాష్ట్ర కార్యదర్శులు సాహూ మహారాజ, తదితరులు పాల్గొన్నారు.

అంగడి సరుకుగా దళిత సేవా రత్న అవార్డులు



నవతెలంగాణ-ముషీరాబాద్

దళిత సమాజం అంటే ఏంటో తెలియని వాళ్లకు, మహనీయుల చరిత్ర, వాళ్ళ గొప్పతనం గురించి తెలియని మూర్ఖులకు దళిత రత్న సేవా అవార్డులను "అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్న బ్రోకరులపై రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ మంత్రిత్వ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థపాక అధ్యక్షులు గారె వెంకటేష్ మాదిగ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దళిత సేవా రత్న అవార్డులను, దళిత జాతి కోసం, నిరంతరం తన శక్తి యుక్తులను దళిత జాతి ప్రయోజనం, చైతన్యం, అభివృద్ధి కోసం తన కుటుంబాలను, సర్వసన్ని వదులుకుని "జాతి సేవే పరమావధిగా భావించి సేవ చేసే నాయకులకు "ప్రభుత్వం గుర్తించి ఇచ్చేది నిజమైన దళిత సేవా రత్న అవార్డు అన్నారు. అలా కాకుండా కొంత మంది బ్రోకర్లు "దళిత సంఘాల ముసుకులో చందాల దందాలు చేసే నాయకులను అజెంట్లుగా ఏర్పార్చుకుని వాళ్ళ ద్వారా కమీషన్లు తీసుకుని "దళిత సేవా రత్న అవార్డులు అంటూ "అంగట్లో సరుకులాగా అమ్ముకుంటున్నారని చెప్పారు. ఈ ఐదారు ఏండ్ల కాలం నుంచి "దళిత సేవా రత్న అవార్డుల పేరుతో రూ.లక్షలను దళారులు సొమ్ము చేసుకుంటున్నా రని తెలిపారు. కొంత మంది దళిత ఉద్యోగులు, రిటర్మెంట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు "ఇప్పుడు దళిత సమాజం గురించి, కానీ, దళిత మహానుభావుల చరిత్ర గురించి కులానికి చెప్పానోళ్లు, వాళ్ళ కుటుంబ స్వార్థం, సంపాదనే లక్ష్యంగా పని చేసినోళ్లకు "దళిత సేవా రత్న అవార్డులను అమ్ముకుంటున్న బ్రోకర్లను "దళిత సమాజం చెప్పులతో కొట్టాలని పిలుపునిచ్చారు. దళిత రత్న అవార్డులను అమ్ముకుంటున్న బ్రోకరులకు కొంత మంది ప్రజాప్రతినిధులు, ఎస్సీ అభివృద్ధి సంస్థ లోని కొంత మంది అధికారుల అండదండలతో ఈ దందాను కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని దళిత రత్న అవార్డులను అమ్ముకుంటున్న దళిత బ్రోకర్లపై తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నరసింగరావు, ఈ. సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

మతాలకు అతీతంగా తెలంగాణ సంక్షేమ పథకాలు : డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత అన్నారు. ప్రతి ఏడు లాగే ఈ ఏడు కూడా రంజాన్ పండుగ సందర్భంగా కానుకలను అందజేస్తున్నట్టు తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తార్నాక డివిజన్‌లోని ఏవైనా మసీద్‌కు బహుమానాలు అందకపోతే తార్నాకలోని తమ కార్యాలయానికి సంబంధిత మజీద్ కమిటీ వినతిపత్రం, మసీద్ కమిటీ సభ్యులు, అధ్యక్షుని ఆధార్ కార్డ్ వివరాలను అందించాలని తెలిపారు.

పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా జిల్లపెల్లి అంజి



నవతెలంగాణ-అడిక్‌మెట్

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీలపల్లి అంజని బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఎన్నుకుని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జీలపల్లి అంజి మాట్లాడుతూ తనను చైర్మన్‌గా నియమించిన మంత్రి గంగుల కమలాకర్, ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తామన్నారు.

'మోడీ గో బ్యాక్'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్/అడిక్‌మెట్

రైల్వే పాత పట్టాలపై ఎద్దులు, బర్రెలు గుద్దితే ముక్కలయ్యే కొత్త వందే భారత్ రైలును ప్రారంభించడానికి వస్తున్న ప్రధాని మోడీకి ఈ రాష్ట్రంలో ప్రవేశించే అర్హత లేదంటూ "మోడీ గో బ్యాక్ -గో బ్యాక్" నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఆమ్ ఆద్మీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు దిడ్డి సుధాకర్ రెడ్డి శుక్రవారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో సూచించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదనీ, కోచ్ ఫ్యాక్టరీ జాడే లేదన్నారు. పసుపు బోర్డుకు వాగ్దానాలు చేసి మొండి చేయి చూపెట్టారనీ, మెట్రో రెండో దశకు నిధులు ఇవ్వలేదనీ, ఐటీఆర్ ప్రాజెక్టు దిక్కు లేదనీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నోచుకోలేదన్నారు. రాష్ట్రం నుంచి కేంద్ర ఖజానాకు వెళ్తున్న నిధుల నుంచి మన రాష్ట్రానికి చెందిన వాటాలను ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందన్నారు. చదువు లేకపోవడం నేరం కాదనీ, అబద్ధాలు చెప్పించడం, చెప్పడం నేరమన్నారు. దేశ అభివృద్ధి పక్కన పెట్టి సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని బ్లాక్ మెయిల్ రాజకీయాలకు బీజేపీ పాల్పడుతుందన్నారు. భారతీయ హిందూత్వ నినాదాన్ని తెర మీదకు తీసుకొస్తూ వన్ పార్టీ వన్ నేషన్ అన్న విధానాలకు తెరలేపుతున్న మోడీ తెలంగాణకు వస్తున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని పార్టీ కార్యకర్తలందరికీ రాష్ట్ర కోర్ కమిటీ పిలుపునిచ్చిందన్నారు.



షరోన్ గాస్పిల్ చర్చీలో గుడ్ ఫ్రై డే వేడుకలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆదర్శప్రాయుడు అక్రమంగా సిలువ వేసిన దినాన్ని గుడ్ ఫ్రైడే గా పిలుచుకుంటారు. బంజారాహిల్స్ షరోన్ గాస్పిల్ చార్చ్‌లో నిర్వహించిన వేడుకల్లో భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి పాస్టర్ ప్రభుదాస్ మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో మానవుడు శాంతిని పూర్తిగా కోల్పోయాడన్నారు. చిన్నాచితక విషయాలకే కోపోద్రిక్తుడవుతున్నాడని తెలియజేస్తూ శాంతిని మనసుని ఆధీనంలో ఉంచుకుని సమ సమాజం కోసం తోడ్పాటు అందించే సామర్థ్యం ఉండాలనానరు. మంచి చేయడానికి అడ్డంకులు ఎన్నో వస్తాయనీ, వాటిని ఎదుర్కొని ముందడుగు వేస్తేనే సమాజ మనుగడ అభివృద్ధి సాగుతుందన్నారు. పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతున్న ప్రస్తుత సమయంలో ఆర్థిక మాధ్యం ఏర్పడుతుందని తదినంతరం జరిగే పరిణామాలు ఎలా ఉంటాయో ఊహించుకుని ప్రతి ఒక్కరూ తమ మనసుని ఆధీనంలో ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వివిధ చర్చిల పాస్టర్లు, సేవకులు పాల్గొన్నారు.

'నింగి నేల మేము సైతం' క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నింగి నేల మేము సైతం క్యాలెండర్‌ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నింగి నేల మేము సైతం హానరబుల్ ప్రెసిడెంట్ యాదగిరి, ప్రెసిడెంట్ గోపయ్య, జనరల్ సెక్రెటరీ అరుణ బంగారు, అనురాధా గౌడ్, రోహిణీ దేవి, డిప్యూటీ మేయర్ విక్రం రెడ్డి, కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, రాజ్ కుమార్, నాయకులు, నింగి నేల మేము సైతం టీమ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి అని స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ పదోన్నతుల సాధన సమితి కన్వీనర్ సుధాకర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు వీరేంద్ర స్వామి అధ్యక్షతన వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన ఉపాధ్యాయునీ ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పదోన్నతుల సాధన సమితి కన్వీనర్ సుధాకర్ రావు మాట్లాడుతూ ఎనిమిదేండ్లుగా ఉపాధ్యాయులకు పదోన్నతులులేక రిటైర్డ్ అయ్యారన్నారు. ఇప్పటికీ అవుతూనే ఉన్నారని తెలిపారు. చాలా పాఠశాలల్లో పర్యవేక్షణ పోస్టులేక విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవరోధం ఏర్పడుతుందన్నారు. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు అధికంగా ఉండటం వల్ల పాఠశాల విషయ నిపుణుల కొరతతో బడుగు బలహీన విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో ఉందన్నారు. పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల్లో తీవ్ర నిరాశ నిస్పృహలు అలుముకున్నాయని తెలిపారు. వెంటనే ప్రభుత్వం పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల దీక్షకు మాజీ ఎంపీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంత రావు హాజరై సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతుల కోరిక న్యాయమైందన్నారు. రాజకీయాల్లో త్వరగా ప్రమోషన్లు లభిస్తున్నాయనీ, ఉపాధ్యాయులకు మాత్రం సర్వీసు కాలంలో పదోన్నతులు రాకపోవడం విచారకరమని తెలిపారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్‌కు కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, కో-కన్వీనర్ ఎం.రాజేంద్రప్రసాద్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎ.రాజేంద్రప్రసాద్, అశోక్, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ రావు, నీల వేణు, వాసుదేవ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

శాస్త్రీయ సంగీతం, నృత్య లలిత కళలు మన సంస్కృతిలో అంతర్భాగం

- విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వర రావు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

శాస్త్రీయ సంగీతం, నృత్యం, లలిత కళలను మన సంస్కృతిలో అంతర్భాగమనీ, వాటిని పరిరక్షించుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉమ్మడి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం లో నవ్య నాటక సమితి 65వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న భారతీయ శాస్త్రీయ సంగీత నృత్య రీతుల ప్రసంగం పరంపరం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యువ ఔత్సాహిక కళాకారులకు వివిధ అంశాలపై నాట్య గురువులచే ప్రసంగాలను నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. అభినయ పదా మందారం పదాభినయం అనే అంశంపై ప్రసంగం చేసిన కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య డాక్టర్ అరుణ భిక్షును సమితి తరపున సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ బిక్షు మాట్లాడుతూ నాటకీయతే కూచిపూడి నృత్యానికి ప్రత్యేకత విశిష్టత నాటకీయత అన్నారు. పదాభినయం శంగార రసం ప్రధానమైనది అన్నారు. క్షేత్రయ్య సాహిత్యంలో చిన్న చిన్న పదాలతో నాటకీయతను ఎలా చేయాలో వివరించారు. ఈ సందర్భంగా కుమారి మహతి భిక్షు నత్యం ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ట్రెజరీస్ అకౌంట్స్ ఆఫీసర్ జి.వసుంధర, కళా కృష్ణ డాక్టర్ భాగవతుల సేతురావు, నిర్వాహక సంఘం అధ్యక్షురాలు యుపీఎల్ ఆనంద, నవ్య నాటక సమితి అధ్యక్షులు వి.విజయ్ కుమార్, సమన్వయ కర్త సుధామల నిష్టల, కోశాధికారి యుహెచ్ హరినాథ్ బాబు, కార్యదర్శి ఆర్ఎస్ సుధారాణి పాల్గొన్నారు.

శాశ్వత సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే కాలేరు



నవతెలంగాణ-అంబర్‌పేట

శాశ్వత సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని శాంతినగర్ లో రూ: 5.60,000తో నూతన డ్రైనేజ్ పైప్ లైన్లను ఎమ్మెల్యే గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నేడు ఈ దిస్థితి ఏర్పడిందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్కే బాబు, రెడ్డపాక రాము, అజయ్, గోపాల్, బుచ్చిరెడ్డి, మల్లేష్ గౌడ్, అరవింద్, నర్సింగ్ యాదవ్, ప్రభాకర్ చారి, యూసుఫ్, వెంకటేష్, అంబటి రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలి



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- రాజకీయంలో వారసత్వం ఉండదు
- మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-అడిక్‌మెట్

రాబోయే రోజుల్లో మళ్లీ ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలి అని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ కమిటీ హాల్‌లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్, మాజీ నగర అధ్యక్షులు కట్టెల శ్రీనివాస్ హాజరై మాటాడారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. 50 ఏండ్ల నుంచి ఎవ్వరూ చేయలేని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని కొనియాడారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో దాదాపు రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నాలాల వద్ద రిటర్నింగ్ వాల్ కట్టడంతో వర్షాలు సంభవించినప్పుడు పేదల ఇండ్లలోకి వరద నీరు చేరకుండా సురక్షితంగా ఉందన్నారు. కేసీఆర్, కేటీఆర్ ముఠా గోపాల్‌ను అభినందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, మాజీ కార్పొరేటర్లు వి.శ్రీనివాసరెడ్డి, ముఠా పద్మ నరేష్, డివిజన్‌ల అధ్యక్షులు రాకేష్ కుమార్, శ్రీనివాసరెడ్డి, వల్లాల శ్యామ్ యాదవ్, మచ్చకుర్తి ప్రభాకర్, ఎర్ర శ్రీనివాస్ గుప్తా, పున్న సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేస్తేనే పదవులను ఆశించగలం

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ గాంధీనగర్ డివిజ న్‌లో నిర్వహించిన సమ్మేళనంలో కొంతకాలంగా ఎమ్మెల్యే పై అసంతృప్తిగా ఉన్న రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి నేటి సమ్మేళనానికి హాజరయ్యారు. గత రెండు డివిజన్ల సమ్మేళనాలకు హాజరు కాకపోవడంతో చర్చ జరిగింది. గాంధీనగర్ ఆత్మీయ సమ్మేళనాకి హాజరైన శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆత్మీయ సమ్మేళ నంలో మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డిని గుర్తు చేసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ముందుండి పోరాడిన గొప్ప వ్యక్తి నాయిని అనీ, అలాంటి ఉద్యమ నాయకునికి సముచిత స్థానం కల్పించకపోవడం ఆవేదనకు గురి చేసిందన్నారు. వ్యాపారంలో వారసత్వం ఉంటుంది కానీ రాజకీయాల్లో ఉండదన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకుల కే పార్టీ పదవులు ఆశించే అర్హత ఉంటుందన్నారు. మనలో మనమే మనస్పర్ధలు తెచ్చుకోవద్దని సూచించారు. రాబోవు రోజుల్లో 1100 కుటుంబాలకు దళిత బంధు అందిస్తారని తెలిపారు. నిజమైన పేదలకు దళితులకు మాత్రమే దళిత బంధు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించా రు. కష్టపడి పని చేసే కార్యకర్త కేవలం డివిజన్‌కే పరి మితం కాకూడదన్నారు. రాజకీయ నాయకుల తెల్ల బట్టలు మాత్రమే బయటకు కనిపిస్తాయనీ, వాటి వెనుక ఉన్న కష్టం ఎవరికి తెలియదన్నారు. ప్రతి కార్యకర్తకూ ఎమ్మెల్యే టికెట్ ఆశించే హక్కు ఉందనీ, అంతిమ నిర్ణయం అధిష్టానందే అన్నారు.

కట్ట మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి అంజయ్యనగర్‌లో గల శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాల వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు పల్లా వెంకట్ రెడ్డి, పల్లె దత్తాత్రేయ, భిక్షపతిచారి, గణేష్, పరమేష్, సంగమేష్, ఉపేందర్, శివకుమార్, శ్రీనివాస్, మల్లప్ప, యాదగిరి, భద్రప్ప, వెంకట్, పాపుల్ గౌడ్, నర్సింగ్, సునీల్, చంద్రకాంత్, ప్రహల్లాద్, తదితరులు పాల్గొన్నారు.

'న్యూ బావర్చి రెస్టారెంట్' ప్రారంభం

నవతెలంగాణ-దుండిగల్



దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'న్యూ బావర్చి రెస్టారెంట్‌'ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆనంద్, మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు నాగరాజ్, సుధాకర్ రెడ్డి, చెవిటి మురళి, గోపాల్, సారథి, కుంటి మురళి, రవి, మురళి, నిఖిల్, శ్రీకాంత్, రాకేష్, దీపక్, గోవర్ధన్, యజమాని ముస్తఫా, హాజీ, నాదర్, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్ఎల్‌జీ' సేవలు అనన్య సామాన్యం

- కొవిడ్ సమయంలో అద్భుతంగా పని చేశారు
- వైద్య పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నారు
- ఇక్కడి సదుపాయాలతో ప్రజలకు ఉపయోగం
- సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ

నవతెలంగాణ-సిటీబ్యూరో/దుండిగల్

ఎస్ఎల్‌జీ హాస్పిటల్ సేవలు అనన్య సామాన్యం అనీ, కొవిడ్ సమయంలో అద్భుతంగా పని చేశారని సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ ప్రశంసించారు. అన్ని విభాగాలకు అవసరమైన సకల సదుపాయాలతో ఈ ప్రాంతవాసులకు సేవలందించేలా ఇంత పెద్ద హాస్పిటల్ నిర్మించినందుకు దండు శివరామరాజుకు అభినందనలు తెలిపారు. కొవిడ్ సమయంలో 250 ప్రత్యేక పడకలతో అద్భుతంగా పని చేశారన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆస్పత్రి ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో లక్ష్మినారాయణ మాట్లాడారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, ఈ ఆస్పత్రి సీఎండీ దండు శివరామరాజు పుట్టినరోజు ఒక్కటే కావడం ఎంతో సంతోషం అన్నారు. ఆయన దార్శనికతకు నిదర్శనంగా ఈ ఆస్పత్రి కనిపిస్తోందన్నారు. ఇక్కడి వైద్యుల నిబద్ధత, రోగులకు అందుబాటులో ఉన్న అత్యాధునిక సదుపాయాలు.. ఇవన్నీ చూస్తుంటే ముచ్చటేస్తుందన్నారు. ఎయిర్ అంబులెన్సులు నేరుగా ఆస్పత్రిపైనే దిగే అవకాశం ఉండటం, అక్కడి నుంచి రోగులను నేరుగా ఆపరేషన్ థియేటర్లలోకి తీసుకెళ్లగలగడం, ఫార్మసీకి రోగుల సహాయకులు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా అక్కడి నుంచి నేరుగా వార్డుల్లోకి మందులు



వచ్చే సదుపాయం, కేన్సర్ రోగులకు చికిత్స అందించేదుకు రూ.కోట్ల విలువ చేసే పరికరాలు.. ఇవన్నీ ఇక్కడే చూడగలం అన్నారు. డాక్టర్ రంగనాథన్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందనీ, ఆయన వల్లే తన భార్య లేచి తన కాళ్లపై నిలబడగలుగుతున్నారన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీవీఎస్ సోమరాజు విజన్ చాలా బాగుందన్నారు. వయోవృద్ధులను దృష్టిలో పెట్టుకుని వారికి ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించడం లాంటివి అందరికీ అందుబాటులో వైద్యాన్ని చేరుస్తాయన్నారు. ఈ ఆస్పత్రి కేవలం బాచుపల్లి ప్రాంత వాసులకే కాదు, దేశానికే తలమానికం అన్నారు.

లాభాపేక్ష కాదు.. ప్రజాసేవే పరమావధి..

ఎస్ఎల్‌జీ ఆస్పత్రిని నెలకొల్పాలని తాము అనుకున్నప్పుడు అందులో లాభాల గురించి ఏమాత్రం ఆలోచించలేదనీ, ఈ ప్రాంతవాసులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు, పొరుగు రాష్ట్రాల వారికి కూడా అత్యుత్తమ వైద్య సేవలను అందించాలనే భావించామని ఆస్పత్రి సీఎండీ దండు శివరామరాజు అన్నారు. దానికి తగినట్లే ఆస్పత్రికి ప్రజాదరణ బాగుందనీ, అన్ని రకాల సమస్యలకు సమర్థంగా చికిత్స చేసే వైద్యులు అందుబాటులో ఉండటం తమకు కలిసొచ్చిందన్నారు. అందరి సంపూర్ణ సహకారంతో ఆస్పత్రి మరింత విజయవంతం అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

60 ఏండ్లు దాటిన వారికి ఉచిత ప్యాకేజీ : సోమరాజు

ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా ఎస్ఎల్‌జీ ఆస్పత్రి ఆధ్వర్యంలో 60 ఏండ్లు పైబడిన వృద్ధులకు ఉచితంగా వైద్యసేవలు అందించాలని నిర్ణయించినట్టు ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీవీఎస్ సోమరాజు తెలిపారు. ఈ నెల 7 నుంచి 14వ తేదీ వరకు ఈసీజీ, 2డి ఎకో, ఎక్స్ రే, ఆర్‌బీఎస్, ఎముకల సాంద్రతను నిర్ధారించే డెక్సాస్కాన్ లాంటి పరీక్షలు పూర్తి ఉచితంగా చేస్తామన్నారు. ఫిజిషియన్, కార్డియాలజిస్టుల కన్సల్టేషన్ కూడా ఉంటుందని తెలిపారు. ఒకవేళ వీటితోపాటు అదనంగా ఇంకా ఏమైనా పరీక్షలు చేయాలని వైద్యులు సూచిస్తే, వాటన్నింటిపైనా 50శాతం రాయితీ ఇస్తామని చెప్పారు. పెద్ద వయసు వారికి మెట్లు ఎక్కినా, నడిచినా ఆయాసం వస్తుందనీ, అది ఊపిరితిత్తులు లేదా గుండెలో సమస్య కావచ్చని.. అందువల్ల అలాంటివారంతా ఈ ప్యాకేజీని ఉపయోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రిలోని వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు, నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు అండగా ఉంటాం : ఎమ్మెల్సీ రాజు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహిళలకు అండగా ఉంటామని ఎమ్మెల్సీ రాజు అన్నారు. డ్వాక్రా సంఘం మహిళా సభ్యులు 100కి చిరుకానుకలను సుభాష్ నగర్ 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను ఉన్నత స్థాయిలో ఉండేలా కోరుతూ, మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్సీ రాజుకి ధన్యవాదాలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి మహిళా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళుతున్నందుకు తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించినందుకు సీఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, మహిళా నాయకురాలు మంగ, ప్రధాన కార్యదర్శి పద్మావతి, విజయ్, ప్రభాకర్, గ్రూప్ లీడర్లు అమృత, గాయత్రి, స్రవంతి, మానస, నాగ మహాలక్ష్మి, సంధ్య, రాణి, మణి, శ్రీదేవి, సంగమేష్, రవి పాల్గొన్నారు.

రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. రంజాన్ పర్వదినంను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన దుస్తులను శుక్రవారం మగ్దుంనగర్, శ్రీనివాస్ నగర్, మజీద్ ఆవరణలో ఆయన ముస్లిం సోదరులకు పంపిణీ చేసి మాట్లాడారు. ముస్లింల పక్షపాతి బీఆర్ఎస్ అన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ సారి కూడా రంజాన్ పండుగ సందర్భంగా కానుకలను అందజేస్తున్నట్టు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్. సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణ గౌడ్, సయ్యద్



రషీద్, యూత్ నాయకులు కొలుకుల జైహింద్, మైనార్టీ అధ్యక్షులు ఆజం, ఎండి.మహమూద్, హజ్రత్ అలీ, హాజీ, ఖలీల్, ఖయ్యూం, అన్వర్, పాపుల్ గౌడ్, విట్టల్, మల్లేష్ గౌడ్, విట్టల్ ముదిరాజ్, మనోజ్, లక్ష్మణ్, విగ్నేష్, సతీష్, మైలారం రాజు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో ప్రగతి యాత్రలో భాగంగా 40 రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా హెచ్ఎఎల్ రాఘవేంద్ర కాలనీ, ఏరోనాటికల్ ఎంక్లేవ్ కాలనీల్లో పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించి, మిగిలి ఉన్న పనులను తెలుసుకున్నారు. హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో రూ.1.56 కోట్లతో 100శాతం రోడ్లు, మంచినీటి పైపులైన్లు, భూగర్భ డ్రైనేజీ, 5 ట్రాన్స్‌ఫార్మర్లు, సీసీ కెమెరాలు, ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం అందించినందుకు కాలనీవాసులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. యూఎల్‌సీ సమస్యకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేని కోరగా అందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. కమిటీ హాల్ పై అంతస్తుకు రూ.15 లక్షలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏరోనాటికల్ ఎంక్లేవ్ లో రూ.75 లక్షలతో సీసీ రోడ్లు, రూ.11 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసినందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలి ఉన్న రోడ్లు, డ్రైనేజీ పూర్తి చేయాలని కోరగా అక్కడే ఉన్న అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కుంట సిద్ధిరాములు, జనరల్ సెక్రెటరీ నాగిరెడ్డి, ట్రెజరర్ రాజు, హానరబుల్ ప్రెసిడెంట్ మల్లేశం, అడ్వైజర్ బాలకృష్ణారెడ్డి, జాన్, శంకరయ్య, వైస్ ప్రెసిడెంట్ జీవన్ దాస్, ప్రవీణ్, రాములు, జాయింట్ సెక్రెటరీలు రాజేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలయ్య, ముఖేష్ చౌదరి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



రాబోవు ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో బీఆర్ఎస్ గెలవాలని మెదక్ జిల్లాలోని ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దుదిమెట్ల సోమేశ్ యాదవ్, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీకాంత్, మురళి, దామోదర్, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

సుమంగళి ఫంక్షన్ హాల్‌లో రివ్యూ సమావేశం

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హత్ సే హత్ జోడో యాత్ర మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని రివ్యూ సమావేశం శుక్రవారం సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు హత్ సే హత్ జోడో యాత్ర మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి ఎర్ర శేఖర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్‌తో కలసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న శివారెడ్డి పాల్గొని ప్రసంగించారు.



నియోజకవర్గ స్థాయి సీపీఐ పాదయాత్రలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశం షాపూర్‌నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో సదానంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్ హాజరై మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. జీఎస్టీ పేరుతో ప్రతి వస్తువు పై టాక్సుల రూపంలో రూ.20 లక్షల కోట్ల వసూలు చేస్తే, అందులో రూ.17 లక్షల కోట్లు పేద, మధ్యతరగతి ప్రజలు చెల్లించినవే అన్నారు. ధనిక వర్గాల వారు కేవలం రూ.3 లక్షల కోట్లు మాత్రమే చెల్లిస్తున్నారనీ, అందులో తిరిగి ధనికులు, వివిధ రూపాల్లో సబ్సిడీలో పొందుతున్నారనీ, దీన్ని బట్టి చూస్తే బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల నుంచి వసూలుచేసి ధనిక వర్గాల వారికి దోచి పెడుతుందన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని



హామీనిచ్చి భర్తీ చేయకపోగా ఉద్యోగాలు కల్పించమంటే పకోడీలు చేసుకోమని సలహాలు ఇచ్చి ప్రజలను ఎద్దేవా చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పాలబిందాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రాములు, వెంకటేష్, కృష్ణ, చంద్రయ్య, నరసయ్య, అశోక్ రెడ్డి, భారత యువజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, వెంకటేష్, డీహెచ్‌పీఎస్ నాయకులు ఎల్లయ్య, నర్సయ్య, సీపీఐ నాయకులు శ్రీనివాస్, సాయిలు, మల్లేష్, సామెల్, రవి, ఇమాముల్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బాలుడు మృతి

నవతెలంగాణ-బాలానగర్



ప్రమాదవశాత్తు రెండో అంతస్తుపై నుంచి కింద పడ్డ బాలుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె.భాస్కర్ వివరాల ప్రకారం రాజస్థాన్ ప్రాంతానికి చెందిన అలీంఖాన్ బతుకు దెరువు కోసం 8 నెలల క్రితం భార్య అమీనా కుమారుడు ఆర్వీన్ ఖాన్ (17నెలలు)తో కలిసి నగరానికి వచ్చాడు. వెల్డింగ్ పనులు చేస్తూ బాలానగర్ కల్యాణ్‌నగర్‌లోని ఓ అద్దె ఇంట్లో రెండో అంతస్తులో నివాసం ఉంటున్నాడు. ఈనెల 5వ తేదీన బాలుడు ఇంటి ముందు ఉన్న బాల్కానీలో ఆడుకుంటూ రేలింగ్ పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. దీంతో తలకు బలమైన తీవ్ర గాయాలయ్యాయి. తల్లిదండ్రులు వెంటనే చికిత్స నిమిత్తం వెంటనే స్థానిక ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం బంజారాహిల్స్‌లోని రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో చనిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-బాలానగర్



మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడ బస్ స్టాప్ వద్ద ఆల్ ఇండియా పేయం -ఈ ఇన్సానియత్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రీ కూల్ మినరల్ డ్రింకింగ్ వాటర్ పాయింట్ ను శుక్రవారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో స్వచంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చల్లివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన రహదారుల్లో రాకపోకలు సాగించే వాహనదారులు, బాటసారులు తమ దాహార్తిని తీర్చుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సతీష్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఫతే నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ సలావుద్దీన్, మహమ్మద్ ఖాజా, అస్లాం, నసీర్, హఫీజ్, అబ్బాస్, జునైద్, మహమ్మద్ ఫైజాన్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.15 లక్షల చెక్కు అందజేత

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం సర్కిల్, చింతల్ డివిజన్ పరిధి పల్స్ హాస్పిటల్ సమీపంలోని (గ్రీన్ ఏవెన్యూ కాలనీ) తెలంగాణ ఎంక్లేవ్ కాలనీలో నిర్మిస్తున్న బహుళ అంతస్తు భవనం మీది నుంచి (ఐదవ అంతస్తు) ఒడిశా రాష్ట్రానికి చెందిన శంకర్ భక్తు తాత్కాలిక కార్మికుడు సెంట్రింగ్ పని చేస్తుండగా గత మంగళవారం ప్రమాదవశాత్తు పైనుండి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు, సంఘ సేవకులు, రాజా కొట్టే సదానంద్, సీపీఐ రాష్ట్ర నాయకులు కె.ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.హరినాథరావు, స్వామి, మండల సభ్యులు వంగాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పి.నరసయ్య, కాలనీ సలహాదారులు బేతి గోపాల్ పద్మశాలి ఆధ్వర్యంలో రూ.15 లక్షలు మృతుడి కుటుంబానికి ఇచ్చే విధంగా బహుళ అంతస్తు యజమాని పట్వారితో పాటు వ్యక్తిగత కార్యదర్శి రవీందర్‌తో ఒప్పందం చేశారు. అతని భార్య పిల్లలకు చెక్కును అందజేశారు.

చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ , సిటీ సివిల్ కోర్ట్ ఆధ్వర్యంలో రుచిత ట్రస్ట్, పారామిత హాస్పిటల్ వారి సహకారంతో స్థానిక సైదాబాద్‌లోని చిల్డ్రన్ హోమ్, అబ్జర్వేషన్ హోమ్ చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రుచిత ట్రస్ట్ వ్యవస్థాపకులు డైరెక్టర్ డాక్టర్ సతీష్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే మురళీమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా జీవించడం ప్రతీ ఒక్కరి హక్కు అని, రాజ్యాంగంలోని జీవించే హక్కులో ఆరోగ్యంగా జీవించడం అనేది భాగమని వివరించారు. ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించాలన్నారు. డాక్టర్ ప్రతీక్ మాట్లాడుతూ ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ , పరిశుభ్రం గా ఉంటూ తగిన వ్యాయామం చేస్తూ, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం చక్కగా కాపాడుకుని, అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చని అన్నారు. డాక్టర్ వెంకటరెడ్డి విద్యార్థులకు పలు ఆరోగ్య నియమాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం డాక్టర్ ప్రతీక్, డాక్టర్ వెంకటరెడ్డి చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య సేవలు అందించడం కోసం ముందుకు వచ్చిన పారామిత వైద్యశాల వైద్యులను సిబ్బందిని డైరెక్టర్ సతీష్‌ను న్యాయమూర్తి కే మురళీమోహన్ అభినందించారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ సునీత, చిల్డ్రన్ హోమ్ అబ్జర్వేషన్ హోం సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ ఇద్దరూ తోడు దొంగలే

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన దొంగల, దోపిడీ రాజ్యాంగా మారిందని టీపీసీసీ ప్రతినిధి కొలను హనుమంత్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లో కాంగ్రెస్ జెండా స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎగురవేశారు. అనంతరం గడప గడపకు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ స్టికర్ వేసి, కరపత్రాల పంచుతూ బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల అవినీతిని, అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణాలో రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్టు తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సొంత ఇంటి కల నెరవేర్చుకోడానికి రూ.5 లక్షల రుణం ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గణేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు శ్రీనివాస్ చారి, వీరారెడ్డి, అంజి రెడ్డి, మాధవ రెడ్డి, సాయి రెడ్డి, మహిళా నాయకులు కౌసల్య, కమల, లలిత, యాదమ్మ పాల్గొన్నారు.

న్యూ బావర్చీ రెస్టారెంట్ ప్రారంభం

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాగిల్లాపూర్ చౌరస్తాలో ముస్తాఫా ఏర్పాటు చేసిన న్యూబావర్చి రెస్టారెంట్‌ను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్



చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, కౌన్సిలర్ ఆనంద్ కుమార్, సీనియర్ నాయకులు హన్మంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగరాజు, గోపాల్, అశోక్, నర్సింగ్ రావు, లక్ష్మణ్, హరీష్, దుర్గేష్, ఈశ్వర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో అభివృద్ధిలో కొత్త తరం ప్రారంభమైనది

రూ.11,300 కోట్లకు పైగా విలువగల ప్రాజెక్టులతో



రైల్వేలు, రోడ్డు మరియు హెల్త్ సెక్టార్ల జాతీయ ప్రాజెక్టుకు ఫ్లాగింగ్ ఆఫ్, శంకుస్థాపన చేయుట మరియు అంకితం చేయుట

ఫ్లాగింగ్ ఆఫ్

సికింద్రాబాద్- తిరుపతి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్

• తిరుపతి వద్ద వేంకటేశ్వర దేవస్థానం దర్శించుకొనువీలు • సికింద్రాబాద్ నుండి తిరుపతికి ప్రస్తుతం సుమారుగా 12గం.లకుగాను కేవలం 8.00 గం.ల 30నిమిషాలలో కవరుచేస్తుంది • నల్లగొండ, గుంటూరు, ఒంగోలు & నెల్లూరు వద్ద హాల్టులు • వారంలో ఆరు రోజులు • 160కి.మీ.లు గంటకు అతివేగంతో చేరుకొను సామర్థ్యం • కవచ్ (రైలు వివాదాల నివారణ విధానం)తో పరికరాలు కలిగియున్నది • 'మేక్ ఇన్ ఇండియా' ప్రాజెక్టు

&

హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలో సబ్ అర్బన్ సెక్షన్లలో 13 కొత్త ఎంఎంటిఎస్ సర్వీసులు

• మొదటి సారిగా సికింద్రాబాద్- మేడ్చల్ మరియు ఫలక్‌నుమా - ఉమ్దానగర్ యొక్క సబర్బన్ సెక్షన్లలో ఎంఎంటిఎస్ కార్యకలాపాలు • ప్రస్తుత 48కి.మీ.ల నుండి 90కి.మీ.లకు ఎంఎంటిఎస్ సర్వీసెస్ నెట్‌వర్క్ పొడిగింపు • ఉప-పట్టణ రవాణా యొక్క అత్యంత ఆర్థిక సాధనాలు • మహిళల బోగీలలో విశృత సిసిటివి కారణంగా సురక్షిత ప్రయాణం • విద్యార్థినులు, విద్యార్థులు, రోజువారి ప్రయాణీకులు మరియు మహిళల కొరకు సౌకర్యవంతమైన అతి సామర్థ్య బోగీలు.

శంకుస్థాపన

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి

• మల్టీ మోడల్ ఇంటిగ్రేషన్, రూఫ్ ప్లాజా, దివ్యాంగులకు అనువుగా, గ్రీన్ బిల్డింగ్

ఎన్‌హెచ్-150సి యొక్క అకాల్‌కోట్- కర్నూలు సెక్షన్ యొక్క 6-లేన్ల యాక్సెస్ నియంత్రణ జాతీయ రహదారి

• సూరత్ మరియు చెన్నై మధ్య దూరంను 280కి.మీ.లకు తగ్గించి మరియు 06 గంటల్లోనే ప్రయాణ సమయం ఉంటుంది.

ఎన్‌హెచ్-167ఎన్ యొక్క మహబూబ్‌నగర్- చింకోలి సెక్షన్ యొక్క పేవ్డ్ షోల్డర్స్‌తో 2 లేన్/4 లేన్ కు విస్తరణ

• టూరిజం కు బూస్ట్, రీజియన్ యొక్క సోసియో-ఎకనామిక్ డెవలప్‌మెంట్ మెరుగుపరుచుట.

ఎన్‌హెచ్-167కె యొక్క కల్వకుర్తి-కొల్లాపూర్ సెక్షన్ యొక్క ఎడ్జ్ షోల్డర్స్‌తో 2 లేన్ కు విస్తరణ

• హైదరాబాద్ నుండి తిరుపతి, నంద్యాల నుండి చెన్నై వరకు 80 కి.మీ.ల దూరం మరియు ప్రయాణ సమయం తగ్గించుట.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 4 లేన్ యాక్సెస్ కొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవే సెక్షన్ (ఎన్‌హెచ్-365బిజి యొక్క ఖమ్మం-దేవరపల్లి సెక్షన్) నిర్మాణం

• తెలంగాణ & ఆం.ప్ర. తీరాప్రాంతాల మధ్య అనుసంధానంచేయుట. • హైదరాబాద్ నుండి విశాఖపట్నం వరకు అనుసందానం మెరుగుపరుచుట
• రాజమండ్రి నుండి హైదరాబాద్ మధ్య 56కి.మీ.ల దూరం తగ్గించబడును.

ఎన్‌హెచ్-161బి యొక్క నిజాంపేట - నారాయణ్‌ఖేడ్-బీహార్ సెక్షన్ యొక్క పేవ్డ్ షోల్డర్స్‌తో 2 లేన్‌కు విస్తరణ

• వ్యవసాయ ఉత్పత్తులు మరియు తయారీ సరుకులు సరసమైన రేట్లకు రవాణాచేయుట, ప్రయాణికుల రాకపోకలు మరియు వేగం యొక్క హాస్సెల్ రహితం.

ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బీబీనగర్

• మెడికల్ కేర్, అకాడెమిక్ & రిసర్చ్ లో ప్రపంచస్థాయి సంస్థ
• తెలంగాణ ప్రజలకు ఆఫర్ సమీకృత, నాణ్యత& హొలిస్టిక్ హెల్త్‌కేర్ సర్వీసెస్‌కు

జాతికి అంకితం

సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ మధ్య (85కి.మీ.) రైల్వే లైన్ విద్యుదీకరణతో డబ్లింగ్

• సరాసరి వేగం పొందుటకు సికింద్రాబాద్ నుండి చెన్నై మరియు సికింద్రాబాద్ నుండి బెంగళూరు వరకు ఎలక్ట్రిక్ ఇంజన్ ద్వారా రాకపోకలు.

బై

నరేంద్ర మోడీ

ప్రధానమంత్రి

8 ఏప్రిల్ 2023 | పరేడ్ గ్రౌండ్, సికింద్రాబాద్ | ఉ॥ 11:15గం.లు

గౌరవనీయులైన ప్రముఖుల సమక్షంలో

తమిళ్‌సై సౌందరరాజన్
తెలంగాణ రాష్ట్ర గవర్నర్

కె. చంద్రశేఖర్ రావు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

అశ్విణి వైష్ణవ్
రైల్వేలు, సమాచారం, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యొక్క కేంద్ర మంత్రివర్యులు

జి. కిషన్ రెడ్డి
ఈశాన్య ప్రాంతపు టూరిజం, సాంకేతిక & అభివృద్ధి యొక్క కేంద్రమంత్రివర్యులు

DD NEWS డిడి న్యూస్ పై నేరుగా ప్రసారం వీక్షించగలరు

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

పవర్ ఫైనాన్స్ అదిరిపోయే రిటర్న్స్

- ఏడాదిలో 38 శాతం రాబడి



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి) తమ ఇన్వెస్టర్లకు అదిరిపోయే రాబడిని అందిం చింది. తన డివిడెండ్, షేర్ల పెరుగుదలతో బ్యాంక్ ఎఫ్‌డిల కంటే ఆకర్షణీయ రిటర్న్ ఇచ్చింది. గడిచిన ఏడాదిలో ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.10 డివిడెండ్‌ను అందించింది. అదే సమయంలో షేర్ ధర 30 శాతం పెరిగింది. ఏడాదికి క్రితం పిఎఫ్‌సి షేర్ విలువ రూ.120గా ఉంది. గురువారం ఈ కంపెనీ షేర్ విలువ రూ.156 వద్ద నమోదయ్యింది. 2022 జూన్‌లో ప్రతీ షేర్‌పై రూ.1.25, సెప్టెంబర్‌లో రూ.2,25, నవంబర్‌లో మరో రూ.3, 2023 ఫిబ్రవరిలో రూ.3.50 శాతం చొప్పున పలు సార్లు డివిడెండ్ చెల్లింపులు చేసింది. షేర్ల ధర పెరుగుదల, డివిడెండ్ కలుపుకుంటే నిరకరంగా 38 శాతం రాబడి నమోదయ్యింది. గతేడాదిలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై గరిష్టంగా వడ్డీపై 7 శాతం రాబడి ఉంది. సాంప్రదాయ పెట్టుబడుల కంటే పిఎఫ్‌సి అధిక రిటర్న్‌లను అందించినట్లయ్యింది.

క్వాంటమ్ నుంచి కొత్త ఇ-స్కూటర్



హైదరాబాద్ : ఎలక్ట్రిక్ స్కూటర్ల డిజైన్, తయారీదారు అయినా క్వాంటమ్ ఎనర్జీ కొత్త వేరియంట్లను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. వాణిజ్య డెలివరీలకు వీలుగా 'క్వాంటమ్ బిజినెస్' పేరుతో వీటిని విడుదల చేసింది. మూడేళ్ల పాటు లేదా 90వేల కిలోమీటర్ల వరకు వారంటీని అందిస్తున్నట్లు తెలిపింది. సింగిల్ చార్జింగ్‌తో 130 కిలోమీటర్ల వరకు ప్రయాణించడానికి వీలుందని తెలిపింది. వీటి ధరలు రూ.99,000 నుంచి ప్రారంభం అవుతాయని తెలిపింది.

విక్రయ ప్రక్రియలోనే వైజాగ్ స్టీల్

- బిడ్డర్లతో చర్చలు కొనసాగింపు
- స్టీల్ మంత్రిత్వ శాఖ వర్గాల వెల్లడి



న్యూఢిల్లీ : వైజాగ్ స్టీల్ అమ్మకం ప్రక్రియ కొనసాగు తుందని ఉక్కు మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్ (వైజాగ్ స్టీల్) కొనుగోలుకు ఆసక్తి చూపు తున్న బిడ్డర్లతో కేంద్ర ప్రభుత్వం చర్చలు కొనసాగిస్తుందని ఉక్కు మంత్రిత్వ శాఖ భేటీలో పాల్గొన్న వ్యక్తులు పేర్కొన్నట్లు బిజినెస్ లైన్ ఓ కథనం ప్రచురించింది. ఆ సమాచారం మేరకు.. పెట్టుబడుల ఉపసంహరణలో భాగంగానే గతేడాది సెప్టెంబర్‌లో ఫోర్జ్ వీల్ యూనిట్ కార్యకలాపాలు, నిర్వహణను నిలిపివేశారు. సంస్థ ప్రయివేటీకరణకు వీలుగా లావాదేవీల సలహాదారున్ని కూడా నియమించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) విక్రయ ప్రక్రయను పర్యవేక్షిస్తుంది. ఆర్ఐఎన్ఎల్ ఫోర్జ్ వీల్ ఏడాదికి 80,000 యూనిట్ల సామర్థ్యాన్ని కలిగి ఉంది. "డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ ట్రాక్‌లోనే ఉంది. మెరుగైన ఆర్థిక సాధ్యత కోసం సంస్థను ప్రయివేటు శక్తులకు బదిలీ చేసే ప్రణాళికలు కొనసాగుతున్నాయి. సుమారు 24 ఎకరాల భూమి మానిటైజేషన్ కూడా చేయబడుతుంది." అని ఓ అధికారి పేర్కొన్నారు. ఆర్ఐఎన్ఎల్‌ను అమ్మి తీరుతామని ఇంతక్రితం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, దీపమ్ సెక్రటరీ తూహిన్ కాంత్ పాండే పలు సార్లు స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌లో 100 శాతం వాటాల విక్రయానికి 2021 జనవరిలోనే కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్లే పనిలోనే తాము ఉన్నామని పాండే తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాంట్‌ను ప్రయివేటుకు అమ్మనివ్వబోమంటూ వైజాగ్ స్టీల్ ఉద్యోగులు, కార్మికులు, అక్కడి ప్రజా సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయమూ తెలిసిందే.

జెస్ట్‌మనీలో 100 మందికి ఉద్వాసన

న్యూఢిల్లీ : ఫిన్‌టెక్ సంస్థ జస్ట్‌మనీ తమ 100 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. జెస్ట్‌మనీ కొనుగోలు కోసం ఫోన్‌పే జరిపిన చర్చలు విఫలమవ్వడంతో ఈ నిర్ణయం తీసుకుంది. 20 శాతం మంది ఉద్యోగులను తొలగించినట్లు గురువారం సాయంత్రం ఆ సంస్థ సిబ్బందికి తెలిపింది. ఉద్వాసనకు గురైన వారికి ఒక నెల వేతన పరిహారం, జీవిత బీమా, మానసిక ఆరోగ్య బీమా వంటి ప్రయోజనాలను కల్పిస్తోన్నట్లు సమాచారం. కాగా.. తొలగించిన ఉద్యోగులను ఫోన్‌పే నియమించుకునే అవకాశం ఉంది.

బండి సంజయ్ అరెస్టు అంతా నాటకమే

- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టు అంతా నాటకమేనని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. విద్యార్థుల జీవితాలతో బీజేపీ, బీఆర్ఎస్ ఆడుకుంటున్నాయని విమర్శించారు. పేపర్ లీక్ కాదు... మాస్ కాపీయింగ్ అంటూ పోలీసు కమిషనర్ తేల్చి చెప్పారని గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మెట్టు సాయికుమార్, చరణ్ కౌశిక్‌లతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. బండి సంజయ్ అరెస్టును బీఆర్ఎస్ పక్కా ప్లాన్ ప్రకారం చేసిందన్నారు. కాంగ్రెస్‌ను బలహీనపరిచేందుకు అమిత్‌షా, కేసీఆర్ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచారు

కిరణ్‌కుమార్‌రెడ్డిపై వీహెచ్ ఆగ్రహం

మంత్రి కూడా కానీ కిరణ్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిని చేస్తే.. ఆ విశ్వాసాన్ని మరచిపోయి కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచారని మాజీ ఎంపీ వి హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ఆయన బీజేపీలో చేరడం దుర్మార్గమని చెప్పారు. ఆస్తులను కాపాడుకునేందుకు ఆయన బీజేపీలోకి పోయారని ఎద్దేవా చేశారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవాలి


సుంకేట అన్వేష్‌రెడ్డి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవాలని కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట అన్వేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఉమ్మడి నిజామాబాద్, నల్లగొండ, వరంగల్ జిల్లాతోపాటు పలు ప్రాంతాల్లోని ధాన్యం కల్లాల్లో ఉందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో రూ. 1700 వందలకే రైతులు ధాన్యాన్ని అమ్ముకునే దుస్థితి వచ్చిందని తెలిపారు. రైతులకు తూకం పట్టి కొనుగోలు కేంద్రాల్లోనే ఇవ్వాలని కోరారు.


డిగ్రీకే పీఛే...

- చదువు గురించి కాదు
- నకిలీ డిగ్రీ మాటేంటీ..?
- గుజరాత్ హైకోర్టు తీర్పుతో

దేశప్రజల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు.. సందేహాలు







న్యూఢిల్లీ : భారతదేశంలో ఒక ఎంపీనో, ఎమ్మెల్యేనో కావడానికి ఎలాంటి డిగ్రీ అవసరం లేదు. అంతమాత్రాన ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ ఎన్నికల అఫిడవిట్‌లో నకిలీ పట్టాలను సమర్పిస్తే అది తప్పు కాకుండా పోతుందా? ప్రధాని మోడీ డిగ్రీకి సంబంధించి గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇలాంటి సందేహాలను మరింత పెంచుతున్నదని రాజకీయ విశ్లేషకులు, నిపుణులు, సామాజిక కార్యకర్తలు అంటున్నారు.

విశ్లేషకులు, నిపుణుల అభిప్రాయం ప్రకారం.. భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ లేదా ప్రొవిజన్ లేదా ప్రజాప్రాతినిధ్య చట్టంలోని ఏ సెక్షన్ కూడా ఎంపీలు, ఎమ్మెల్యేల ఎన్నికలకు ఎలాంటి విద్యార్హత షరతుల గురించి మాట్లాడలేదు. అంటే భారతదేశంలో ఎంపీ, ఎమ్మెల్యే కావడానికి ఎలాంటి డిగ్రీ అవసరముండదు. కానీ నకిలీ పట్టా సమర్పించడమంటే తప్పుడు సమాచారమందించి ఓటర్లను తప్పుదోవ పట్టించే పనిని అభ్యర్థి చేశాడని అర్థం. భారతీయ శిక్షా స్మృతిలోని సెక్షన్ 191 ప్రకారం ఇది శిక్షార్హమైన నేరం. సభ్యత్వాన్ని రద్దు చేసే అవకాశం కూడా ఉంటుంది.

ప్రధానమంత్రి మోడీ డిగ్రీ పత్రాలను సమర్పించాలంటూ గుజరాత్ యూనివర్సిటీకి కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) 2016లో ఇచ్చిన ఆదేశాన్ని గుజరాత్ హైకోర్టు ఇటీవలే కొట్టివేసింది. దీనితో పాటు మోడీ డిగ్రీ సర్టిఫికెట్లు కోరిన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు రూ.25,000 జరిమానా విధించిన విషయం విదితమే.

మోడీ సర్టిఫికెట్లపై ప్రజల్లో చర్చ

ఈ తీర్పు తర్వాత మోడీ డిగ్రీ సర్టిఫికెట్ల గురించి ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రధాని మద్దతుదారులు కూడా ఏంటీ తీర్పు అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. మోడీ పట్టా అసలైనదా? నకిలీదా? అనే సందేహం ప్రజల్లో పెరుగుతున్నదని విశ్లేషకులు తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్ కోర్టు ఆదేశాలపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూనే.. ప్రధానికి కనీస విద్యార్హత ఎందుకు అవసరమో ప్రజలకు తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేల విద్యార్హత గురించి భారత రాజ్యాంగం నుంచి పొందిన అవగాహన ఏమి చెబుతుంది? విద్య కంటే, మనం నాయకులను ఏ ప్రమాణాల ఆధారంగా అంచనా వేయాలి? అనే ఆలోచనలు, ప్రశ్నలు దేశ ప్రజల్లో మెదులుతున్నాయి.

పట్టా వివాదం ఎక్కడ మొదలైంది?

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన నాయకుడు, మాజీ న్యాయ మంత్రి జితేంద్ర సింగ్ తోమర్ తన అఫిడవిట్‌లో నకిలీ డిగ్రీని దాఖలు చేశారని ఆరోపణలు వచ్చాయి. అదే సమయంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంలో మంత్రిగా పని చేస్తున్న స్మృతి ఇరానీ కూడా నకిలీ పట్టా కలిగి ఉన్నారని ఆరోపణలు వచ్చాయి. కానీ ఢిల్లీ పోలీసులు జితేంద్ర సింగ్ తోమర్ విషయంలో చూపిన శ్రద్ధ, స్మృతి ఇరానీ విషయంలో అంతగా చూపించలేదు.అనంతరం జితేంద్ర సింగ్ తోమర్‌ను అరెస్టయ్యారు. 2015లో నకిలీ డిగ్రీ కారణంగా ఆయన తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత ఢిల్లీ హైకోర్టు కూడా ఈ ఏడాది ఢిల్లీ శాసనసభలో ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసింది. స్మృతి ఇరానీ నేటికీ కొనసాగుతూనే ఉన్నారు. దీంతో డిగ్రీ పత్రాల గొడవ అక్కడి నుంచి మొదలైంది. ఆప్ నేతలు తమ డిగ్రీలు చూపించి.. ప్రధాని కూడా డిగ్రీ చూపించాలని సవాల్ విసిరారు. మోడీ పట్టా నకిలీదా కాదా అని దేశం తెలుసుకోవాలనుకునే స్థాయికి ఈ సవాలు చేరింది.

మోడీ అఫిడవిట్‌లో విరుద్ధ ప్రకటనలు 2014లో ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో మోడీ తొలి సారిగా తనకు వివాహమైనట్టు అంగీకరించారు. 2014కు ముందు జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం మోడీ తన అఫిడవిట్‌లో పెండ్లి అయినట్టు అంగీకరించలేదు. ఎన్నికల అఫిడవిట్‌లలో పరస్పర విరుద్ధ ప్రకటనలు ప్రజలలోనే కాకుండా ఆ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారుల్లో కూడా కొంత అనుమానాలు రేకెత్తించాయి. తన పెండ్లి గురించి తప్పుడు సమాచారం ఇవ్వగల వ్యక్తి.. తన గురించి కూడా తప్పుడు సమాచారం ఎందుకు ఇవ్వడనే ప్రశ్నలు తలెత్తాయి. ఎన్నికల అఫిడవిట్‌లలో చదువుతో పాటు అందజేసిన ఇతర సమాచారం సరైనదా కాదా అనే సందేహం కూడా ఇక్కడ నుంచే మొదలైంది.

పలు ఆర్టీఐ దరఖాస్తులు నమోదు

2014 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్ ప్రకారం మోడీ 1978లో ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ డిగ్రీని, 1983లో గుజరాత్ యూనివర్సిటీ నుంచి దూర విద్యలో ఎంఏ పట్టా పొందారు. దీనిపై ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ), ఎన్నికల సంఘం(ఈసీ), ఢిల్లీ యూనివర్సిటీ(డీయూ), గుజరాత్ యూనివర్సిటీ(జీయూ)ల్లో అనేక ఆర్టీఐలు దాఖలయ్యాయి. ఈసీని అడగాలని పీఎంఓ సమాధానమిస్తే, ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లోకి వెళ్లి చూడాలని ఈసీ నుంచి సమాధానం వచ్చింది. 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం ఈ సమాచారాన్ని బహిరంగపరచలేమని గుజరాత్ విశ్వవిద్యాలయం బదులిచ్చింది.

కేజ్రీవాల్ లేఖతో స్పందించిన సీఐసీ

ఢిల్లీ నివాసి హన్స్‌రాజ్ జైన్ కూడా డీయూ ఆర్టీఐ దాఖలు చేసి మోడీ డిగ్రీ గురించి ఆరా తీశారు. అతనికి కూడా పూర్తి సమాధానం రాలేదు. ఏప్రిల్ 2016లో, అరవింద్ కేజ్రీవాల్ ప్రధాన సమాచార కమిషనర్ శ్రీధర్ ఆచార్యులుకు చాలా కఠినమైన పదాలతో లేఖ రాశారు. మోడీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు. సీఐసీ ఈ లేఖను ఆర్టీఐ దరఖాస్తుగా పరిగణించింది. ప్రధాని మోడీ డిగ్రీకి సంబంధించిన సమాచారాన్ని తెలియజేయాలని జీయూ, డీయూలను ఆదేశించింది. దీని తర్వాత బీజేపీ నేతలు అమిత్ షా, అరుణ్ జైట్లీ విలేకరుల సమావేశంలో మోడీ బీఏ, ఎంఏ డిగ్రీలను బహిరంగపరిచి అరవింద్ కేజ్రీవాల్ దేశానికి చెడ్డపేరు తెచ్చారన్నారు.

ప్రజాచట్టం ఎలా ఉండాలి?

ప్రజాప్రతినిధులైన ఎంపీ, ఎమ్మెల్యేల ఎన్నికల్లో విద్యార్హత షరతును కొనసాగించాలా వద్దా అనే అంశంపై రాజ్యాంగ పరిషత్‌లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత కూడా భారత్‌లోని అధిక జనాభా ఉన్నత విద్యకు దూరంగా ఉన్నది. అంటే, మనం డిగ్రీలకు ఒక నిబంధన చేస్తే, ఇప్పుడు కూడా పెద్ద సంఖ్యలో జనాభా ప్రజాస్వామ్యానికి దూరమవుతుంది. చదువు చాలా ముఖ్యమని అందరికీ తెలుసు. అయితే ఎన్నికల్లో పోటీ చేయడానికి విద్యను తప్పనిసరి చేయడం అంటే ప్రజాస్వామ్యం నుంచి పెద్ద సంఖ్యలో జనాభాను మినహాయించే వ్యవస్థను సృష్టించడం. ఇది అన్యాయం అవుతుంది. విద్యార్హత వంటి ఏదైనా షరతు విధిస్తే పేద, బడుగు బలహీన ప్రజలు, మహిళలు వంటి పెద్ద జనాభా ఎన్నికల పోటీలో పాల్గొనలేరు. దీంతో భారత ప్రజాస్వామ్యం కాగితాలకు మాత్రమే పరిమితమవ్వాల్సి ఉంటుంది. మరో వారంలో రాజ్యాంగ నిర్మాత జయంతి వస్తున్న సందర్భంలో ఈ విషయం చర్చనీయాంశం కావాల్సిందేనని నిపుణులు, విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

నకి'లీలలు'

- పైసా కొట్టు.. డిగ్రీ పట్టు
- దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా 'ఫేక్' దందా
- ఢిల్లీ నుంచి గల్లీ వరకు పాకిన కల్చర్



దేశంలో డిగ్రీ సర్టిఫికెట్ అంగట్లో సరుకుగా మారింది. పైసా ఉంటే చాలు.. కోర్సుతో సంబంధం లేకుండా ఏ డిగ్రీకి సంబంధించిన ఫేక్ సర్టిఫికెటైన సులభంగా పొందొచ్చు. ఏండ్లుగా కష్టపడి చదవాల్సిన అవసరం లేకుండానే డిగ్రీ పట్టాలు చిటికలో చేతికి వస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఈ నకిలీ సర్టిఫికెట్ల దందా రోజురోజుకూ పెరిగిపోతున్నది. ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ వంటి మహానగరాలతో పాటు ద్వితీయశ్రేణి నగరాలు, చిన్న పట్టణాల వరకూ ఈ ఫేక్ సర్టిఫికెట్ కల్చర్ వ్యాపించింది. దీంతో రేయింబవళ్లు కష్టపడి డిగ్రీ, పీజీ పట్టాలు పొందినవారి శ్రమ గుర్తింపునకు నోచుకోవడం లేదు.

దేశవ్యాప్తంగా అనేక చోట్ల ఫేక్ సర్టిఫికెట్ దందాలు బయట పడ్డాయి. ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో పోలీసులు ఫేక్ సర్టిఫికెట్ తయారీ ముఠా గుట్టు రట్టు చేశారు. ఈ కేసులు ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి దగ్గర నుంచి ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ, రాయలసీమ యూనివర్సిటీ, అన్నా యూనివర్సిటీ-చెన్నై, బెంగళూరు యూనివర్సిటీ, ఛత్రపతి శాహు జి మహారాజ్ యూనివర్సిటీ-కాన్పూర్, రాజస్థాన్ యూనవర్సిటీ ఫర్ హెల్త్ సైన్స్, సిమ్‌బయాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ)-పూణే వంటి ఇతర విశ్వవిద్యాలయాలకు చెందిన డిగ్రీ సర్టిఫికెట్లు, ఎస్సెస్సీ, ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

యూపీలోని నోయిడాలో ఫేక్ డిగ్రీలు, సర్టిఫికెట్లను తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు గతేడాది సెప్టెంబరులో పట్టుకున్నారు. నిందితులు పాట్నకు చెందిన ఆనంద్ శేఖర్, బులంద్‌షహర్‌కు చెందిన చిరాక్ శర్మలు ఈ రాకెట్‌ను నడిపించారు. వారి వద్ద నుంచి వివిధ యూనివర్సిటీలకు చెందిన 85 నకిలీ మార్క్‌షీట్లను, పలు కాలేజీలకు చెందిన 58 ఎన్వెలప్‌లను, ఏడు బ్లాంక్ రిపోర్టు కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక నకిలీ డాక్యుమెంట్ కోసం వారు రూ. 30వేల నుంచి రూ.70 వరకు వసూలు చేశారని పోలీసులు చెప్పారు.

మహారాష్ట్రలో గతేడాది నవంబర్‌లో ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందాలని చూసిన 69 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో 50 మంది మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగులే కావడం 'నకిలీ' సర్టిఫికెట్ల దందాకు అద్దం పడుతున్నది. ఈ 69 మంది ఆరోగ్యశాఖలోని మల్టిపర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపీడబ్ల్యూ) పరీక్షలో ఉత్తీర్ణత సాధించినవారు. వీరు ఫేక్ సీజనల్ స్ప్రేయింగ్ సర్టిఫికెట్‌ను (ఈ సర్టిఫికెట్ ఉంటే రిజర్వేషన్ పొందే వీలుంటుంది) పొందినట్టు ఆరోపణలు రావడంతో నకిలీ బాగోతం బయటపడింది.

విద్యార్థులపై క్రమశిక్షణ చర్యను ఎత్తివేయండి

ఢిల్లీ వర్సిటీ అధికారులకు విద్యావేత్తల వినతి

న్యూఢిల్లీ : 2002 గుజరాత్ అల్లర్లపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించినందుకు విద్యార్థులపై తీసుకున్న క్రమశిక్షణా చర్యను ఎత్తివేయాల్సిందిగా 59 మంది విద్యావేత్తలు ఢిల్లీ యూనివర్సిటీ అధికారులను కోరారు. ఈ మేరకు వారు యూనివర్సిటీ ఛాన్సలర్ యోగేష్ సింగ్‌కు లేఖ రాశారు. డాక్యుమెంటరీ ప్రదర్శనపై దేశంలో అధికారిక నిషేధమేమీ అమలులో లేనందున చర్యలు సబబు కావని వారు తెలిపారు. ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు అపూర్వానంద్, సతీష్ దేశ్‌పాండే, నందినీ సుందర్, ఇరా రాజా, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్ సుచిత్రాసేన్, విశ్వభారతి ప్రొఫెసర్ సుదీప్త భట్టాచార్య తదితరులు ఈ లేఖపై సంతకాలు చేశారు. డాక్యుమెంటరీని ప్రదర్శించిం దుకు సంవత్సరం పాటు పరీక్షలు రాయకుండా ఇద్దరు విద్యార్థులపై యూనివర్సిటీ అధికారులు నిషేధం విధించారు. మరో ఆరుగురిపై ఇతర క్రమశిక్షణా చర్యలు సిఫార్సు చేశారు. విద్యార్థులు నిషేధం విధించేంత తీవ్రమైన నేరం చేశారా అని విద్యావేత్తలు తమ లేఖలో వర్సిటీ ఛాన్సలర్‌ను ప్రశ్నించారు. 'ఎక్కడి నుండైనా సమాచారాన్ని తీసుకుని దానిని వ్యక్తపరిచే హక్కు విద్యార్థులు, అధ్యాపకులకు ఉంటుందన్న విషయం మీకు తెలియనిది కాదు. వారు పెద్దలు. ఏం చేయాలో వారికి మనం చెప్పనక్కర లేదు. ముస్లింల పట్ల బీజేపీ వైఖరిని డాక్యుమెంటరీ ఎత్తిచూపింది. దానిని ప్రదర్శించడం ఎందుకు ప్రమాదకరమో మాకు అర్థం కావడం లేదు' అని వారు పేర్కొన్నారు. డాక్యుమెంటరీ ప్రదర్శన ఎలాంటి హింసకు, ఆందోళనకు దారి తీయలేదని గుర్తు చేశారు. భద్రతా సిబ్బంది జోక్యం చేసుకొని దానిని బలవంతంగా అడ్డుకొని నిలిపి వేయకుండా ఉంటే అంతా శాంతియుతంగా జరిగి ఉండేదని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. గుజరాత్ అల్లర్లకు ప్రధాని నరేంద్ర మోడీయే బాధ్యుడంటూ జనవరి17న బీబీసీ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో కేంద్రప్రభుత్వం ఐటీ నిబంధనల కింద తనకున్న అధికారాలను ఉపయోగించుకొని డాక్యుమెంటరీని ప్రదర్శించవద్దని జనవరి 20న యూట్యూబ్, ట్విటర్‌లకు హుకుం జారీ చేసింది. మరోవైపు దేశ రాజధానిలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ, ముంబయిలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ యూనివర్సిటీలలో డాక్యుమెంటరీ ప్రదర్శనలు జరిగాయి. జనవరి 28న డాక్యుమెంటరీని ప్రదర్శించేందుకు సిద్ధపడిన 24 మంది ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులను పోలీసులు నిర్బంధించి, గంట తర్వాత విడిచిపెట్టారు. ఆ తర్వాత యూనివర్సిటీ క్రమశిక్షణా సంఘం ఇద్దరు విద్యార్థులపై పరీక్షలకు హాజరు కాకుండా నిషేధం విధించింది.

తక్కువ విద్యార్హతలు కలిగిన ప్రధాని దేశానికి ప్రమాదకరం : మనీష్ సిసోడియా

న్యూఢిల్లీ : తక్కువ విద్యార్హతలు కలిగిన ప్రధాని దేశానికి ప్రమాదకరమని ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, లిక్కర్ కుంభకోణం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న మనీష్ సిసోడియా పేర్కొన్నారు. జైలు నుంచి శుక్రవారం ఆయన ప్రధాని మోడీకి లేఖ రాశారు. ఈ లేఖను ఢిల్లీ ముఖ్య మంత్రి కేజ్రీవాల్ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ఏదో ఒకటి సాధించాలని నేటి యువత ఆకాంక్షిస్తుంటారు. అవకాశాల కోసం వెతుకుతుంటారు. వారు ప్రపంచాన్ని గెలవాలని కోరుకుంటారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అద్భుతాలు సృష్టించాలని భావిస్తారు. అయితే తక్కువ విద్యార్హతలున్న ప్రదానికి నేటి యువత ఆకాంక్షను నెరవేర్చగలరా అని సిసోడియా ఆ లేఖలో ప్రశ్నించారు. రోజురోజుకి శాస్త్ర సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయని, కృత్రిమ మేథస్సు (ఎఐ) గురించి ప్రపంచం మాట్లాడుతోందని అన్నారు. మురికి కాలువలోని డర్టీ గ్యాస్ ని టీ, ఫుడ్ తయారు చేయడానికి ఉపయోగించవచ్చని ప్రధాని చెప్పడాన్ని వింటే తన గుండె తరుక్కుపోతోందని, మేఘాల వెనక ఉన్న విమానాలను రాడార్లు గుర్తించలేవనే వ్యాఖ్యలతో పాఠశాల, కళాశాల విద్యార్థులను ప్రధాని ఎగతాళి చేస్తున్నారని సిసోడియా లేఖలో పేర్కొన్నారు.

మండుటెండలో 'ఉపాధి'

రెండు పూటలు అటెండెన్స్

- వేసవి భత్యానికి మంగళం
- గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కేంద్రం నిర్ణయం
- పనిభారంతో సొమ్మసిల్లుతున్న కూలీలు
- గతంలో లాగే కొనసాగించాలని డిమాండ్



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతోంది. మండుటెండలో సైతం రెండు పూటలా పనులు చేయాల్సిందేనని ఇప్పటికే అల్టిమేటం జారీ చేసింది. అలాగే, కొత్త సాఫ్ట్‌వేర్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేస్తేనే కూలి డబ్బులు చెల్లిస్తామని తేల్చి చెబుతోంది. వేసవి భత్యానికీ మంగళం పాడింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలతో ఉపాధి కూలీలు ఆందోళన చెందుతున్నారు.. కాగా, గతంలో లాగే ఉపాధి హామీని కొనసాగించాలని కూలీలు కోరుతున్నారు.

కేంద్ర నిబంధనలు పాటిస్తున్నాం

ఉపాధి హామీ పనులు కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో నడుస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఇక నుంచి రెండు పూటలా పని చేయాలి. అప్పుడే కూలీల ఖాతాల్లో పూర్తి వేతనం జమ అవుతుంది. భవిష్యత్తులో కూలీల సంఖ్య తగ్గే అవకాశం కూడా ఉంటుంది.

– ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా డీఆర్‌డీఏ పీడీ

ఉమ్మడి రంగారెడ్డి జిలాల్లో 2,65,352 జాబ్ కార్డులు ఉన్నాయి. 6,90,298 మంది కూలీలు ఉన్నారు. 5,30,294 మంది ఈ ఏడాది పనులకు వెళ్లారు. రంగారెడ్డి జిల్లాలో 1.65 లక్షల జాబ్ కార్డులు ఉండగా రెండు లక్షల మంది పనులకు వెళ్తున్నారు. వికారాబాద్ జిల్లాలో 87వేల జాబ్‌కార్డులు ఉండగా నాలుగు లక్షల మంది కూలీలు ఉన్నారు. నిర్విరామంగా కూలి పనులకు వెళ్లే వారు లక్షా 20 వేల మంది ఉన్నారు. వికారాబాద్ జిల్లాలో ఉపాధి హామీ పనులపై ఎక్కువగా ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గతేడాది వంద రోజుల ఉపాధి కల్పనలో రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. కానీ ప్రస్తుతం ఉపాధి హామీ పనుల నిర్వహణ పూర్తిగా కేంద్రం తన ఆధీనంలోకి తీసుకున్నది. రోజుకో మార్పు తీసుకొచ్చి కూలీలపై పనిభారం పెంచుతోంది. వేసవి కాలంలో కూడా రెండు పూటలు పని చేయాలని, లేదంటే కూలి డబ్బులు రావంటూ ఆదేశాలు జారీ చేసింది.

వేసవి భత్యానికి మంగళం

ఎండాకాలంలో పనులు చేసే కూలీలకు వేసవి భత్యం కింద మూడు నెలల పాటు సగటున 25 శాతం వేతనం అదనంగా చెల్లించాలి. అయితే ఉపాధి పనులు పూర్తిగా కేంద్రం ఆధీనంలోకి వెళ్లడంతో వేసవి భత్యం లేకుండా చేసింది. కూలీలు చేసిన పనిని కొలతలు ఆధారంగా లెక్కించి రోజుకు రూ.245 వేతనం చెల్లించాలి. అయితే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కష్టపడుతున్నా సగటు కూలి రూ.150 నుంచి రూ.190 మధ్యనే వస్తుంది. ప్రస్తుతం ఎండలు ఉండటంతో నేలలు గట్టిబారాయి. ఎంత కష్టపడినా వచ్చే డబ్బులు గిట్టుబాటు కావడం లేదని కూలీలు ఆవేదన చెందుతున్నారు.

ఉపాధి పనులు వేసవి కాలంలో ఉదయం 6 నుంచి 11 గంటల వరకు జరుగుతుండేవి. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన ఉత్తర్వుల మేరకు జాబ్ కార్డు ఉన్న కూలీల కుటుంబాల వారికి కేటాయించిన వంద రోజుల పని దినాల్లో ఉదయం 6 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధిగా పనులకు హాజరు కావాలి. ఎంత మంది పనులకు వచ్చారనే విషయాన్ని ఉపాధి హామీ మేట్లు ఉదయం ఒకసారి, మధ్యాహ్నం మరోసారి మాస్టర్‌లో నమోదు చేయాలి. ఇప్పటికే స్థానికంగా పనులు లేక కొన్ని గ్రామాల్లోని కూలీలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.

రెండు పూటలా అటెండెన్స్

రెండు పూటలా పని విధానంతో గ్రామం నుంచి పని ప్రదేశాలకు సుమారు రెండు, మూడు కిలోమీటర్లు రెండుసార్లు తిరగలేక కూలీలు పని ప్రదేశంలోనే ఉండాల్సి వస్తుంది. ఉదయం ఉపాధి పనుల్లో ఉంటూ.. మధ్యాహ్నం నుంచి వ్యవసాయ పనులు, పశువును మేపడానికి వెళ్లేవారు.

ఇప్పుడు ఆ అవకాశం ఉండదని కూలీలు వాపోతున్నారు. కేంద్రం కొత్తగా ఇచ్చిన ఈ నిబంధనలను రద్దు చేయాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.



ప్రపంచ గమనం

బీటలువారుతున్న డాలరు ఆధిపత్యం!

అమెరికాలో సిలికాన్ వ్యాలీ బ్యాంకు పతనం, అనేక ఇతర బ్యాంకులు కూడా పతనం అంచున వేలాడటం, క్రెడిట్ సూస్సేని బలవంతంగా దివాళాతీయకుండా సొంతం చేసుకోవటంవంటి విషయాలు ఆ దేశ ఆర్థిక వ్యవస్థ అనారోగ్య స్థితినే కాకుండా ప్రపంచ ద్రవ్య వ్యవస్థ స్థిరత్వానికి సంబంధించిన సమస్యలను, ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా డాలరు పోషిస్తున్న పాత్రను చర్చనీయాంశం చేస్తున్నాయి. పుతిన్ ప్రభుత్వం ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ప్రకటించిన తరువాత అమెరికా, ఐరోపా యూనియన్ దేశాలు రష్యా కేంద్ర బ్యాంకుకు చెందిన 300బిలియన్ డాలర్ల ఫైనాన్షియల్ ఆస్తులను ఘనీభవింపజేశాయి. అమెరికా తీసుకున్న ఇటువంటి చర్యపై డాలరు ఆధిపత్యం కారణంగా పెద్దగా చర్చ జరగకపోయినా ప్రపంచ దేశాల కేంద్ర బ్యాంకులు వణికిపోయాయి. రష్యాలాంటి అగ్రరాజ్యానికే ఇలా జరిగితే భవిష్యత్తులో అమెరికాకు నచ్చని ఏ దేశానికైనా నిస్సందేహంగా ఇలా జరుగుతుంది. ఇప్పటికే ఇరాన్‌కు ఇటువంటి అనుభవం ఉంది. ట్రంప్ పాలనలో ఐరోపా రాజ్యాలు అభ్యంతరం తెలిపినప్పటికీ డాలరు ఆధిపత్యం కారణంగా అమెరికా ఏకపక్షంగా ఇరాన్‌పై ఆంక్షలను విధించింది.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య జరిగిన చర్చలలో ప్రధానంగా చోటుచేసుకున్న అంశం గురించి మీడియా పెద్దగా పట్టించుకోని విషయాన్ని ప్రముఖ పాత్రికేయుడు ఫరీద్ జకారియా వాషింగ్టన్ పోస్టు పత్రికలో పేర్కొన్నాడు. అదే చర్చల అనంతరం పుతిన్ చేసిన ప్రకటన: "రష్యాకు, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు మధ్య జరిగే వ్యాపార లావాదేవీలను చైనీస్ కరెన్సీ యువాన్‌ను రిజర్వ్ కరెన్సీగా చేసుకుని జరుపుకుంటాం". అంతర్జాతీయ ఫైనాన్షియల్ వ్యవస్థలో డాలరు ఆధిపత్యానికి గండి కొట్టటమే లక్ష్యంగా ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా, ఆ దేశానికి చమురు, గ్యాస్ వంటి ఇంధన వనరులను అత్యంత అధికంగా ఎగుమతి చేస్తున్న రష్యాలు పని చేస్తాయనే ఉద్దేశం ఈ ప్రకటన వెనుక ఉన్నదని జకారియా విశ్లేషించాడు.

ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా డాలరు స్థానంలో మరొక కరెన్సీ రాకపోవచ్చు కానీ అది పలుచోట్ల దెబ్బతిని అనివార్యంగా బలహీనపడుతుంది. ఇటు వంటి ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. చైనా, రష్యాలు తమ వాణిజ్యాన్ని గణనీయంగా తమతమ కరెన్సీలలోనే సాగిస్తున్నాయి. సౌదీ అరేబియా నుంచి చైనా దిగుమతి చేసుకుంటున్న చమురుకు చైనా యువాన్‌లోనే చెల్లింపులు జరుపుతోంది. 50 సంవత్సరాల తరువాత సౌదీ అరేబియా మొట్టమొదటిసారిగా తన చమురు ఎగుమతులకు అందుకునే చెల్లింపుల లో డాలరు కాకుండా మరో కరెన్సీని అంగీకరిస్తోంది. చైనా నుంచి ఎల్ఎన్జీ కొనుగోలు చేసినప్పుడు ఫ్రెంచ్ కంపెనీ టోటల్ ఎనర్జీస్ చైనాకు యువాన్ లోనే చెల్లింపులు జరిపింది. లాటిన్ అమెరికాలో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థ బ్రాజిల్‌తో చైనాకు సాలీనా 150 బిలియన్ డాలర్ల వాణిజ్యం ఉంది. బ్రాజిల్‌కు చైనా ఆవిధంగా అత్యంత గరిష్ట వాణిజ్య భాగస్వామి. ఈ రెండు దేశాలు తమతమ కరెన్సీలలోనే తమ వాణిజ్యాన్ని కొనసాగించుకోవాలని నిర్ణయించటం కూడా డాలరు ఆధిపత్యానికి దెబ్బగా పేర్కొనవచ్చు. అంతే కాదు అమెరికా ఆధిపత్యంతో కొనసాగుతున్న అంతర్జాతీయ చెల్లింపుల, మెస్సేజింగ్ వ్యవస్థ స్విఫ్ట్‌కు ప్రత్యామ్నాయంగా చైనా ఒక వ్యవస్థను నెల కొల్పబోతోంది. అంతేకాక త్వరలో బ్రిక్స్ (బ్రాజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) దేశాల ఆధ్వర్యంలో బ్రిక్స్ కరెన్సీ కూడా వచ్చే అవకాశం కనపడుతోంది.

గతంలో బ్రిటీష్ వలస పాలనతో ప్రాబల్యంలోకి రావటం, వలసలపై ఆధిపత్యం కోల్పోయాక పౌండ్ స్టెర్లింగ్ బలహీనపడటం ఎలా జరిగిందో అలాగే రెండవ ప్రపంచ యుద్ధానంతరం పెట్టుబడిదారీ ప్రపంచంపై అమెరికా ఆధిపత్యంతోపాటు డాలరు ఆధిపత్యం కూడా ఆవి ర్భవించింది. నేడు అమెరికన్ డాలరు ఆధిపత్యంపై విసురుతున్న సవాలు వాస్తవంలో ప్రపంచం మీద అమెరికా సామ్రాజ్య వాదం చలాయిస్తున్న ఆధిపత్యంపైన విసురుతున్న సవాలుగా ఉంది. ఇది "ఏక ధ్రువ ప్రపంచం" నుంచి "బహుళధ్రువ ప్రపంచం"గా పరిణామం చెందే ప్రక్రియ. డాలరు ఆధిపత్యం శాశ్వతం అని నమ్మటం అంటే వర్తమాన ఏక ధ్రువ ప్రపంచం శాశ్వతం అని నమ్మటమే. "ఏక ధ్రువ" ప్రపంచం "అనేక ధ్రువాలు"గా పరిణ మించటం కాదు ప్రజాస్వామిక వాదులు కోరుకోవలసింది. కావలసింది ధ్రువాలు అనేవే లేని ప్రపంచం. దేశాలు తమ స్థానిక, ద్వైపాక్షిక లేక బహుళ అవసరాలను అంగీకరిస్తూ తమతమ కరెన్సీలలో వాణిజ్యాన్ని కొనసాగించు కోవటమే సముచితంగా ఉంటుంది.


- నెల్లూరు నరసింహారావు

రాష్ట్రంపై కేంద్రానిది ముమ్మాటికీ వివక్షే

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో రాజకీయ అస్థిరత సృష్టించేందుకు బీజేపీ కుట్రలు పన్నుతున్నదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న 14 జాతీయ రహదారుల సంగతి ఏంటని ప్రశ్నించారు. కొత్త జిల్లాలకు నవోదయ విద్యాలయాలు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాని నరేంద్రమోడీ ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. యువతలో మతతత్వ బీజాలు నాటేందుకు బీజేపీ కేంద్ర, రాష్ట్ర నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పుడున్న బీజేపీ వాజ్‌పేయి, అద్వానీల కాలంనాటిది కాదనీ, ఈ బీజేపీ కుట్రలు, కుతంత్రాలతో నిండిపోయిందని విమర్శించారు. కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ పెట్టాలని డిమాండ్ చేశారు.



బోయినపల్లితో గెల్లు భేటీ

రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ గెల్లు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్రంలో టూరిజం అభివద్ధికి కషి చేయాలని సూచించారు.

ఇక 24 గంటలూ షాపుల్ని తెరుచుకోవచ్చు..


- జీవో జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇప్పటి వరకూ నిర్ణీత వేళల్లో మాత్రమే తెరుచుకునే షాపులు, దుకాణ సముదాయాలు ఇక నుంచి 24 గంటలపాటూ తెరుచుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఈ మేరకు కార్మిక, ఉపాధి కల్పనా శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాణి కుముదిని ఉత్తర్వులు జారీ చేశారు. తద్వారా రాష్ట్రమంతటా వ్యాపారులు, చిరు వ్యాపారులు తమ షాపులను 24 గంటల్లో ఎప్పుడైనా తెరుచుకునేందుకు వీలు కల్పించారు.

బిజెపిలోకి కిరణ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపిలో చేరారు. శుక్రవారం నాడిక్కడ బిజెపి ప్రధాన కార్యాలయంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి సమక్షంలో ఆయన బిజెపి కండువా కప్పుకున్నారు. కిరణ్ కుమార్ రెడ్డికి ప్రహ్లాద్ జోషి, బిజెపి ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తమ కుటుం బానికి నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌తో అనుబంధముందని, తమ ఎదుగుదలకు కారణమైన పార్టీని వీడాల్సి వస్తుందని ఎన్నడూ అనుకోలేదన్నారు. తమ తప్పు లేదు, ఓటు వేయని ప్రజలదే తప్పనే మనస్తత్వం కాంగ్రెస్ నాయకత్వంలో ఉందన్నారు. ఈ కారణంతోనే తాను పార్టీని వీడుతున్నట్లు చెప్పారు. ఆ తరువాత బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాను మర్యాదపూర్వకంగా కలిశారు.




సిలబస్‌లో మార్పులు, మతపరమైన దాడులపై

బనారస్ వర్శిటీలో నిరసనలు



వారణాసి: దేశంలో పెరుగుతున్న మతోన్మాదం, సిలబస్‌లో మార్పులకు వ్యతిరేకంగా గురువారం బనారస్ యూనివర్శిటీ (బిహెచ్‌యు) విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. బీహార్‌లో చారిత్రిక మదర్సా దహనం, ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యాంశాల్లో మార్పులను వారు ఖండించారు. విశ్వ విద్యాలయంలోని లంక గేట్‌వద్ద విద్యార్థులు పెద్ద సంఖ్యలో గుమికూడి 'సద్భావన వర్థిల్లాలి', 'హిందూ, ముస్లిం, సిక్కు, క్రిస్టియన్ ఐక్యత వర్థిల్లాలి', 'హిందూ, ముస్లిం భాయి భాయి', 'లౌకికవాదం వర్థిల్లాలి' అంటూ బిగ్గరగా నినదించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై బనారస్ వర్శిటీ విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు,పౌర సమాజం ఎప్పటికప్పుడు గళమెత్తుతారు. గతంలో వివక్షాపూరిత పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ) కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా రుద్దేందుకు ప్రయత్నించినప్పుడు దానికి వ్యతిరేకంగా బనారస్ వర్శిటీ ముందుండి పోరాడింది. కొందరు జైలుకు కూడా వెళ్లారు. తాజాగా ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల్లో ప్రతిపాదిత మార్పులపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్లపైకి వచ్చారు. నిరసనలో పాల్గొన్న యూనివర్సిటీ పూర్వ విద్యార్థి ధనుంజయ్ సగ్గు న్యూస్‌క్లిక్‌తో మాట్లాడుతూ, బీహార్‌లో ఒక పురాతన మదర్సాను తగులబెట్టడం ద్వారా దేశంలో మత సామరస్యానికి, పరస్పర సోదర భావానికి విఘాతం కలిగించాలని కొన్ని శక్తులు యత్నిస్తున్నాయని అన్నారు. ఇటువంటి ఘటనలు నాగరిక, ప్రజాస్వామ్య సమాజానికే మాయని మచ్చ, మానవాళికే అవమానం అని పేర్కొన్నారు. దేశంలో తీవ్ర రూపం దాల్చిన నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైన మోడీ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు మతతత్వ ఎజెండాను ముందుకు తెస్తోందని, దీనిని తిప్పికొట్టాల్సిన బాధ్యత యువతపై ఉందని ఆయన అన్నారు. బిహెచ్‌యు విద్యార్థి అపరాజిత వట్లాడుతూ, వారంతా చదివి పెరిగిన ఈ సిలబస్ ఈ రోజు ఎందుకు పనికిరాకుండా పోయిందో తెలపాలని అన్నారు. దీని ద్వారా వారు ఏ ఎజెండాను ప్రచారం చేస్తున్నారో జనానికి తెలుసు. వర్తమానాన్ని, భవిష్యత్తును మార్చగలం, చరిత్రను మార్చలేం. ఈ విషయం వారికి ఎందుకు తలకెక్కడం లేదు? అని సూటిగా ప్రశ్నించారు. మధ్యయుగ భారత దేశ చరిత్ర నుండి మొఘలుల కాలాన్ని అదృశ్యం చేస్తే 1857 తిరుగుబాటులో బహదూర్ షా జాఫర్ గురించి ఎలా తెలుస్తుందని ఆమె అడిగారు. ఆ యుగం గురించి మీరు తెలపకపోతే కబీర్ దాస్, సూర దాస్, తులసీదాస్, రవిదాస్ వంటి గొప్ప వ్యక్తుల గురించి మీకు ఎలా తెలుస్తుంది? నిరాల, సుమిత్రానందన్ పంత్, ఫిరాక్ గోరఖ్‌పురి గ్రంథాలను తొలగిస్తే హిందీలో పెద్ద శూన్యత ఏర్పడుతుంది. ఇటువంటి చర్యలు విద్య, సాహిత్యాలకు వ్యతిరేకం మాత్రమే కాదు, విజ్ఞానానికి, దేశ సమైక్యత, సమగ్రతలకు కూడా వ్యతిరేకమని అన్నారు.

బిహెచ్‌యులో రిసెర్చి స్కాలర్ రోష్ని మాట్లాడుతూ, 'పుస్తకాల్ని మనం కాల్చివేస్తే, చివరికి అవి మనల్ని కాల్చివేస్తాయి' అన్న హెన్రిచ్ హీన్ రాసిన సుప్రసిద్ధ కొటేషన్‌ను ఉటంకించారు. 1933 మే 10న జర్మనీలో తర్కశాస్త్రం, విజ్ఞానం, నాలెడ్జికి సంబంధించిన పుస్తకాలను తగులబెడుతూ నాజీ హిట్లర్ మూకలు గంతులేశాయి. ఈ ఘటన తరువాత ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త రాబర్ట్ ఐన్ స్టీన్ జర్మనీని వీడి వెళ్లిపోయారు. బీహార్‌లో మదర్సాలను, లైబ్రరీలను మతోన్మాదులు తగులబెట్టినప్పుడు జర్మనీలోని ఆ భయంకర రాత్రిని మనం గుర్తుకుతెచ్చుకోవాలి అని ఆయన అన్నారు. మరో నిరసనకారుడు ధనుంజయ్ త్రిపాఠి మాట్లాడుతూ, నేడు దేశాన్ని మితవాద భావజాలం కమ్మేస్తున్నది. ఇతర మతాల వారిని, వారి ఆలోచనలను, అవగాహనను చంపేస్తున్నారు. సంఘ్‌పరివార్ మూకలు ఇసుకలో తలదూర్చిన ఉష్ట్ర పక్షి బాపతులా వ్యవహరిస్తూ, చరిత్రలో నాగరికతను, ప్రగతిశీలతను చెరిపేయాలని చూస్తున్నాయి. సిలబస్‌లోని పాఠాలను మతపరంగా, అహేతుకమైన రీతిలో తొలగించేస్తున్నారు. శాస్త్రీయతకు, ప్రగతిశీలతకు సంఘ్‌పరివార్ వ్యతిరేకం, అయితే, భారతదేశ ఆలోచన విభిన్నజాతులు, మతాలు, సంస్కృతుల సహజీవనం, పురోగతిని కోరేదిగా ఉంది.





హైదరాబాద్‌లో తుది మెరుగులు దిద్దుకుంటున్న అంబేద్కర్ విగ్రహం...

కేఎస్ హరి

మీడియా వన్‌పై తీర్పును స్వాగతించిన జర్నలిస్టు సంఘాలు

- సీల్డ్ కవర్‌పై హెచ్చరికల ప్రభావం చూడాల్సి వుందని వ్యాఖ్య

న్యూఢిల్లీ : మలయాళం వార్తా చానెల్ మీడియావన్‌పై కేంద్ర ప్రభుత్వ నిషేధాన్ని కొట్టివేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ఎజె), ఢిల్లీ జర్నలిస్టుల యూనియన్ (డియుజె) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) స్వాగతించాయి. కానీ సీల్డ్ కవర్ పద్ధతిపై హెచ్చరికలను ఆందోళనతో గమనించాయి. సిఎఎ నిరసనలను, ఢిల్లీ అల్లర్లపై మీడియా వన్ చాలా విస్తృత కవరేజీ ఇచ్చింది, ఆ సమయంలోనే 2020 మార్చిలో 48గంటల పాటు చానెల్ ప్రసారాలను కూడా నిలిపివేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛపై ఇలా ఆంక్షలు విధించడం వల్ల పౌరులు కూడా అదే రీతిలో ఆలోచించాల్సిన పరిస్థితి వస్తుందని సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలను జర్నలిస్టు సంఘాలు స్వాగతించాయి. సామాజిక, ఆర్థిక రాజకీయాల నుండి రాజకీయ సైద్ధాంతిక భావజాలం వరకు అన్ని అంశాలపై ఒకే రకమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చడం ప్రజాస్వామ్యానికి తీరని ముప్పు అని కోర్టు వ్యాఖ్యానించడం పట్ల జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ప్రభుత్వ సంస్థలన్నీ చాలా తరచుగా సీల్డ్ కవర్ పద్ధతిని ఉపయోగిస్తూ వుంటాయని, ముఖ్యంగా యుఎపిఎ కేసుల్లో ఇది ఎక్కువ చూస్తుంటామని ఎన్ఎజె-డియుజె పేర్కొన్నాయి. ఇలా సీల్డ్ కవర్‌ను అందచేయడం వల్ల తమపై ఎందుకు అభియోగాలు మోపారో నిందితులకు తెలుసుకునే అవకాశాన్ని తిరస్కరించడమే అవుతోందని జర్నలిస్టు యూనియన్లు పేర్కొన్నాయి. దాంతో వారికి తమ వాదన వినిపించడం కష్టంగా మారుతోంది. అంతిమంగా వారికి న్యాయాన్ని తిరస్కరించడానికి దారితీస్తోంది. ఇటువంటి ఈ పద్ధతిపై సుప్రీం కోర్టు విమర్శలు చేయడం స్వాగతించదగ్గ పరిణామమని ఆ యూనియన్లు వ్యాఖ్యానించాయి. అయితే ఇటువంటి కేసుల్లో నిందితుడికి నేరుగాసమాచారం ఇవ్వడం కన్నా అమికస్ క్యూరీని నియమించి వారికి ఇవ్వాలని సూచించడం ద్వారా సుప్రీంకోర్టు తన వ్యాఖ్యలను సమతుల్యం చేసింది. తాజాగా చేసిన ఈ సూచనతో భవిష్యత్తులో కేసులు ఎలా ప్రభావితమవుతాయో చూడాల్సి వుంది. అయితే మొత్తంగా బహిరంగ న్యాయం కోసం జరిగే న్యాయ పోరాటంలో ఈ తీర్పు ఒక ముందడుగు అని ఎన్ఎజె, డియుజె, ఎపిడబ్ల్యుజెఎఫ్ అభివర్ణించాయి.

గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు

జెరూసలెం : ఇజ్రాయెల్ సైన్యం లెబనాన్‌పై వైమానిక దాడికి దిగింది. ప్రస్తుతం లెబనాన్‌పై దాడి చేపడుతున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం శుక్రవారం ఉదయం ఓ ప్రకటనలో తెలిపింది. దక్షిణ ఓడరేవు నగరమైన టైర్‌లోని శరణార్థి శిబిరం సమీపంలో పేలుళ్లు జరిగినట్లు లెబనాన్ మీడియా కూడా ధ్రువీకరించింది. గురువారం అర్ధరాత్రి పాలస్తీనాలోని గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులకు పాల్పడింది. లెబనాన్ నుంచి హమాస్ తీవ్రవాదులు తమ దేశంపై రాకెట్లతో దాడులకు పాల్పడంతోనే తాము వైమానిక దాడులు చేసినట్లు తెలిపింది. జెరూసలెంలోని అల్-అక్సా మసీదులో పాలస్తీయన్లపై ఇజ్రాయెల్ పోలీసులు రబ్బరు పూత పూసిన ఇనుప బుల్లెట్లు, గ్రెనేడ్‌లతో దాడికి దిగన సంగతి తెలిసిందే. అనంతరం ఈ దాడులు జరగడం గమనార్హం. లెబనాన్ భూభాగం నుంచి 34 రాకెట్లతో తమ దేశంపైకి దాడికి పాల్పడినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. అయితే వాటిలో 25 రాకెట్లను తమ రక్షణ వ్యవస్థ అడ్డుకుందని, మరో ఐదు ఇజ్రాయెల్ భూభాగంలో పడినట్లు పేర్కొంది. హమాస్ చర్యకు ప్రతిస్పందనగా వారికి చెందిన రెండు సొరంగాలు, రెండు ఆయుధ తయారీ స్థలాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. లెబనాన్ చర్యలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు మాట్లాడుతూ.. బాధ్యులు తగిన మూల్యం చెల్లించుకుంటారని ప్రకటన చేసిన గంటల వ్యవధిలోనే గాజా స్ట్రిప్‌పై దాడులు జరగడం గమనార్హం. అయితే లెబనాన్ లేదా గాజాలో ప్రాణనష్టానికి సంబంధించి ఎలాంటి సమాచారం అందలేదు.కాగా ఇజ్రాయల్ వ్యాప్తంగా ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిలీల ఆవాసాలకు సమీపంలో జరిగిన పాలస్తీనా జాతీయుని కాల్పుల్లో ఇద్దరు మహిళలు మరణించారు.

మరొకరు గాయపడ్డారు. ఈ విషయాన్ని ఇజ్రాయిల్ వైద్యులు ప్రకటించారు. వెస్ట్ బ్యాంక్‌లో వారాల తరబడి అసాధారణంగా నెలకొన్న అశాంతి, ఉద్రిక్తతల తర్వాత జరిగిన ఈ దాడితో జెరూసలేంలోని ఉద్రిక్తతలు ఆక్రమిత భూభాగానికి కూడా పాకినట్లు తెలుస్తోంది. ఇజ్రాయిల్ ఉత్తర, దక్షిణాది సరిహద్దుల్లో ప్రశాంత పరిస్థితులు నెలకొన్నా లెబనాన్‌పై తెల్లవారు జామున ఇజ్రాయిల్ దాడులతో ఘర్షణలు కొత్త దశకు చేరుకున్నాయని భయపడుతున్నారు. గురువారం లెబనాన్ నుండి వరుసగా వచ్చిన రాకెట్ల దాడికి ప్రతిగా ఈ దాడులు జరిగాయని భావిస్తున్నారు. జెరూసలేంలోని అల్ అక్సా మసీదు వద్ద ఇజ్రాయిల్ పోలీసుల దాడులతో అరబ్ ప్రపంచం వ్యాప్తంగా ఆగ్రహాలు వ్యక్తమయ్యాయి.

కోరలు చాస్తున్న కోవిడ్

- 6 వేలు దాటిన కేసులు
- అప్రమత్తంగా ఉండాలన్న కేంద్ర ఆరోగ్యశాఖ

న్యూఢిల్లీ : కోవిడ్ మహమ్మారి దేశంలో మరోమారు కోరలు చాస్తోంది. రోజువారీ కేసులు క్రమంగా పెరుగుతూపోతున్నాయి. శుక్రవారం ఉదయం 10 గంటలకు గడిచిన 24 గంటల్లో 6050 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గత 203 రోజుల్లో ఇదే అధికం. దీంతో క్రియాశీల కేసుల సంఖ్య 28,303కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. గతేడాది సెప్టెంబరు 16న 6,298 కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా కోవిడ్ కారణంగా 24 గంటల్లో 14 మంది చనిపోయారు. దీంతో కోవిడ్ బాధిత మృతుల సంఖ్య 5,30,943కి పెరిగింది. రోజువారీ పాజిటివిటీ రేటు 3.39 శాతంగా నమోదవ్వగా, వీక్లీ పాజిటివిటీరేటు 3.02 శాతంగా వుంది. ఇప్పటివరకు మొత్తంగా కోవిడ్ కేసులు 4.47 కోట్లుగా నమోదు కాగా, క్రియాశీల కేసులు అందులో 0.06 శాతంగా వున్నాయి. దేశవ్యాప్తంగా కోవిడ్ నుండి కోలుకున్నవారి సంఖ్య 4,41,85,858గా వుండగా, రికవరీ రేటు 98.75 శాతంగా వుందని కేంద్ర ఆరోగ్య శాఖ పేర్కొంది. కోవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులు, ప్రధాన కార్యదర్శులు, అదనపు చీఫ్ సెక్రటరీలతో ఆన్‌లైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా వుండాల్సిందిగా కోరారు. కోవిడ్ వచ్చి తగ్గిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జీవన విధానంపై కూడా ప్రజల్లో చైతన్యం పెంచాల్సిందిగా కోరారు. కేంద్ర, రాష్ట్రాల మధ్య సహకారం, సమన్వయం వుండాలని కోరారు. అన్ని ఆస్పత్రుల్లో ఈ నెల 10, 11 తేదీల్లో మాక్‌డ్రిల్స్ ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్రాల ఆరోగ్య మంత్రులను కోరారు. జిల్లాల యంత్రాంగంతో ఈ నెల 8, 9 తేదీల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు.

మిల్లర్ల దగ్గర ఒక్క గింజా వదలం

- ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు :

పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వం మిల్లర్లకు కేటాయించిన ధాన్యంలో ఒక్క గింజను కూడా వదులుకోమని, ఒక్క రూపాయి కూడా పోనివ్వబోమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారంనాడిక్కడి మంత్రి నివాసంలో పౌరసరఫరాల శాఖపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమాలు చేస్తున్న డిఫాల్ట్ మిల్లర్లు అధికంగా సూర్యాపేట, నల్గొండ, వనపర్తి, మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో ఉన్నారనీ, వీరిని కట్టడి చేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. మిగతా అన్ని జిల్లాల్లోనూ రిటైర్డ్ పోలీస్, రెవెన్యూ అధికారులతో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ధాన్యం అమ్ముకునే మిల్లర్లను, రేషన్ బియ్యం పక్కదారి పట్టడాన్ని గుర్తించి, సమాచారం అందించే పౌరులకు రివార్డులు అందజేస్తామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాల్ని గోప్యంగా ఉంచుతామన్నారు. డిఫాల్ట్ మిల్లర్లు, అక్రమార్కులను ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్ల నుంచి 90 శాతం రికవరీ చేసామనీ, మిగతా పది శాతం కూడా రికవరీ చేస్తామన్నారు. దీనిపై కలెక్టర్లు దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లీకేజీకి కొన్ని ఉపాధ్యాయ సంఘాలే కారణం

- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో కుమ్మక్కయ్యాయి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కొన్ని ఉపాధ్యాయ సంఘాలు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో కుమ్మక్కై తెలుగు పేపర్‌ను లీక్ చేశారని రైతు బంధు సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పీయూసీ చైర్మెన్ ఏ జీవన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ వేసే బొక్కలకు కొందరు ఆశపడుతున్నారనీ, అందుకే ప్రశ్నా పత్రాల లీకేజీలు జరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థులను, తెలంగాణ సమాజాన్ని గందరగోళపర్చడమే లక్ష్యంగా బీజేపీ ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నదని అన్నారు. బూర ప్రశాంత్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేపర్ లీకేజీకి పాల్పడ్డారని ఆరోపించారు. పోలీసులు కొట్టారని బండి సంజయ్ అబద్ధాలు చెప్పారన్నారు. కేంద్రమంత్రి కిరణ్ రిజిజు జడ్జీలపై ఏం మాట్లాడారో అందరికి తెలుసన్నారు. బీజేపీ లీగల్ టీమ్ బండి సంజయ్ బెయిల్ కోసం బెదిరించే ప్రయత్నం చేశారని అన్నారు. ఈటెల రాజేందర్ సూక్తులు చెప్తున్నారని ఎద్దేవా చేశారు.

ప్రయివేటు యూనివర్సిటీలకు వ్యతిరేకమని చెప్తున్న బండి సంజయ్ తన కుమారుడిని మహేంద్ర యూనివర్సిటీలో ఎలా చదివిస్తున్నారని ప్రశ్నించారు. ప్రధాని మోడీ వందే భారత్ రైళ్లను ఎన్నిసార్లు ప్రారంభిస్తారని ఎద్దేవా చేశారు. వందే భారత్ స్కీం 2009 లో వచ్చిందన్నారు. నలుగురు బీజేపీ ఎంపీలను గెలిపిస్తే నాలుగు బొగ్గు బ్లాకులను అమ్ముతున్నారనీ, ఇది తెలంగాణకు బీజేపీ ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ అని ఎద్దేవా చేశారు.

నీలోఫర్ నర్సింగ్ సూపరిటెండెంట్‌కు ఎక్సలెన్స్ అవార్డు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నర్సింగ్ వృత్తిలో విశేష సేవలు అందించినందుకు నీలోఫర్ ఆస్పత్రిలో గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్ పుష్పకు 'నర్సింగ్ అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్' అవార్డు లభించింది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీ హెడ్‌క్వార్టర్స్‌లో 'సమర్పణ్ దివస్' నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలోని నర్సింగ్ వత్తిలో విశిష్ట సేవలు అందిస్తున్న పది మంది నర్సింగ్ ఆఫీసర్స్‌ను ఈ అవార్డ్‌తో సత్కరించారు. దానిలో తెలంగాణ రాష్ట్రం నుంచి పుష్ప ఎంపికయ్యారు. కేంద్రమంత్రి డాక్టర్ ముంజపర మహేంద్రభాయ్ ఈ అవార్డును ఆమెకు అందచేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శారద్ కేఆర్ అగర్వాల్, ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డాక్టర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుష్ప మాట్లాడుతూ అవార్డుకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇది నర్సింగ్ సమాజానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. 38 ఏండ్లుగా సర్వీసులో ఎంతో మంది రోగులకు సేవలు అందించినట్టు తెలిపారు.